తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
: fb.com/vaartha
నిజామాబాద్
22-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 142 పేజీలు : 10+4 వెల : 6.50
epaper.vaartha.com WWW.VAARTHA.COM
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

హాయ్ గది గోడలు పై వలె
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి యోగా డేలో పాల్గొన్న ప్రధాని మోడీ

# కదలికలు.. చేరికలు

## కెసిఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ మొదలు

### కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు!

### ఖమ్మంలో భారీ బహిరంగ సభకు రంగం సిద్ధం: పిసిసి చీఫ్ రేవంత్

**జూపల్లి, పొంగులేటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన రేవంత్, కోమటిరెడ్డి**

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణకు పట్టిన గులాబీ చీడను వదిలి చేందుకు చేరికలు మొదలయ్యాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు సామాన్యమైనవి కాదన్నారు. తెలంగాణలో సిఎం కెసిఆర్‌పై తిరుగుబాటు మొదలైందని, అందుకే ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, చేరికలన్నీ కెసిఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణలో భాగంఅన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను సిఎం కెసిఆర్ కాలరాశారని ≫2


బుధవారం పొంగులేటి, జూపల్లితో రేవంత్, కోమటిరెడ్డి భేటీ దృశ్యం

## జూలై 2న పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ తీర్థం?
7లో


అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం సూరత్‌లో లక్షమందిపైగా పాల్గొని ప్రపంచ రికార్డు సాధించిన దృశ్యం

# ఆరోగ్యప్రపంచానికి యోగాతో మేలు

**ఐక్యరాజ్యసమితి యోగా డేలో ప్రధాని మోడీ**

**న్యూయార్క్, జూన్ 21:** నిత్యజీవితంలో యోగా ఒక భాగం అయిందని, యోగా అత్యంత సరళీకృత వ్యాయామం అని మీరు ఒక్కరే కూడా నిర్వహించుకునే వెసులుబాటు ఈ ఒక్క యోగాకే ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. అంతేకాకుండా యోగా అనేది కాపిరైట్, పేటెంట్ హక్కులు, రాయల్టీలనుంచి స్వేచ్ఛపొందిన ప్రపంచ వ్యాప్త అభ్యాసజీవితమని ఆయన అన్నారు. అన్ని జాతులు మతాలు కూడా నిర్వహించే ప్రఖ్యాత అభ్యాసమని వివిధ సంస్కృతి సాంప్రదాయాల విశ్వాసాలకు అనుగుణంగా శతాబ్దాలుగా యోగా కొనసాగుతోందని మోడీపేర్కొన్నారు. ప్రపంచమానవాళిని ≫2

# హైదరాబాద్‌లో మరో భారీ పెట్టుబడి



## యుకెకు చెందిన లాయిడ్స్ బ్యాంకింగ్ టెక్నాలజీ సెంటర్

### మొదటి దశలో 600 మందికి ఉద్యోగ అవకాశాలు

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణాకి మరో భారీ పెట్టుబడి రానుంది. యూకెకి చెందిన లాయిడ్స బ్యాకింగ్ గ్రూప్ హైదరాబాద్‌లో తన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుంది. గత నెలలో మంత్రి కె.తారకరామారావుతో జరిగిన సమావేశం అనంతరం ఐదు వారాల్లోనే తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు లాయిడ్స నిర్ణయం తీసుకుంది. వ్యాపారం అనుకూలతలు, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండడంతోనే హైదరాబాద్‌లో టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని లాయిడ్స బ్యాంక్ తెలిపింది. ఆర్థిక సేవలు అందించడంలో యూకెలో టాప్ పొజిషన్‌లో ఉన్న టాయిడ్స బ్యాంకుకి దాదాపు రెండు కోట్ల 60 లక్షల మంది ఖాతాదారులు ఉన్నారు. టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఉద్యోగుల నియామక ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు తెలిపింది.టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగంలో గొప్పగా ఎదుగుతున్న హైద రాబాద్‌లో టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ ఖాతాదారులకు దీర్ఘకాలం పాటు సుస్థితరమైన సేవలు అందిం చేందుకు వీలు కలుగుతుందని లాయిడ్స చీఫ్ ఆఫ రేటింగ్ ఆఫీసర్ రాన్‌వాన్ కోమెనడే తెలిపారు. టెక్నాలజీ సెంటర్ ≫2

## ఎల్బీనగర్ సాగర్ రింగురోడ్డు వద్ద కూలిన ఫ్లైఓవర్ ర్యాంప్

**8 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం** 3లో

## 3 రోజుల పోలీసు కస్టడీకి టాలీవుడ్ నిర్మాత చౌదరి
3లో

## రేపు పాట్నాలో విపక్షాల భేటీ 15 పార్టీల నేతలు హాజరు
5లో

# 9 మెడికల్ కాలేజీల్లో ఇడి సోదాలు

## 16 ప్రాంతాల్లో సిఆర్‌పిఎఫ్ బందోబస్తు మధ్య తనిఖీలు

### 45 పిజి సీట్లు బ్లాక్ చేసి అమ్ముకున్నారని ఆరోపణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్21:** పీజీ మెడికల్ సీట్లు బ్లాక్ చేసి వాటిని అక్రమంగా మేనేజ్‌మెంట్ సీట్ల కింద విక్రయించుకుని సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలపై తెలంగాణ రాష్ట్రంలో బుధవారం 16 ప్రాంతాల్లో ఈడీ(ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) సోదాలు చేసింది. పీజీ మెడికల్ సీట్లు బ్లాక్ చేశారన్న అభియోగంపై ఈడీ అధికారులు సోదాలు చేశారు. కాళోజీ హెల్త్ వర్సిటీ ఫిర్యాదు మేరకు గతేడాది ఏప్రిల్‌లో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వరంగల్ పోలీసుల కేసు ఆధారంగా మనీలాండరంగ్ వ్యవహారంపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. 10 ప్రైవేటు మెడికల్ కాలేజీలు 45 సీట్లు బ్లాక్ చేసి అమ్ముకున్నాయని అభియోగం ఉంది. ఈ మేరకు తెలంగాణలోని 9 ప్రైవేటు మెడికల్ కాలేజీల కార్యాలయాల్లో,వాటికి సంబంధించిన కార్యాలయాల్లో ఈడీ సోదాలు కొనసాగాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నీట్ పీజీ మెడికల్ సీట్ల కౌన్సిలింగ్‌ను వరంగల్‌లోని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ≫7







అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో యోగా సాధన చేస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓం బిర్లా



ఐఎన్ఎస్ విక్రాంత్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్




హైదరాబాద్‌లో యోగా సాధన చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి హరీష్

# కదలికలు.. చేరికలు

≫ అన్నారు. బుధవారం నేతలు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆయన మిత్ర బృందాన్ని కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ వెంట కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్లురవి, చిన్నారెడ్డి, బలరాంనాయక్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఆకాంక్షలను సిఎం కెసిఆర్ కాలరశారన్నారు. తెలంగాణ వచ్చి ఇన్నేళ్లయినా కల్వకుంట్ల కుటుంబానికి తప్ప ఎవరికి మేలు జరగలేదన్నారు. పొంగులేటితో పాటు ఇతర నేతల చేరిక, కలయిక తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు ఇస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రొ.జయశంకర్ పరితపించారన్నారు. తెలంగాణ జాతిపితగా జయశంకర్‌ను నాలుగు కోట్ల మంది గౌరవించుకున్నారు. తొలిదశ, మలిదశ ఉద్యమంలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా పేరుగాంచారని, కానీ ఆయన ఆవించిన ఫలితాలు రాలేదన్నారు. కెసిఆర్ కుటుంబం కోసం తెలంగాణ వనరులను కబ్జా చేశారన్నారు. కెసిఆర్ కుటుంబానికి తప్ప ఇతరులకు ప్రయోజనం చేకూరలేదన్నారు. రాజకీయ ప్రయోగశాలలో తెలంగాణను వేదికగా మార్చారన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు పొంగులేటి, జూపల్లిని కలిశామన్నారు. పార్టీలోకి ఆహ్వానించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో రాజకీయ పునరేకీకరణ కోసం ఇప్పుడు పునాదులు వేశామన్నారు. పార్టీలో చేరికపై పొంగులేటి, జూపల్లి నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. తెలంగాణలోనరాజకీయ పరిణామాలపై పార్టీ అధిష్టానంతో చర్చిస్తామన్నారు. త్వరలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో సమావేశం అవుతామన్నారు. ఖమ్మంలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఖమ్మం సభ ద్వారానే కెసిఆర్‌ను పాతాళంలోకి తొక్కుతామన్నారు. ఇది ఆషామాషీ చేరికలు కాదని, ఇందులో గొప్ప ఉద్దేశ్యం ఉందన్నారు. ఈ చేరికలు తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు, వీళ్లే కాదు, ఇంకా చాలా మంది కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మంచి ముహూర్తంలో వీరంతా కాంగ్రెస్‌లో చేరుతారన్నారు. తెలంగానలో 17 పార్లమెంటు స్థానాలు గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్రియాశీలకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని సీటులో కూర్చోబెట్టేందుకు ప్రయత్నిస్తామన్నారు. తెలంగాణాకు మంచి రోజులు రాబోతున్నాయని, ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణతో కెసిఆర్ పేగు బంధం లేదు, ఈ నాడు తెలంగాణలో కెసిఆర్‌కు పేరు బంధం లేదన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. తెలంగాణాకు పట్టిన గులాబి చీడను వదిలించడానికి ఈ చేరికలు అన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం జూపల్లి, గురునాథ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి గతంలో బిఆర్ఎస్‌లో చేరారన్నారు. తొమ్మిది సంవత్సరాలు గడిచిన కెసిఆర్ పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయలేదన్నారు. అందుకే వారంతా ఎగురవేశారన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యం అవుతుందన్నారు. వారిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడానికి వచ్చామన్నారు. హరగోపాల్, విమలక్క, ఉద్యమకారులపై ఉపా కేసులు పెడుతున్న పరిస్థితి దారుపించిందన్నారు. తక్షణమే కేసులను ఉపసంహాకరించుకోవాలన్నారు.

**కోమటిరెడ్డి ఇంటికి రేవంత్, ఇద్దరు కలిసి జూపల్లి ఇంటికి**

కాంగ్రెస్ పార్టీలో జూపల్లి, పొంగులేటి చేరే విషయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌లు రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీనియర్ నేతల అసంతృప్తి నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఇంటికి రేవంత్‌రెడ్డి వెళ్లారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి పనిచేస్తామన్నారు. అనంతరం కోమటిరెడ్డితో కలిసి జూపల్లి ఇంటికి వెళ్లగా, అక్కడి నుంచి పొంగులేటి ఇంటికి వెళ్లారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టు ఉందని, ఇక్కడ సీనియర్ నేతలు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డిలకు సంప్రదించకుండా చేరికలు ఉండవని స్పష్టం చేశారు. సీనియర్‌లను కలుపుకుని ముందుకు వెళ్తామన్నారు.

**తెలంగాణ ప్రజల కోసం అందరం ఏకమవుతున్నాం: పొంగులేటి**

తెలంగాణ ప్రజల కోసం అందరం ఏకమవుతున్నామని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. తన నివాసరంలో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతల భేటి అనంతరం మాజీ మంత్రి జూపల్లికృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని రేవంత్‌రెడ్డి ఆహ్వానించినట్లు తెలిపారు. ఉద్యమకారులు, ప్రజలు, కవులతో చర్చలు జరిపామని త్వరలోనే వివరాలను ప్రకటిస్తామన్నారు. మూడు, నాలుగు రోజుల్లో పార్టీలోచేరికలపై ప్రకటన ఉంటుందన్నారు గత ఆరు నెలల నుంచి పరిస్థితులను గమనిస్తున్నామన్నారు. తాను, జూపల్లి కలిసి తెలంగాణలో పర్యటిస్తూనే ఉన్నామన్నారు. తెలంగాణ వచ్చిన తరువార ప్రజల కలలు సాకారం కాలేదన్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచామని చెబుతున్నారు. అయితే అవినీతిలోనా? మాటతప్పడంలోనా? స్కీంలు ఎత్తివేయడంలోనా? ఎందులో ఆదర్శం అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాలను స్వాగతిస్తున్నాం, కానీ వాటి వెనుక జరిగిన అవినీతి ఎంత అంటూ ప్రశ్నిం చారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతి జరగకుండా ఉండి ఉంటే రాష్ట్రంలో డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేది. నిరుద్యోగ భృతి ఇచ్చే వాళ్లం అన్నారు.

## వారం - వర్జ్యం

22-6-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర

చవితి మ.12-35; ఆశ్లేష రా.02-08

వర్జ్యం మ.01-43 ల 03-29

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విశేష వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. చర్చలు వాయిదా.

**మకరం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ప్రపంచానికి భారత్ బహుమతి యోగా: రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జూన్21:** ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఐక్యరాజ్యసమితి వేదికగా జరగనున్న యోగా కార్యక్రమానికి నేతృత్వం వహించనున్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యోగా కార్యక్రమాల్ని ముందుండి నడిపిస్తున్నారు. మంచుకొండల్లో ఆర్మీ నిర్వహించిన యోగా దినోత్సవ చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ యోగా దినోత్సవంలో ప్రపంచవ్యాప్తంగా యోగా ఒక ఉద్యమంగా మారింది. యోగా ద్వారా మన అడ్డుగోడలను, అవరోధాలను తొలగించుకోవాలి. ఏక్‌భారత్, శ్రేష్ట భారత్ అనే స్ఫూర్తిని ప్రపంచానికి అందించాలి.

## ఐఎన్ఎస్ విక్రాంత్‌పై రాజ్‌నాథ్ యోగా

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఐఎన్ఎస్ విక్రాంత్‌పై యోగా డే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత్ తొలిసారి స్వదేశీపరిజ్ఞానంతో నిర్మించిన యుద్ధవిమాన వాహకనౌకపై నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో రక్షణ మంత్రి ఇతర అధికారులు సిబ్బందితోకలిపి ఆసనాలు వేసారు. ర్యాంకులు, హోదాలతో పనిలేకుండా రక్షణ సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 900 మందికిపైగా ఈ యోగాడేలో పాల్గొన్నట్లు నావికాదళం ప్రకటించింది. నేవీచీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ ఇతర సీనియర్ అధికారులు రక్షణరంగ మంత్రిత్వశాఖ పరిధిలో ఉన్న టాప్ స్థాయి అధికారులు మొత్తం పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరో భారీ పెట్టుబడి

≫ ఏర్పాటుతో తమ సంస్థకు మరిన్ని అవకాశాలు కలుగుతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన ఆయన, హైదరాబాద్‌లో ఉన్న అద్భుత మానవ వనరులు, వారి నైపుణ్యం, ఇన్నోవేషన్ రంగంలో ఉన్న వారి ప్రతిభ తమ సంస్థ పురోగతికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో లాయిడ్స్ బ్యాంక్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుపై మంత్రి కెటిఆర్ వ్యక్తంచేశారు. లాయిడ్స్ బ్యాంక్ గ్రూప్‌కు మంత్రి సాదర స్వాగతం పలికారు. యూకెలో కంపెనీ సీనియర్ ప్రతినిధి బృందంతో గత నెల సమావేశంలో అయిన అనతికాలంలోనే తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న వ్యాపార అనుకూల పరిస్థితులు, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగంలో ఉన్న ఈకో సిస్టంతో టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించేందుకు లాయిడ్స్ నిర్ణయం తీసుకుందని మంత్రి కెటిఆర్ తెలిపారు. సుమారు 600 మందిని తొలి ఆరు నెలల్లోఉద్యోగాల్లోకి తీసుకోనుందని, తరువాత ఈ సంఖ్యను పెంచుతుందన్నారు. హైదరాబాద్‌లోని బిఎఫ్ఎస్ఐ ఈకో సిస్టంకు లాయిడ్స్ బ్యాంక్ టెక్నాలజీ సెంటర్ మరింత బలోపేతం చేస్తుందన్నారు.

## ఆరోగ్యప్రపంచానికి యోగాతో మేలు

≫ కరోనాసమయంలో యోగా ఎంతో మేలుచేసిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రపంచ మానవాళికి నిత్య ఆరోగ్యంలో భాగంగా యోగా మారుతున్నదని మోడీ వివరించారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 9వ అంతర్జాతీయ యోగాడే కార్యక్రమంలో మోడీ పాల్గొని యోగాభ్యాసాల్లో పాల్గొన్నారు. సమితి ప్రధాన కార్యాలయం నార్త్‌లాన్‌లో ఈ వేడులకు 180 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు, రాజకీయనాయకులు కూడా ఉన్నారు. వారిలో మూడుసార్లు గ్రామీ విజేత న్యూయార్క్‌మేయర్ రికీ కెజ్, గాయని ఫల్గుణిషా, నటులు రిచర్డ్ గేరే, ప్రయిఆంక చోప్రా వివిధ దేశాలప్రతినిధులు హాజరయ్యారు. ఉదయం ఎనిమిదినుంచి పదిగంటలమధ్య జరిగిన యోగాడేలో ప్రధానిమోడీ అందరితోకలిసి యోగాభ్యాసాలు చేసారు. ఆ తర్వాత ఆయన వాషింగ్టన్ డిసికి వెళ్లారు. అక్కడ పారిశ్రామికవేత్తలు, సిఇఒలతో భేటీ అవుతారు.

గురువారం ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆయన కుటుంబం ఇచ్చే అధికారిక విందులో పాల్గొంటారు. శ్వేతసౌధం వద్ద సాయుధదళాల గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత శ్వేతసౌధం ఓవల్ హాలులో ద్వైపాక్షిక చర్చలుజరుపుతారు. గురువారం సాయంత్రం అమెరికా సెనేట్‌కాంగ్రెస్ ప్రతినిధులసభల సంయుక్త సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. ఉభయసభల్లో రెండోసారి ప్రధానిమోడీప్రసంగిస్తున్నారు. ప్రపంచనేతలకు అమెరికా ఇచ్చే అత్యంత గౌరవం ఇపుడు భారత ప్రధానికి దక్కింది. అంతకుముందు అమెరికా వ్యూహాత్మక వ్యవహారాలు, భద్రతా మండలి సమన్వయకుడు జాన్ కిర్బీ మాట్లాడుతూ రెండుదేశాలమధ్య మోడీ పర్యటనతో మరింత బంధం బలపడుతుందని పేర్కొన్నారు. ఇండోపసిఫిక్ భద్రతతోపాటు టెక్నాలజీ భాగస్వామ్యం, రక్షణరంగం, స్వచ్ఛ ఇంధనం, అంతరిక్ష విభాగాల్లో మరింతగా పరస్పర సహకారం పెరుగుతుందని పేర్కొన్నారు.

## 'సాగర్' తీరాన తెలంగాణ అమరుల స్మారకం

**ప్రతి రోజు దేదీప్యమానంగా వెలుగనున్న అమర దీపం**

**నేడు సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ఆవిష్కృతం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్21:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల ముగింపు సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా తెలంగాణ అమరుల స్మారకం-అమర దీపం' ప్రజ్వలన కార్యక్రమం గురువారం సాయంత్రం జరగనున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్ నడిబొడ్డున యావత్ తెలంగాణ సమాజం గర్వించే మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానున్నది. రాష్ట్ర సాధన కోసం తెలంగాణ బిడ్డలు చేసిన త్యాగాల స్ఫూర్తి నిత్యం ప్రజ్వరిల్లేలా, వారి ఆశయాల ప్రజలకు నిత్యం స్ఫురణకు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 'అమర దీపం' హుస్సేన్ సాగర్ తీరాన ప్రతి రోజు దేదీప్యమానమై వెలుగనున్నది. తెలంగాణ రాష్ట్ర సాధకులు,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు రోజైన 22న ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 'అమరుల స్మారకం-అమర దీపం' వెలగించనున్నారు. తద్వారా త్యాగధనులైన తెలంగాణ బిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం నిత్య నివాళి అర్పించనున్నది.

**అమరుల స్మారక భవన నిర్మాణ వివరాలు**

తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ఎదురుగా రూ.177.50 కోట్లతో ఆరు అంతస్తుల్లో ప్రభుత్వం అమరవీరుల జ్యోతిని రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్‌సాగర్ తీరాన లుంబీని పార్కు సమీపంలో 3.29 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇందుకోసం కేటాయించింది. ఈ స్థలంలో 26,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రమిద ఆకారంలో అమరవీరుల స్మారక భవనాన్ని నిర్మించారు. 54,37 అక్షాల పొడవుతో దీర్ఘవృత్తాకారంలో ప్రమిదను రూపొందించారు. దీనికి ఒకవైపు 25 మీటర్ల ఎత్తు,మరో వైపు 18 మీటర్ల ఎత్తుతో,మొత్తంగా గ్రౌండ్ లెవల్ నుంచి 45 మీటర్ల ఎత్తులో దీపం ప్రకాశిస్తూ ఉంటుంది. స్మారక భవనం నిర్మాణానికి మొత్తంగా 1600 మెట్రిక్ టన్నుల స్టెయిన్‌లెస్ స్టీల్‌ను వినియోగించారు.

**అంతస్తుల వారీగా వివరాలు**

**బేస్‌మెంట్1:** దీని విస్తీర్ణం 1,06,993 చదరపు అడుగులు,160 కార్లు, 200 ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ సౌకర్యం వుంది. లాంజ్ ఏరియా,లిఫ్ట్ లాబీ, డ్రైవర్లు,సెక్యూరిటీ సిబ్బందికి టాయిలెట్,ప్యానెల్ రూమ్,పంప్ రూమ్... ఏర్పాటు చేశారు.

**బేస్‌మెంట్2:** ఇది 1,06,993 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మితమైంది. 175 కార్లు,200 ద్విచక్రవాహనాలకు పార్కింగ్ సౌకర్యం, లాంజ్ ఏరియా, లిఫ్ట్ లాబీ, భూగర్భంలో 3 లక్షల లీటర్ల నీటి సామర్థ్యమున్న సంప్(నీటి గుంట)లను ఏర్పాటు చేశారు.

**గ్రౌండ్ ఫ్లోర్:** దీని విస్తీర్ణం 28,707 చదరపు అడుగులు,ఇందులో మెయింటనెన్స్,సివిల్,ఎలక్ట్రికల్ కార్యకలాపాలు,కాపలాదారు గది,చిల్లర్ రూమ్(ఎయిర్ కండిషన్ నిమిత్తం),వర్క్‌షాప్ ఏరియా,స్టోర్ రూమ్‌లు,కోల్డ్ స్టోరేజ్, డ్రై స్టోరేజ్‌లతో కిచెన్ ఏరియా, సావనీర్ గది తదితరాలు ఉంటాయి.

**మొదటి అంతస్తు:** దీని విస్తీర్ణం 10,656 చదరపు అడుగులు,ఇందులో మ్యూజియం,ఫోటో గ్యాలరీ,70 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడియో విజువల్ రూమ్,టాయిలెట్లు, ఎస్కలేటర్లు ఉంటాయి.

**రెండవ అంతస్తు:** దీని విస్తీర్ణం 16,964 చదరపు అడుగులు, కన్వెన్షన్ హాల్, లాబీ ఏరియా, టాయిలెట్లు ఉన్నాయి.

**మూడవ అంతస్తు(టెర్రస్):** దీని విస్తీర్ణం 8095 చదరపు అడుగులు. కూర్చునే ప్రదేశం, ప్యాంటీ ఏరియాతో కూడిన రెస్టారెంట్,టాయిలెట్లు, వ్యూపాయింట్, ఓపెన్ టెర్రస్ సిటింగ్... ఉన్నాయి.

**మెజ్జనైన్ ఫ్లోర్:** దీని విస్తీర్ణం 5900 చదరపు అడుగులు,గ్లాస్ రూఫ్‌తో కూడిన రెస్టారెంట్,ఓవర్ హెడ్ ట్యాంకు.

**అమరదీపం:** తక్కువ కార్బన్ స్ట్రక్చరల్ స్టీల్‌తో తయారైన 26 మీటర్ల జ్వాల. ఇది గోల్డెన్ ఎల్లో కలర్‌లో ప్రకాశిస్తుంది.

**ఎలక్ట్రో మెకానికల్:** గ్రౌండ్ ఫ్లోర్‌లో 10,000 సిఎఫ్ఎం గల ఎయిర్ కూలింగ్ ఏర్పాటు, 1వ నుంచి 4వ అంతస్తు వరకు 300 టన్నుల సామర్థ్యం గల డైకిన్ సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్, సెల్లార్‌లో తాజా గాలి ప్రసారానిచ్చే ఎగ్జాస్ట్‌తో మెకానికల్ వెంటిలేషన్, 500 కెవి పూర్తి బ్యాకప్ జనరేటర్, 50 కెఎల్‌డి సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి ప్లాంటు, 15 మంది ఉపయోగించుకునే సామర్థ్యంతో బేస్మెంట్2 నుంచి 4వ అంతస్తు వరకు 3 లిఫ్టుల సదుపాయం. 170 అంగుళాలతో కూడిన ఆడియో విజువల్ రూమ్. సెక్యూరిటీ కెమెరాలు... తదితర నిర్మాణాలు ఉన్నాయి.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 187359
2nd Prize Rs.7000/- 69049
3rd Prize Rs.3500/-
22773 25338 28528 34243 42181
48571 50188 52986 65427 79961
4th Prize Rs.200/-
0562 0698 1252 2707 2962 3942 4056
4490 4521 8353
5th Prize Rs.100/-
0180 0387 1122 1300 1985 4205 5238
5530 5760 9199
6th Prize Rs.50/-
0534 2165 3796 5007 6391 7829 9562
0535 2192 3919 5028 6891 8072 9675
0586 2221 3930 5124 6896 8132 9690
0604 2533 3959 5194 6905 8248 9691
0632 2623 3990 5240 6961 8283 9722
1002 2898 4391 5243 6972 8373 9779
1052 3041 4409 5246 7006 8388 9790
1164 3098 4588 5268 7140 8670 9806
1545 3100 4591 5465 7289 8703 9933
1593 3289 4592 5541 7344 8757 9992
1748 3296 4661 5575 7397 8902
1868 3427 4711 5629 7533 8956
1874 3483 4738 5727 7615 8968
2016 3500 4771 6100 7620 9135
2064 3635 4929 6336 7779 9407

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 336337
2nd Prize Rs.7000/- 97308
3rd Prize Rs.3500/-
00272 04260 19868 20797 31988
34353 37072 39724 45399 58885
4th Prize Rs.200/-
0842 1705 2505 2569 3830 4809 5679
6789 7154 9967
5th Prize Rs.100/-
1506 2267 2590 3311 3726 6092 6150
6257 7673 9107
6th Prize Rs.50/-
0152 1960 3328 4593 5660 7152 8538
0290 2126 3400 4778 5835 7484 8772
0474 2156 3465 4786 5845 7537 9006
0576 2224 3507 4841 5896 7590 9183
0621 2333 3595 4905 5993 7592 9268
0717 2493 3665 4907 6124 7714 9540
0871 2706 3763 4930 6225 7722 9620
1185 2869 3799 4998 6331 7780 9844
1347 2870 4234 5032 6371 7817 9920
1398 2880 4238 5049 6478 7909 9941
1419 2909 4371 5068 6664 7927
1436 3007 4401 5084 6755 7931
1482 3115 4514 5295 6886 8033
1583 3237 4518 5451 7003 8510
1687 3292 4521 5587 7066 8511

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689297
2nd Prize Rs.7000/- 90552
3rd Prize Rs.3500/-
00897 02533 47735 52369 60004
67009 70169 86973 93080 97855
4th Prize Rs.200/-
1541 1693 2167 3119 3505 6118 6277
6398 7514 9341
5th Prize Rs.100/-
2685 2880 3441 3765 3874 5181 5326
6830 8363 8608
6th Prize Rs.50/-
0162 1525 3761 5513 6782 7661 8918
0191 1660 3763 5523 6862 7724 9082
0212 1736 3863 5557 6928 7879 9346
0474 1753 3940 5647 6929 7902 9484
0513 1785 4290 5784 6933 8016 9689
0686 1856 4380 5809 6941 8075 9748
0709 2009 4526 5964 7048 8229 9753
0776 2122 4605 5987 7052 8256 9850
0858 2454 4620 5992 7197 8405 9918
0978 2627 4665 6102 7287 8475 9987
1168 2877 4688 6218 7370 8505
1310 3103 4802 6230 7444 8539
1446 3380 4838 6408 7466 8607
1450 3541 4894 6418 7546 8757
1461 3588 5141 6576 7613 8879

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 263415
2nd Prize Rs.7000/- 15186
3rd Prize Rs.3500/-
04944 12439 20397 55682 63470
63714 78965 89786 94977 97960
4th Prize Rs.200/-
2007 2618 2717 2882 5544 6675 7063
8161 8997 9469
5th Prize Rs.100/-
0293 0640 3304 4280 4766 6979 7524
9137 9139 9712
6th Prize Rs.50/-
0038 1691 3669 5069 6122 7710 9095
0106 1767 3688 5080 6149 7729 9126
0259 2199 3930 5264 6169 7749 9132
0393 2478 3969 5317 6221 7771 9478
0442 2520 3981 5347 6279 7887 9586
0611 2685 3998 5721 6370 8036 9686
0662 2801 4149 5729 6385 8069 9714
0663 2844 4358 5736 6661 8076 9894
0721 2852 4424 5793 6810 8153 9908
0774 3040 4522 5814 6913 8317 9918
1031 3053 4541 5871 6977 8538
1340 3198 4605 5921 7318 8558
1434 3398 4661 5936 7444 8572
1526 3494 4920 6043 7572 8772
1547 3556 5032 6110 7679 9035

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 954243
2nd Prize Rs.7000/- 64984
3rd Prize Rs.3500/-
06193 11684 27100 44644 48775
48877 51302 57802 67231 79690
4th Prize Rs.200/-
0858 3416 3629 4684 6027 7033 7342
7728 7840 9842
5th Prize Rs.100/-
0155 1380 1525 3752 3851 4087 5952
6888 7591 8500
6th Prize Rs.50/-
0083 1270 2452 4692 5933 7618 9186
0095 1299 2611 4831 6118 7657 9220
0282 1409 2813 4908 6148 7705 9392
0329 1422 2988 4996 6168 7751 9484
0410 1509 3007 5024 6246 7927 9541
0438 1714 3126 5074 6615 7966 9570
0454 1787 3184 5225 6620 8308 9579
0615 1866 3265 5343 6695 8331 9673
0621 2030 3628 5402 6846 8410 9810
0679 2059 3643 5444 6873 8419 9987
0805 2160 3916 5499 7113 8547
0811 2306 4016 5566 7157 8610
1100 2380 4034 5614 7378 8929
1171 2420 4085 5823 7421 9072
1255 2445 4681 5840 7586 9130

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 462782
2nd Prize Rs.7000/- 43160
3rd Prize Rs.3500/-
05768 12331 15952 16428 46526
53231 53965 63234 85594 87567
4th Prize Rs.200/-
0511 0847 1211 1338 2676 2972 4082
4233 6426 6472
5th Prize Rs.100/-
0454 0920 2681 4462 4581 5642 6863
7032 9015 9236
6th Prize Rs.50/-
0149 1478 2674 3930 6037 7331 9124
0216 1491 2760 4029 6106 7402 9136
0236 1564 2883 4332 6349 7424 9204
0356 1578 2950 4384 6361 7570 9329
0528 1677 3098 4668 6415 7963 9440
0591 1909 3118 4738 6478 8003 9561
0660 1922 3197 4968 6594 8259 9616
0726 1956 3369 5044 6738 8329 9638
0751 2296 3386 5289 6745 8608 9680
0807 2392 3424 5362 6998 8667 9726
0826 2409 3451 5459 7002 8726
1337 2474 3622 5531 7064 8738
1372 2478 3798 5555 7108 8907
1455 2607 3852 5660 7251 9087
1465 2654 3921 6013 7276 9116

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 667765
2nd Prize Rs.7000/- 46697
3rd Prize Rs.3500/-
00803 02496 12850 16736 23942
24826 29648 61589 67691 90379
4th Prize Rs.200/-
0923 2905 3071 3153 3999 5877 6412
6647 8603 8674
5th Prize Rs.100/-
2107 2224 2448 4839 5346 6306 7482
7872 7977 8962
6th Prize Rs.50/-
0140 1464 3405 4968 6525 7776 9447
0193 1475 3480 5044 6560 8018 9499
0201 1644 3568 5128 6577 8056 9654
0320 1734 3713 5206 6614 8059 9655
0432 2045 3736 5338 6715 8108 9701
0492 2425 3818 5462 6745 8152 9743
0500 2536 3887 5620 6753 8164 9790
0521 2594 4283 5639 6809 8309 9830
0656 2739 4484 5680 6933 8365 9846
0935 3101 4513 5755 7234 8394 9848
1004 3143 4601 5944 7311 8662
1157 3177 4678 6138 7392 8887
1203 3221 4684 6374 7425 9110
1263 3244 4881 6449 7556 9395
1284 3361 4935 6481 7746 9406

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 583634
2nd Prize Rs.7000/- 72853
3rd Prize Rs.3500/-
35711 40798 42997 57189 65995
74715 90044 98121 99158 99211
4th Prize Rs.200/-
0179 1545 2117 2553 4406 6130 6327
6671 6701 9558
5th Prize Rs.100/-
0010 1303 1804 2475 2860 2931 3194
5305 7120 9139
6th Prize Rs.50/-
0013 1380 2773 4150 6216 8024 8853
0076 1409 2803 4180 6347 8045 8980
0196 1424 2809 4232 6371 8092 9016
0206 1454 2859 4267 6495 8212 9230
0406 1491 2895 4558 6636 8234 9339
0425 1576 2898 4636 6666 8322 9362
0511 1668 2958 4646 6673 8332 9577
0694 1720 3001 4909 6769 8397 9656
0719 1880 3045 5079 6905 8459 9910
0755 1940 3266 5221 6975 8609 9946
0911 2184 3305 5263 7028 8617
0998 2409 3682 5572 7086 8728
1188 2495 3789 5923 7175 8760
1234 2500 3973 5981 7486 8777
1378 2753 4133 6126 7977 8797

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 227938
2nd Prize Rs.7000/- 52515
3rd Prize Rs.3500/-
21864 26635 33660 37881 55226
69355 72806 79606 83907 92679
4th Prize Rs.200/-
2093 2107 2300 3118 3422 3898 3934
5646 8880 9595
5th Prize Rs.100/-
1382 4604 4744 5349 6420 6749 7225
7400 9560 9624
6th Prize Rs.50/-
0171 1951 3728 5081 6713 7684 8675
0257 2073 3752 5140 6720 7729 8865
0519 2362 3781 5142 6743 7752 8873
0692 2372 3797 5348 6902 7902 8919
0963 2442 3816 5376 6907 7903 8987
1367 2664 4153 5876 6910 7957 9373
1399 2721 4460 6009 6956 7961 9517
1454 2868 4532 6198 7066 8158 9525
1533 2869 4550 6327 7104 8282 9695
1552 2981 4637 6375 7274 8303 9790
1589 3034 4701 6384 7305 8322
1630 3066 4803 6519 7307 8456
1762 3132 4812 6537 7460 8464
1787 3343 4817 6655 7480 8471
1903 3572 4874 6676 7651 8564

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 736161
2nd Prize Rs.7000/- 78227
3rd Prize Rs.3500/-
28338 37929 41379 44486 54289
61109 70829 71390 79281 91873
4th Prize Rs.200/-
0055 1565 1724 2125 3256 3754 3777
5026 7137 9020
5th Prize Rs.100/-
0196 0329 1377 3806 4686 4901 5377
6134 6280 7178
6th Prize Rs.50/-
0098 1856 3199 5083 6036 7942 9384
0466 1858 3208 5168 6095 7962 9407
0584 1890 3991 5170 6318 8027 9426
0607 2152 4126 5228 6338 8035 9549
0957 2204 4138 5263 6445 8230 9615
1129 2266 4365 5266 6557 8516 9664
1135 2362 4546 5401 6618 8553 9785
1185 2377 4785 5493 6722 8895 9801
1229 2420 4849 5530 6969 8909 9831
1235 2509 4863 5560 7268 9032 9939
1392 2551 4895 5664 7371 9049
1563 2818 4944 5696 7446 9055
1711 3051 5030 5750 7556 9073
1742 3075 5066 5856 7670 9189
1766 3152 5080 6006 7694 9258

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 454362
2nd Prize Rs.7000/- 87200
3rd Prize Rs.3500/-
19827 21534 32337 32610 43774
54872 65171 76710 87649 98347
4th Prize Rs.200/-
0043 1668 2400 4573 5509 6835 7899
7939 7965 9147
5th Prize Rs.100/-
0563 1970 2507 2913 3327 3371 4192
5102 5510 7389
6th Prize Rs.50/-
0008 1541 2884 4380 6525 7984 9391
0071 1765 2987 5008 6601 8044 9517
0127 1821 2998 5087 6720 8202 9557
0276 2043 3120 5122 6729 8216 9591
0577 2252 3158 5154 6803 8404 9716
0675 2318 3325 5799 6894 8536 9741
0802 2338 3422 5903 7069 8638 9764
0809 2376 3649 5932 7114 8893 9858
0879 2534 3765 6004 7202 8908 9982
0902 2545 3784 6010 7207 8968 9988
1027 2561 3824 6083 7215 9034
1214 2604 3951 6086 7279 9124
1295 2746 3973 6443 7669 9202
1420 2769 4009 6458 7823 9366
1496 2874 4095 6466 7902 9389

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 929514
2nd Prize Rs.7000/- 42389
3rd Prize Rs.3500/-
18925 29746 31642 42841 53905
64251 75465 86416 86892 97641
4th Prize Rs.200/-
0708 0726 2875 2980 4044 4075 6142
7860 8240 9260
5th Prize Rs.100/-
0956 1484 2165 2192 2498 3738 4761
6675 8042 8358
6th Prize Rs.50/-
0120 1331 3056 4992 6788 8207 9445
0193 1417 3111 5030 6793 8244 9545
0215 1439 3118 5048 6817 8287 9557
0272 1672 3181 5056 7012 8328 9570
0461 1767 3375 5131 7061 8387 9629
0490 1791 3841 5672 7113 8515 9798
0625 1916 3931 5760 7175 8560 9846
0639 2088 4017 5782 7247 8710 9876
0644 2136 4058 5880 7318 8812 9920
0775 2280 4193 6129 7362 8965 9979
0874 2285 4270 6297 7502 9081
0963 2333 4309 6335 7608 9210
1018 2638 4819 6540 7814 9371
1157 2757 4874 6653 7818 9397
1325 2928 4887 6704 7903 9432

# ఎల్‌బినగర్ సాగర్ రింగు రోడ్డు వద్ద కూలిపోయిన ఫ్లై ఓవర్ ర్యాంప్

## 8 మందికి తీవ్రగాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

## ముమ్మరంగా సహాయక చర్యలు,ఉలిక్కిపడ్డ స్థానికులు

## సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, గ్రేటర్ కమిషనర్ లోకేష్‌కుమార్







బుధవారం ఎల్‌బినగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ ర్యాంపు కూలిపోయిన దృశ్యం, సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, గ్రేటర్ కమిషనర్ లోకేష్‌కుమార్ తదితరులు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న మంత్రుల కెటిఆర్, తలసాని

**హైదరాబాద్ (మలక్‌పేట), సైదాబాద్, జూన్ 21 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ సాగర్ రింగు రోడ్డు వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ ర్యాంప్ కొంత భాగం కూలిపోయింది. పిల్లర్‌కు పిల్లర్‌కు మధ్య ర్యాంప్ స్లాబ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో వాటర్ ట్యాంకర్ వెనుకకు తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు పిల్లర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా నిర్మాణంలో ఉన్న ర్యాంప్ కూలిపోయింది. ఈ సంఘటనలో సుమారు 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. యుపికి చెందిన రోహిత్‌కుమార్ (25), పునీత్‌కుమార్ (25), శంకర్‌లాల్ (25), రవికుమార్ (26), బీహార్‌కు చెందిన జితేందర్‌కుమార్ (26), హరేరామ్ (22), విక్కీకుమార్ (23), రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇంజనీర్ గోపాలకృష్ణ (29)లకు తీవ్రగాయాలయ్యాయి. కాగా వీరందరినీ మెరుగైన చికిత్సకోసం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో రోహిత్‌కుమార్, పునీత్‌కుమార్‌ల పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. రాత్రిపూట ఇనుపరాడ్లను పిల్లర్లపై ఏర్పాటు చేస్తున్నామని అనుకోకుండా ఫ్లైఓవర్ ర్యాంప్ కొంత భాగం కూలిపోయిందని, ఏమి జరిగిందో తెలిసేలోపుగా మేము తీవ్రంగా గాయపడ్డామని, చాలా మందికి తీవ్రగాయాలయ్యాయని సంఘటనా ప్రాంతంలో ఉన్న ఓ వ్యక్తి పేర్కొన్నారు. ప్రథమ చికిత్స నిమిత్తం గాయపడినవారిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి అనంతరం నగరంలోని కిమ్స్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనలో రోహిత్‌కుమార్ (25) ఇనుప చువ్వలకింద చిక్కు కున్నాడు. అతడికి తీవ్ర రక్తస్రావం కాగా, సైట్ ఇంజనీర్ గోపాలకృష్ణ కాలు విరిగిపోయింది. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, డిఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

**పర్యవేక్షణలోపంతోనే కూలిపోయిన ర్యాంపు:** నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ ర్యాంప్ పర్యవేక్షణాలోపంతోనే కూలిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలనే తలంపుతోపాటు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతేనే నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ ర్యాంప్ కూలిపోయిందని విమర్శలు వస్తున్నాయి. కాగా స్థానిక ప్రజలు ఈ సంఘటనతో తీవ్ర భయం దోళనలకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది.

**సంఘటనా ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి:** ఫ్లై ఓవర్ ర్యాంప్ కూలిపోయిందనే సమాచారం తెలియడంతో ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఉదయం 6 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సంఘటనలో గాయపడినవారిని మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి వారికి ధైర్యం తెలిపారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలోవిచారణ చేపడతామన్నారు. బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

**బాధితులను పరామర్శించిన మంత్రులు కెటిఆర్, తలసాని:** కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పరామర్శించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు.

**ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నాం : డిసిపి సాయిశ్రీ**

ఫ్లై ఓవర్ రా ్యంప్ కూలిపోయిన సంఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శిథిలాలను తొలగిస్తున్నామని ఎన్‌డిఆర్‌ఎఫ్, డిఆర్‌ఎఫ్ బృందాలు చురుకుగా పని చేస్తున్నాయన్నారు.అదేవిధంగా జిహెచ్‌ఎంసికమిషనర్ లోకేష్‌కుమార్‌సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు.

**సుమారు రూ. 6 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు:** సుమారు రూ. 6కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సుమారు 205 మీటర్ల పొడవు, పిల్లర్‌నుండి పిల్లర్‌కు 15 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పు, 16 అడుగుల ఎత్తులో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా 11, 12 పిల్లర్ మధ్యలో స్లాబ్ వేస్తుండగా తెల్లవారుజామున ఒక్కసారిగా ర్యాంప్ కూలిపోయింది.

అక్కడి పని చేస్తున్న సుమారు 8మంది కింద పడిపోయి తీవ్రగాయాలకు గురయ్యారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకోసం ఉత్తర్‌ప్రదేశ్, బీహార్‌నుండి కొంత మంది కార్మికులను తరలించి ఫ్లై ఓవర్ కింద చిన్న గుడారాలు ఏర్పాటుచేయించి వారితో నిర్మాణాలు చేయిస్తు న్నారు. సంఘటనా ప్రాంతాన్ని రాచకొండ పోలీస్ కమి షనర్ డి.ఎస్.చౌహాన్, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, ఎసిపి శ్రీధర్‌రెడ్డి తదితరులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

## అట్లాంటిక్ జలగర్భంలో శబ్దాలను గుర్తించిన కెనడా నిఘా విమానం




**ఒట్టావా, జూన్ 21:** టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు వెళ్లి గల్లంతైన టైటాన్ అనే మినీ జలాంతర్గామి ఆచూకీ గాలింపులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి.కెనడాకు చెందిన పి-8 నిఘా విమానం గాలింపు చర్యలు చేపడుతూ, నీటి అడుగున శబ్దాలను గుర్తించినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్‌లోని నార్త్‌ఈస్ట్ కమాండ్ పేర్కొంది. మరోవైపు అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ మెమోను ఉటంకిస్తూ కెనడా విమానం సముద్రంలో శబ్దాలను గుర్తించిందని అమెరికా పత్రికలు కూడా పేర్కొన్నాయి. దాదాపు ప్రతి 03 నిమిషాలకు ఈ చప్పుళ్లు వస్తున్నట్లు కెనడా విమానం గుర్తించిందని వెల్లడించాయి. దాదాపు నాలుగు గంటల పాటు ఈ శబ్దాలను గుర్తించినట్లు హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం తెలిపింది. దాదపాఉ మూడు రోజులుగా సాగుతున్న గాలింపు చర్యల్లో ఇదే తొలి పురోగతి. దీంతో అమెరికా తన గాలింపు బృందాలు, అదనపు నౌకలు, పరికరాలను ఆ ప్రదేశానికి తరలిస్తోంది. కానీ ఆ తర్వాత జరిపిన అదనపు గాలింపు చర్యల్లో మళ్లీ శబ్దాలను గుర్తించలేదని, ప్రతికూల ఫలితాలు వచ్చాయని నార్త్‌ఈస్ట్ కమాండ్ వివరించింది. అయినా కానీ, తమ గాలింపు చర్యలు అక్కడ కొనసాగుతున్నట్లు పేర్కొంది. మరోవైపు డీప్‌సీ మ్యాపింగ్ కంపెనీ ఎక్స్‌ప్లోరర్స్ క్లబ్ కూడా గాలింపు చర్యల్లో పాల్గొనేందుకు అనుమతులు లభించాయి. ఈ గల్లంతైన జలాంతర్గామిలో బ్రిటన్‌కు చెందిన వ్యాపారవేత్త, సాహస యాత్రికుడు హమీష్‌హార్డింగ్, పాకిస్థాన్ బిలియనీర్ షాజాదా దావూద్, ఆయన కుమారుడు సులేమాన్, మరో ఇద్దరు ఉన్నారు. దీనిలో సుమారు మరో 30 గంటలకు సరిపడా ఆక్సిజన్ మాత్రమే మిగిలి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.




యోగా దినోత్సవంలో మాట్లాడుతున్న బిజెపి చీఫ్-ఎంపీ సంజయ్


## ప్రపంచదేశాల్లో యోగాకు విశేష ప్రాధాన్యత: సంజయ్

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:** యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో బుధవారం జరిగిన 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొండాపూర్‌లోని యోగచైతన్య సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు యోగా గురుజీ నరసింహారావు, కార్యదర్శి విప్పర్ల హనుమాన్‌ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్ర మంలో యోగా శిక్షకులు రాములు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. యోగ చేసిన అనంతరం ఎంపీ సంజయ్ మాట్లాడుతూ 2014లో ఐక్యరాజ్యసమితి సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా యుఎన్ఓ తీర్మానం చేయగా 140 కి పైగా దేశాలు ఆమోదం తెలిపాయన్నారు. 2015 జూన్ 21 నుంచి ఇప్పటివరకు వంద దేశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా బండి సంజయ్, స్వామిజీ నరసి ంహారావు, విబిఐటీ కార్యదర్శి మనోహర్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు-విబిఐటీ కార్యదర్శి గొంగిడి మనోహర్‌రెడ్డి, గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాథ్‌నాయక్, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు కొమ్మిడి శోభారాణి, వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, జిల్లా అధ్యక్షులు-కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, సోమసాని రమేశ్, జిల్లా దళితమోర్చ అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్, మున్సిపల్ ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థ, బొక్క రవీందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సాల్వే రఘు, ప్రధాన కార్యదర్శులు రాచకట్ల శ్రీశైలం, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, జిల్లా నాయకులు ఎదుగని శ్రీరాములు, చక్కల రవిశంకర్, సిద్దిరాజు, ఏనుగు మశ్చేంధర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కడప ఈశ్వర్, సార శ్రీనివాస్‌గౌడ్, గోదా సురేశ్‌యాదవ్ , విబిఐటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 13గం.ల 10 నిముషాల అతిపెద్ద పగటి రోజు

### ఉదయం 5.43 గంటలకు సూర్యోదయం, సాయంత్రం 6.53 గంటలకు సూర్యాస్తమయం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** వాతావరణ మార్పుల ప్రకారం భారత్‌లో బుధవారం నాడు సుధీర్ఘ పగటి వేళగా నిలిచింది. ఇదే సమయంలో ఉత్తర్ధాగోళానికి వే సవి కాలం మొదలుకాగా భారత్ సహా అనేక ఆసియా దేశాలకు వర్తించే దక్షిణార్థగోళానికి శీతాకాలం మొదలవుతుంది. భారత్‌లో వేసవి కాలం మొదలైన తరువాత బుధవారం నాడు అత్యంత సుధీర్ఘమైన పగటి సమయంగా నిలిచింది. వేసవి కాలంలో ఎక్కడైనా పగటి వేళ ఎక్కువగా రాత్రి వేళ తక్కువగా వుండడం తెలిసిందే. ఈ క్రమం లో భారత్‌లో ప్రస్తుతం వేసవి కాలంలో వుండగా బుధవారం నాడు 13 గంటలకు పైగా పగటి వేళ రికార్డ య్యింది. బుధవారం నాడు ఉదయం 5.43 గంటలకు సూ ర్యోదయం కాగా సాయంత్రం 6.53 గంటలకు సూర్యాస్తమయం అయ్యింది. మొత్తం మీద బుధవారం నాడు సూర్యుడు 13 గంటల 10 నిమిషాల పాటు కనిపించాడన్నమాట. ప్రతీ ఏడాదిలో ఇలాంటిది కేవలం ఒక రోజు మాత్రమే వుంటుంది. ఈ ఏడాది జూన్ 21వ తేదీన ఈ రోజు రావడం గమనార్హం. సూర్యుడు ఈ రోజున అ త్యంత గరిష్ట ఎత్తుకు చేరుకుంటాడని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే మిగతా రోజులతో పోలిస్తే ఈరోజు పగటి సమ యం ఎక్కువగా వుండడం తో పాటు సూర్యకాంతి ఎక్కువ గంటల పాటు భూమిపై పడుతుంది. సరిగ్గా ఈ సమయంలోనే దక్షిణార్థగోళం కిందకు వచ్చే దేశాలకు శీతాకాలం మొదలవుతుండగా ఉ త్తర్ధాగోళం పరిధిలోకి వచ్చే అమెరికా తదితర దేశాలకు వేసవి కాలం మొదలవుతుంది. భూమి రోజుకు ఒకసారి తన అక్షం చుట్టూ తిరుగుతుంది. ఉత్తర ధృవం, దక్షిణ ధృవం మధ్య ఊహాత్మక రేఖ ఉంటుంది. సూర్యుని చుట్టూ దాని కక్ష్లలో భూమి పరిభ్రమిస్తున్నపుడు ఊహాత్మక రేఖ వద్ద వంపు తిరుగుతుంది. అందుకనే దక్షినార్థగోళం ఆరు నెలలు, ఉత్తర్ధాగోళం ఆరు నెలల చొప్పున సూర్యుడి వైపు వంగి వుంటాయి. దీని ప్రకారం వేసవి కాలం, శీతాకాలం మారుతుంటాయి. జూన్ 22వ తేదీ నుంచి సూర్యోదయం, సూర్యాస్తమయ వేళల్లో హెచ్చు తగ్గులుంటాయి. సూర్యోదయం ఇప్పుడున్నట్లుగా కాకుండా కాస్త ఆలస్యంగా మొదవడం, సూర్యాస్తమయం సాయంత్రం కాస్త త్వరగానే జరుగుతుంటుంది. కాగా హిందువులకు అ త్యం పుణ్యకాలమైన ఉత్తరాయణ పుణ్యకాలం కూడా ఇదే సమయంలో ముగింపునకు వస్తుంది. ప్రస్తుతం నడు స్తున్న ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే జూలై నెల 16వ తే దీతో ముగుస్తుండగా జూలై 17వ తేదీ నుంచి దక్షిణాయన కాలం మొదలవుతుంది.




సుధీర్ఘ పగటి వేళకు సంబంధించి నాసా విడుదల చేసిన ఫొటో

## మూడు రోజుల పోలీసు కస్టడీకి టాలీవుడ్ నిర్మాత చౌదరి

### డ్రగ్స్ కేసులో మరికొందరికి పోలీసుల నోటీసులు?

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** పెద్ద ఎత్తున కొకైన్‌తో పట్టుబడ్డ టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణ ప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి ఉరఫ్ చౌదరిని మూ డు రోజుల కస్టడీ నిమిత్తం రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం చర్లపల్లి జైలు నుంచి తమ అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 14వ తేదీన శివార్లలోని కిస్మత్‌పూర్ వద్ద 82.750గ్రాముల కొకైన్‌తో కారులో వుండగా చౌదరి పోలీసులకు పట్టుబడడం తెలిసిందే. అనంతరం చౌదరిని చర్లపల్లి జైలుకు తరలించడం విదితమే. కాగా ఈ కే సులో చౌదరిని మరింత విచారించేందుకు అతన్ని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు ఎల్‌బి నగర్ కోర్టులో పిటిషన్ వేయగా దీనిపై విచారించిన కోర్టు మూడు రోజులు కస్టడీ ఇస్తూ మంగళవారం ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు చౌదరిని రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం మధ్యాహ్నం చర్లపల్లి జైలునుంచి తమ అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతానికి తరలించి విచారించసాగారు.కాగా చౌదరి తెలుగు సినీరంగంతో పాటు తమిళంలోనూ పలు సినిమాలు నిర్మించాడు.అయితే ఆశించినంతగా లాభాలు రాకపోవడంతో గోవాకు మకాం మార్చి అక్కడ పబ్‌నుఏర్పాటు చేసి ఇందులోకి తెలుగు, తమిళ రంగానికి చెందిన ప్రముఖులను ఆహ్వానించి వారికి మాదకద్రవ్యాలను అమ్మసాగాడు. అయితే ఈ పబ్ అక్రమంగా నిర్మించారని గోవా సర్కారు కూల్చి వేయడంతో చౌదరి నేరుగా డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడసాగాడు. కొన్ని రోజుల క్రితం రాయదుర్గం పరిధిలో ఒక స్మగ్లర్ కొకైన్‌తో పట్టుబడినపుడు చౌదరి పేరు తొలిసారిగా వెలుగు చూసింది. దీని తరువాత చౌదరిపై నిఘా వుంచి ఈ నెల 14వ తేదీన పట్టుకున్నారు. చౌదరి వాట్సాప్ కాల్స్‌లో టాలీవుడ్‌కు చెందిన అనేక మంది పేర్లు వుండడం, ఇందులో అనేక మందికి ఇతను మాదకద్రవ్యాలు సరఫ రా చేసినట్లు వుండడంతో ఇప్పుడు కస్టడీ విచారణ ప్రాధాన్యతను సంతరించుకుంది. చౌదరి మూడు రోజుల కస్టడీలో వెల్లడించే వివరాల ఆధారంగా పోలీసులు ఈ కేసు లో మరింత మందిని విచారించే వీలుంది. ఇందులో డ్రగ్స్ స్మగ్లింగ్‌లో సంబంధం వున్న వారిని అరెస్టు చేసే అవకాశం కూడా వుంది. శనివారం సాయంత్రం చౌదరిని రాజేంద్రనగర్ పోలీసులు తిరిగి చర్లపల్లి జైలుకు తరలించనున్నారు.

## ప్రజా పార్టీ పేరుతో గద్దర్ కొత్త పార్టీ

### రిజిస్ట్రేషన్ కోసం ఢిల్లీ వెళ్లిన ప్రజాగాయకుడు

### మూడు రంగులు, మధ్యలో పిడికిలితో పార్టీ జెండా రూపకల్పన

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో కొత్త పార్టీ రాబోతుంది. ప్రజాగాయకుడు గద్దర్ కొత్త రాజకీయ పార్టీని పెట్టబోతున్నారు. ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టడం కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని గద్దర్ తదితరులు కలిసినట్టు తెలిసింది. గద్దర్ రాజకీయాల్లోకి వస్తానని చెప్పిన తాను.. గత మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీ తరపున పోటీ చేయాలని సిద్ధమైన విషయం తెలిసిందే. గత అక్టోబర్‌లో కేఏ పాల్ స్థాపించిన ప్రజా శాంతి పార్టీలో గద్దర్ చేరిన విషయం తెలిసిందే. అయితే ఇపుడు కొత్తగా తానే రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని గద్దర్ నిర్ణయించుకున్నారు. గద్దర్ పెట్టబోయే కొత్త రాజకీయ పార్టీ పేరు గద్దర్ ప్రజా పార్టీ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం గద్దర్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయ్యారు. గద్దర్ ప్రజా పార్టీలో జెండాలో మూడురంగులు ఉంటాయని మధ్యలో పిడికిలి ఉండేలా జెండాను రూపొందించినట్టు తెలుస్తోంది. పార్టీ అధ్యక్షుడిగా గద్దర్ వ్యవహరించనుండగా,కార్యదర్శిగా నరేష్ కోశాధికారిగా గద్దర్‌సతీమణి నాగలక్ష్మి వ్యవహరించనున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత గద్దర్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉండనుంది.

## ప్రజా శాంతి పార్టీ నుంచి గద్దర్ బహిష్కరణ

ప్రజాశాంతి పార్టీ నుంచి గద్దర్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ వి మమతారెడ్డి పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడి సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. గతే ఏడాది అక్టోబర్ 5న గద్దర్ ప్రజా శాంతి పార్టీలో చేరిన విషయం తెలిసిందే. మునుగోడు ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచార చేస్తానని చెప్పినట్టు కేఏ పాల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు కలిసి 90 శాతం వరకు ఉన్నారని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వీళ్లందరినీ విభజించి విజయం సాధించాలని చూస్తున్నారని కేఏ పాల్ ఆరోపించారు. బీసీలంతా ఐక్యం కావల్సిన అవసరం ఉందని కేఏ పాల్ పిలుపునిచ్చారు.

## రాష్ట్రమెంత ముఖ్యమో సంస్కృతి, సంప్రదాయాలు అంతే

### ఆచార్య ఎన్.గోపికి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారం-2023 ప్రదానం

### వైభవంగా ప్రారంభమైన భారత జాగృతి రెండురోజుల తెలంగాణ సాహిత్య సభలు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



బుధవారం ఆచార్య ఎన్.గోపిని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారం-2023తో సత్కరిస్తున్న కల్వకుంట్ల కవిత, సిధారెడ్డి, గోరటి వెంకన్న, నాళేశ్వరంశంకరం, నరసింహారెడ్డి తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం ఎంత ముఖ్యమో రాష్ట్రసంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యాలు, కళలను కాపాడు కోవడం కూడా అంతే ముఖ్యమన్న ఎమ్మెల్సీ కవిత అన్నారు. స్వరాష్ట్రంలో జరుగుతున్న సాహిత్య వికాసాన్ని, అలాగే తెలంగాణ ఉంటున్నటువంటి సాహితీమూర్తులందరినీ కూడా మనం నిరంతరం స్మరించుకోవాలన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భరత జాగృతి రెండురోజుల తెలంగాణ సాహిత్య సభలను నిర్వహించుకోవడం జరుగుతుందని భరత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భరత జాగృతి ఆధ్వర్యంలో బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం, డా. రవ్వా శ్రీహరి స్మారక ప్రాంగణంలోని డా. బాల శ్రీనివాసమూర్తి స్మారక వేదికలో నేడు, రేపు రెండు రోజులపాటు జరిగే తెలంగాణ సాహిత్య సభలు బుధవారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. భరత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా విచ్చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ మొదటి అధ్యక్షుడు, ప్రము ఖకవి డా. నందిని సిధారెడ్డి, ప్రముఖకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రముఖ రచయిత్రి డా. తిరునగరి దేవకీదేవి, దళిత వాద రచయిత్రి, కవయిత్రి డా. గోగుశ్యామల, డా. ప్రముఖ రచయిత, కవి నాళేశ్వరం శంకరం, ప్రఖ్యాత రచయిత డా. ఏనుగు నరసింహారెడ్డిలతోపాటు తిగుళ్ళ కృష్ణమూర్తి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి రెండురోజుల తెలంగాణ సాహిత్య సభలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు.

రెం డురోజులపాటు జరిగే తెలంగాణ సాహిత్య సభల్లో అన్ని అంశాలపై కూలంకషంగా వర్క్‌షాప్ జరుగుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సాహిత్య సంస్థలను, రచయితలు, కవులు, కథరచయితలనూ ఆహ్వానించామని తెలిపారు. ఈ సభల్లో డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి నేతృత్వంలో తెలంగాణలో వచన కవిత్వ ఆవిర్భావ వికాసాలు; తెలంగాణ పద్యకవితా వికాసం, తెలంగాణ ఉద్యమపాట-ప్రధాన భావనలు; తెలంగాణ సినిమాపాట; తెలంగాణ లలితగీతాల వికాసం; దరువులలో యక్షగాన ప్రదర్శన; ఘనతకెక్కిన తెలంగాణ కథ-కథలో 1935 నుండి ప్రతీ 20 సంవత్సరాలకు ఒక విండో తీసుకొని తెలంగాణ కథ 1934-56; 1956-70; 1970-2014 వరకు విభజించి తెలంగాణ కథమీద సంపూర్ణ చర్చ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తెలంగాణ కథ అనే అంశంమీద; తెలంగాణ వాంగ్మయ చరిత్ర మీద చర్చలుంటాయని; మూడవ సెషన్‌లో తెలంగాణ నవలా పరిణామాలు ఇందులో మళ్లీ 1934 నుండి 2014 వరకు మూడు ప్రత్యేక సెషన్స్ పెట్టుకోవడం జరిగిందని, తెలంగాణ యక్షగాన సాహిత్యం; తెలుగులో ఇతరగ్రంథాలు; నాటకం మీద విమర్శ, స్త్రీల కవిత్వం, దళిత సాహిత్యం, అన్నింటికన్నా ముఖ్యంగా తెలంగాణ భాషా చరిత్ర రచనలు ఆలోచనలు ఇలా రకరకాల అంశాలపైన ఈరెండురోజుల్లో కూలంకషంగా సంపూర్ణ చర్చలుంటాయని కల్వ కుంట్ల కవిత పేర్కొన్నారు. ఆయా సదస్సుల్లో పాల్గొనడానికి ఇప్పటికే 64కు పైగా పేపర్లు వచ్చాయని, ఈ సెషన్స్‌లో వచ్చిన అన్ని పేపర్లతో సావనీర్‌ను ప్రచురించి ముగింపు కార్యక్రమంలో ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఇలా ఈ సంవత్సరం జరిగిన ప్రగతి, చర్చలను గ్రంథస్తం చేసుకొని వచ్చే సంవత్సరం జరిగే సాహిత్య సభల్లో జరిగినటువంటి అభ్యున్నతిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, వస్తున్న కొత్త ప్రక్రియలను గమనించడం కోసం సభలు పెట్టడం జరిగిందన్నారు. జాగృతి తరపున చేస్తున్న ఈ చిరు ప్రయత్నానికి సహకారం అందించిన వారందరినీ అభినందిస్తూ, చాలామంది సీనియర్ కవులు, రచయితలందరూ పాల్గొ నడం, చర్చలు జరపడంవల్ల ఈ సభలు సభలు పరిపుష్టమవుతాయని భావిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. అనంతరం డా. నందిని సిధారెడ్డి, తిరునగరి దేవకీదేవి, డా. ఏనుగు నరసిం హారెడ్డి, డా.గోరటి వెంకన్న, డా.గోగుశ్యామల, డా. నాళేశ్వరం శంకరం, తిగుళ్ళ కృష్ణమూర్తి, అయాచితం శ్రీధర్ తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా భరత జాగృతి ఈ సంవత్సరం నుండి సాహిత్యంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన సాహితీమూర్తులకు ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పేరున ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్టసాహితీ పురస్కారం-2023ను ఇప్పటి వరకు 56 పుస్తకాలనురచించగా, ఆయన పలు రచనలు భారతీయ భాషలతో పాటు జర్మన్, పర్షియన్, రష్యన్ వంటి విదేశీ భాషల్లోకి అనువ దింపబడిన ప్రముఖ రచయిత, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, కాకతీయ,ద్రావిడ విశ్వవిద్యాలయాల ఇన్‌చార్జి ఉపాధ్యక్షుడు వ్యవహరించిన ప్రఖ్యాతకవి ఆచార్య ఎన్.గోపిని కల్వకుంట్ల కవిత తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.

## అర్ధరాత్రి జంట హత్యల కలకలం

### 15గంటల్లో ..5హత్యలు

### టపాచబుత్రలో ఇద్దరు హిజ్రాలు దారుణంగా హతం

### రాజేంద్రనగర్‌లో రోడ్డుపై నిద్రిస్తున్నవారిపై బండరాళ్లతో కొట్టి హత్య

**హైదరాబాద్,జూన్ 21,ప్రభాతవార్త:** శాంతి భద్రతల్లో దేశంలో అత్యంత సేఫ్ అండ్ సెక్యూర్ సిటీగా భాగ్యనగరం పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కానీ ఇప్పుడు అప్రతిష్ట మసకబారుతుంది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు 15గంటల్లో దాదాపు ఐదు ప్రాంతాల్లో హత్యలు జరిగాయి. గంటల వ్యవధిలోనే జరిగిన హత్యలు భాగ్యనగర వాసులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. అర్ధరాత్రి టపాచబుత్ర లో ఇద్దరు ట్రాన్స్‌జెండర్ల హత్యను దారణంగా హత్య చేశారు. మైలార్‌దేవులపల్లి పిఎస్ లిమిట్స్‌లో రెండు హత్యలు జరిగాయి. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఇద్దరిని బండరాళ్లతో కొట్టి దుండలుగు చంపారు. చాదర్‌ఘాట్ పిఎస్ లిమిట్స్‌పరిధిలో మరొకరిని హత్య చేశారు. అలాగే అజంపురాలో గుర్తుతెలియని వ్యక్తిని అతమర్చారు దుండగులు. అంతేకాకుండా ఎస్ఆర్‌నగర్ పిఎస్ పరిధిలోనూ కత్తిపోట్లు కలకలం రేగాయి. ఈదాడిలో ఐదురుగు వ్యక్తులు గాయపడ్డారు.

**అర్ధరాత్రి జంట హత్యల కలకలం :** నగరంలో మంగళవారం అర్ధరాత్రి దాటాక వేర్వేరు ప్రాంతాల్లో రెండు జంట హత్యలు కలకలం సృష్టించాయి. టపాచపుత్ర పిఎస్ పరిధిలో ఇద్దరు హిజ్రాలను దుండగులు దారుణంగా హతమార్చారు. మృతులు దైబాగ్ ప్రాంతానికి చెందిన యూసఫ్ డాలీ, రియాజ్ అలియాస్ సోఫియాగా గుర్తించారు. వీరిద్దరిని గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి, రాళ్లతో కొటిన్ట హత్య చేశారు. అలాగే మరోవైపు రాజేంద్రనగర్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఇద్దరిని బండరాళ్లతో మోది హత్య చేశారు. ఈహత్యలు వేర్వేరు ప్రాంతాల్లో జరిగినప్పటికీ ..ఇద్దరినీ ఒకే విధంగా బండరాయితో కొట్టి హతమార్చారు. ఒకే రాత్రి రెండు జంట హత్యలు చోటు చేసుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది.హత్యోదంతాలపైపోలీసులు విచారణ జరపుతున్నారు. హత్యజరిగిన ప్రాంతాల్ని దక్షిణమండల డిసిపి కిరణ్ పరిశీలించారు. మృతదేహాల శవపరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణలో జీఎస్టీ వసూళ్లలో 69 శాతం వృద్ధి

### రూ.13 వేల కోట్లకు చేరిన పన్నుల ఆదాయం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో జీఎస్టీ వసూళ్లలో 69 శాతం వృద్ధి రేటు సాధించింది. కొత్త ఇందుల వాణిజ్య పన్నుల శాఖ కీలక పాత్ర పోషించింది. కొత్త సర్కిళ్ల ఏర్పాటు, ప్రతి స్థాయిలోస్పష్టమైన లక్ష్యాలు, మాన్యువల్ నోటీసులు, ప్రొసీడింగ్‌ల రద్దు తో సహా వివిధ సంస్కరణలు పన్నుల ఆదాయంలో గణనీయమైన వృద్ధికి దోహదపడ్డాయి. ఆర్థికశాఖ వివరాల ప్రకారం తెలంగాణ జీఎస్టీ ఆదాయం 2018-19 ఆర్థిక సంవత్సరంలో 28,786 కోట్ల రూపాయలు రాగా, 2022-23 నాటికి అది 41,889 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ విధంగా 13,103 కోట్ల రూపాయలకు గణనీయంగా జీఎస్టీ ఆదాయం పెరుగుదల నమోదైంది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్‌లో 31,186 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేయగా, ఇందులో 90 శాతం వాటాతో 28,053 కోట్ల రూపాయలను వసూలు చేసింది. 2021-22 సంవత్సరంలో 32,671 కోట్ల రూపాయల అంచనా వేయగా, 25,905 కోట్ల రూపాయలను మాత్రమే సేకరించింది. ఇది బడ్జెట్ అంచనాల్లోన 80 శాతానికి చేరుకుంది. ఇక 2021-22లో 35,520 కోట్ల రూపాయల మేర అంచనాల్లో 97 శాతం మేర 34,489 కోట్ల రూపాయలను రాబట్టింది. అదేవిధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో అంచనా వసూళ్లు 42,189 కోట్ల రూపాయలు కాగా, 99 శాతం చొప్పున 41,889 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

వార్త

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము, విన్న దానిని దేనినీ నమ్మవద్దు.

- దీనా ములాక్ క్రాక్

# ఎన్నాళ్లీ చిలక జోస్యం?

రూపం, వేషం, భావంకంటే చెప్పేమాటలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉంటాయో దాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపైకానీ నమ్మకం విశ్వాసం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయంగా అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువ పెరుగుతుంది.సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది రైతాంగ కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన వాతావరణ పరిశీలన కేంద్రం ఎందుకోఏమోకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. కోట్లాది మందిరైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడంలేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైనసమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్న మాట వాస్తవం.ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాలపట్ల రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ సరైన సమాచారం ఎందుకు ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. ఈ యేడాది సకాలంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎంతోముందుగానే అంచనాలు వేసింది. కానీ రోహిణికార్తెతో ఆరంభం కావాల్సిన వానా కాలం వర్షాల జాడలేకపోవడంతో ఈసారి మృగశిర కార్తె పూర్తికావస్తున్న దశలో వానలు తెలుగు రాష్ట్రాలను తాకు తున్నాయి. కర్ణాటక, ఎపి సరిహద్దుల్లో తిష్టవేసిన నైరుతి రుతుపవనాల కదలిక ప్రారంభమైందని గురువారం తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగానైనా ప్రవేశించినా ఏమేరకు వర్షపాతం అంది స్తాయో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈ యేడాది మే చివరివారంలో రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించి జూన్ మొదటి వారంలో తెలుగురాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయనే అంచనాలు తలకిందులయ్యాయి. ఇక్కడ మరో విషయం పంచాంగ కర్తలు ,మరికొందరు వేదపండితులు కూడా మొన్న ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం చేస్తూ ఈసారి మంచివర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమం లో పోటీపడి పాలకులను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వానలు కురుస్తాయని, సుభిక్షంగా వర్ధిల్లుతుందని సెలవిచ్చారు. పంచాంగాల మీద చాలామందికి విశ్వాసం ఉండకపోవచ్చు. అందుకు వారికి ఉండే కారణాలు వారికి ఉన్నాయి. కానీ వందలాది కోట్ల రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాల మాటేమిటి? సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న ఈ దశలో వర్షాలను సృష్టించి కురిపించలేకపోతే పోయారు కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు బయటపడింది. అమెరికా వంటి దేశాల్లో వాస్తవానికి అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వింబుల్డన్ టెన్నిస్ క్రీడలగురించి అక్కడ వర్షాలుఎప్పుడు కురుస్తాయో ఎంతోముందుగా వాస్తవానికి చేరువగా అంచనాలు వేయగలుగుతున్నారు. భారత్‌లో మాత్రం ఈ పరిస్థితి ఎందుకు వస్తుందో సామాన్యులకు అంతుచిక్కని ప్రశ్నగా తయారైంది. భారత్ వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్రఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రమైన నష్టం కలిగించడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళనచెంది అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, ఎండలతోపాటు రుతుపవనాలు, వర్షపాతాలు వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడా నికి 1875లో కోల్‌కత్తా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచెలంచెలుగా అభివృద్ధిచెంది శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం యేటా వందలాదికోట్లు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదనేది కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనదేశానికి సంబంధించి నైరుతి, ఈశాన్య రుతుపవనాలతోపాటు వాయువ్యరుతుపవనాలు కూడా వర్షాలు ఇస్తాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు అధికరాష్ట్రాలు నైరుతి ఈశాన్య రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంటా యి. తెలంగాణ వరకు జూన్ నుంచి సెప్టెంబరు వరకు నైరుతి రుతుపవనాల మీదనే రైతులు ఆధారపడతారు. అయితే ఈకాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయు గుండాలు ఏర్పడి వర్షాలు వస్తాయి.అందులో కొన్ని తుఫాన్లుగా మారి భారీ వర్షాలను కురిపిస్తాయి. ఈసారి నైరుతి రుతుపవనాలు ఆలస్యంకావడంతో ఆ ప్రభావం రైతులపై కొంతమేరకు పడింది. వేసిన కొద్దిపాటి మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. దీనికితోడు అకాల వర్షాలు కూడా రైతులకు ఇటీవల కాలంలో తీవ్రనష్టం చేకూరుస్తున్నాయి. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇప్పటికే దేశంలో అధిక శాతం జనాభా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంది. ఏదో కాకిలెక్కలు చెప్తున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై పాలకులు దృష్టి పెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను ఖచ్చితంగా అంచనా వేయగల శాస్త్ర పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. అంతేకానీ ఇదిగో అదిగో అంటూ కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసంకాదు.

> యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

> ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు

### క్షీణిస్తున్న శాంతి భద్రతలు!

రాష్ట్ర పాలనా రాజధానిగా విశాఖపట్టణాన్ని రాష్ట్ర పాలకులు ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో అధికార పార్టీకే చెందిన విశాఖ పార్లమెంట్ సభ్యుని కుటుంబ సభ్యులు కిడ్నాప్‌కు గురికావడం, ఆ దరిమిలా సదరు పార్లమెంటు సభ్యుడు తన వ్యాపార కార్యకలాపాలను విశాఖలో ముగించి హైదరాబాద్‌కు తరలుతున్నట్లు ప్రకటించారు. చాలాకాలం నుంచి నరసాపురం పార్లమెంటుసభ్యులు రఘురామకృష్ణంరాజు ప్రాణహాని భయంతో ఢిల్లీలోనే తలదాచుకుంటున్నారు. ఈవిధంగా పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలు పొట్టకూటి కోసం, వ్యాపార కార్యకలాపాల కోసం పెద్దఎత్తున రాష్ట్రంనుంచి తరలిపోతున్నారు. అ

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతుల సమస్యలను తీర్చాలి

రైతులు పండించిన ఆహార ధాన్యాలకు మద్దతు ధర విషయంలో యేటా ప్రభుత్వానికి, రైతాంగానికి వివాదం తలెత్తుతోంది. ఈ యేడాది రాజకీయ కారణాల వలన కొద్ది రోజుల క్రితం వరి, వాణిజ్య పంటల మద్దతు ధరను పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే పెరిగిన పెట్టుబడి వ్యయంతో పోలిస్తే ప్రభుత్వం పెంచిన మద్దతు ధర ఏపాటిదంటూ రైతులు పెదవి విరిచారు. పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వంఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తల డిమాండ్లను అంగీకరిస్తోందనీ,వ్యవసాయదారుల విషయంలో అన్యాయం చేస్తోందని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరి సాగు వ్యయం ఎకరానికి 38వేల రూపాయలు అవుతుండగా, కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 22 వందల రూపాయలు ఏమాత్రం సరిపోదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పక్షుల దాహం తీర్చుదాం

ఎండాకాలం ముగిసినా ఇంకా ఎండలు దంచికొడుతున్నాయి.జూన్ మూడోవారంలో కూడా ఎండలు మరీ విపరీతంగాఉన్నాయి.ఫలితంగా భూమిమీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షుల దాహం, ఆకలి తీర్చేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లి వాటి దాహం, ఆకలి తీర్చండి.

- ముక్కుపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణుఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్య దేశాలుకూడా ఉంటాయి.వాటికి వీటో అధికారంఉండదు.కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించినా ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాలు జి-4 కూటమిగా ఏర్పడ్డాయి. వీటి చేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాగునీరు పారేదెలా?

విత్తనాలు, నారుమళ్లులేకుండా,ముందుగానే సాగునీరు విడుదలచేసి అదేదో పెద్ద ఘనకార్యంగా అమాత్యులు భావిస్తున్నారు. మరల మరమ్మత్తులు, వర్షాలు వెనకాడడంతో నీటి విడుదలనిలుపుచేశారు.ఎప్పుడు,ఎంతనీరు వదులుతారో తెలియదు. చెప్పరు. గతనాలుగు సంవత్సరాలుగా పెద్ద పెద్ద జలాశయాలు మొదలుకొని పంటకాలువల వరకు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా డెల్టాలో కాలువల లాకులు, షట్టర్లు తుప్పుపట్టి పనిచేయడం లేదు. డ్రెయిన్లు, కాలువలు వ్యర్థ పదార్థాలతో నిండిపోయి పంట పొలాలకు సాగునీరు పారే పరిస్థితి లేదు. పాలకులు ఆర్భాటపు ప్రకటనలు తప్పిస్తే క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటో విచారణ చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులను మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తుంది.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్ఛరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-కె.రామయ్య, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార కల్తీని కట్టడి చేయలేమా?

ఆహార నాణ్యత ప్రమాణా లపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నిం టిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, విని యోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి.



మేకిరి దామోదర్

మనిషిని నాశనం చేసేది అతని బుద్ధి. అందులో ఉద్భవించే ఆలోచనలే. శత్రువులు కానేకాదు. నాలుకకు ఇష్టమైన ఆహారం కాకుండా శరీరానికి అవసరమైన బలవర్ధకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. కానీ నేడు మనిషి ఉరుకులు పరుగుల జీవితం మూలంగా రెడీమేడ్ బయటి ఆహారానికి అలవాటు పడిపోవడంతో ఆ ఆహారానికి గిరాకీ పెరిగిపోతుంది. మహానగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఆహార పదార్థాల విక్రయాలు భారీగా పెరిగిపోయాయి. ఎంతగా పెరిగిపోయాయి అంటే అడుగడుగునా రహదారుల వెంట ఎక్కడ పడితే అక్కడ బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు, బార్ల ముందు తినుబండారాల సెంటర్లతో వినియోగదారులకు ఎలాంటి శ్రమ, ప్రయాస లేకుండా డబ్బులు పడేస్తే రెడీమేడ్‌గా తయారైన ఆహారాన్ని రాత్రి పగలు అనే తేడా లేకుండా అందిస్తున్నాయి. వినియోగదారులు అది కల్తీదని తెలిసో, తెలియకో మొత్తం మీద తింటున్నారు. ఈ తయారీదారులు ఏ జీవనోపాధి లేకపోవడంతో వినియోగదారుల విపరీతజిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోరికల మేరకు అందిస్తున్నారు. ఇది ఇలాఉంటే మహానగరాలు, పట్టణాల ప్రజానీకం నిత్యం ఇంట్లో వంటలకు స్వస్తిపలికి ఉదయం టిఫిన్లు, సాయంత్రం మందు రాయుళ్లకు వేడి వేడి బజ్జీలు, మిర్చీలు, గారెలు, తదితర జంక్‌ఫుడ్, వెజ్, నాన్‌వెజ్, ఫాస్ట్‌ఫుడ్లతో కాలం వెళ్లదీస్తున్నారు. వీకెండ్ పార్టీల పేరిట కుటుంబ సమేతంగా రెస్టారెంట్లు జనాలతో కిటకిటలాడుతున్నాయి. ఇంతగా ప్రజలు ఆహారం కోసం ఇంట్లో తయారు చేసుకోకుండా రెడీమేడ్ స్పైసీ జిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోసం నాణ్యతను పట్టించుకోకుండా ఆహారానికి అలవాటుపడుతూ ఈ విక్రయ కేంద్రాల వద్ద నిలబడి బార్లు కడుతుంటే, పొట్ట గడవడం కోసం ఈ వ్యాపారం చేస్తున్న వారు కొందరైతే వినియోగదారుల కోరికలే వ్యాపారంగా ఎంచుకొని ఆహార భద్రతకు, ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తూ పొట్ట కొడుతున్న వారు ఉన్నారు. పాలకులకు ప్రజారోగ్యంపై, వినియోగదారులకు ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల మీద కనీస స్పృహ లేకుండాపోతుంది. బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకోవచ్చు. కానీ ఏ వ్యాపారం చేయాలన్నా ఆ పరిధిలోని సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల వద్ద లైసెన్సులు, అనుమతులు తీసుకోవాలి. అంతేకాదు మరీ ఆహార పదార్థాల తయారీలో కల్తీలేని నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాల్సిన బాధ్యత ఆహార పదార్థాల వ్యాపారస్తులపై మెండుగా ఉంది. అలాగే వినియోగదారులకు పాలకులు ఆహార భద్రతను కల్పిస్తూ, కల్తీ ముప్పు నుండి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఉంది. ఒకవైపు వాతావరణంలో కాలుష్య కారకాలు పెరిగిపోయి ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారింది. మరోవైపు పాలకుల ఉదాసీనత, వినియోగదారుల విచ్చలవిడి రెడీమేడ్ ఫుడ్‌కు అలవాటుపడుతున్న తీరుతో కట్టడిలేని కల్తీ శృతిమించిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే విధంగా వ్యాపారస్తులు తెగబడుతున్నారు. ఆహార పదార్థాల తయారీలో నిలువలో, ప్యాకింగ్లో, వాటిలో వాడే నూనెలు, కారంపొడి, పిండి పదార్థాలు, పసుపు, మసాలా లాంటి వాటిలో కల్తీ కరాళనృత్యం చేస్తుంది. అధికారులు నిబంధనలకు పాతరేస్తూ నామమాత్రపు తనిఖీలు, పరిశీలించకుండానే లైసెన్సులు ఇవ్వడాలు జరుగుతుంది. లైసెన్సు లేకుండా నడుస్తున్న ఆహారపదార్థాల వ్యాపారం జోరును ఆపలేని పాలకుల కళ్లు ఉండీ



చూడలేని విధానాలతో కల్తీ ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. సోమరితనం, అమాయకత్వం, ఆరోగ్యంపై నిర్లక్ష్యంతో మూడించుల నాలుక రుచికి బానిసలై ప్రజలు కుమ్మేస్తున్నారు. పోనీ అవి తినేవారికైనా ఆహార పదార్థాల నాణ్యత గురించి తెలుసుకోవాలనే ధ్యాస లేదు. ఎందుకంటే వాళ్లకు అంత సమయం లేదు. ఆరోగ్యం మీద శ్రద్ధ లేదు. ఉంటే ఇంట్లోనే తయారు చేసుకునేవారు కదా! ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ)వారు ఆహార భద్రతకు సంబంధించి మనదేశంలోని రాష్ట్రాలకు ఇటీవల ఇచ్చిన ర్యాంకులు ఇలా ఉన్నాయి. తెలంగాణ 15, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి. దీనికి కారణం మన రాష్ట్రంలో ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండానే ఆహార పదార్థాలను విక్రయిస్తున్న సంస్థలైన హోటళ్లు, రెస్టారెంట్లు, తినుబండార విక్రయ కేంద్రాలు. అవి కూడళ్లలో రహదారుల పొడవునా ఉన్న బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, పానీపూరి, బజ్జీల బళ్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ మేరకు తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేయలేకపోవడంతో ఆహార కల్తీకి కట్టడి లేకుండాపోతుంది. 2021-22 సంవత్సరంలో విడుదల చేసిన ఆహార నాణ్యతసూచీలో దేశంలోని 17 పెద్ద రాష్ట్రాల్లో,మన తెలంగాణ రాష్ట్రానికి 15వ స్థానం దక్కడం చూస్తే కల్తీ వ్యాపారం ఏమేరకు నడుస్తుందో తెలిసిపోతుంది. ఈ ఆహార నాణ్యత సూచీలో వంద మార్కులకు గాను తెలంగాణకు 34.5 శాతం మార్కులు వచ్చాయి. అంటే మనరాష్ట్రంలో ఆహార నాణ్యత ప్రమాణాలు 34.5 శాతం ఉన్నట్లు లెక్క. తొలి మూడు స్థానాల్లో మొదటి స్థానం తమిళనాడు 82 శాతం, రెండోస్థానం గుజరాత్ 77.5 శాతం, మహారాష్ట్ర 70శాతంగా నిలిచాయి. ఆహార పదార్థాల తయారీలో నాసిరకం సరుకులు, కల్తీ నూనెలు వాడి నాణ్యత లేని వాటిని తక్కువ ధరలకు అమ్ముతూ ఆఫర్లు పెట్టడంతో ఎక్కువ మంది వినియోగదారులు ఆకర్షితులై ఇంట్లో వంటలు మానేసి ఎగబడితింటూ రోగాలబారినపడుతున్నారు. ఇలా కల్తీ ఆహారం మూలంగా గుండె, కాలేయం, చర్మ, మూత్రపిండాలు, స్పైసీ జంక్‌ఫుడ్ లాంటి వాటితో జీర్ణాశయ వ్యాధులు, అల్సర్లు, కేన్సర్ లాంటి వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉన్నట్లు వైద్యులు అంటున్నారు. ఆహార భద్రతకు, కల్తీ ముప్పు నివారణకు తయారీ ప్రదేశాల్లో శుభ్రత, తనిఖీలు, నాణ్యత పర్యవేక్షణ చేయాల్సిన ఆహార తనిఖీ అధికారులు రాష్ట్రంలో 50మంది మాత్రమే ఉన్నారు. వారిలో జిహెచ్ఎంసిలో 26 మంది, మిగిలిన రాష్ట్రమంతా మరో 24 మంది పనిచేస్తుండటం గమనార్హం. సిబ్బంది కొరత మూలంగా కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ముప్పైఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. మనదేశంలోని రాష్ట్రాల్లో ఆహార నాణ్యత సూచీలో తొలిస్థానంలో ఉన్న తమిళనాడులో తనిఖీ వ్యవస్థ పక్కాగా పనిచేస్తుంది. వారి విధానాల నుండి మన పాలకులు స్ఫూర్తిని పొంది ఆహార నాణ్యత ప్రమాణాలను పెంచాలి. మన రాష్ట్రంలోని ఈ శాఖ సిబ్బందిని, తనిఖీ అధికారుల నియామకాలను చేపట్టాలి. ప్రయోగశాలలు, శాంపిల్ పరీక్షలు పెంచి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ఆహార నాణ్యత ప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నింటిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, వినియోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి. ●

# డిజిటల్ యుగంలో వ్యాధుల సంక్షోభం!


బి. మధుపాలి

నేటి ఆధునిక వేగవంతమైన యాంత్రిక డిజిటల్ తెరల జీవితాల్లో గుండెజబ్బులు, వెన్ను నొప్పులు, టైప్-2 మధుమేహం, కేన్సర్, ఉబ్బసం, కీళ్లనొప్పులు, అకాల మరణాలు, ఎముకల బలహీనతలు, కండరాలు బలహీనపడడం, కణజాల వ్యవస్థలు అవస్థపడడం, స్థూలకాయ సంబంధరుగ్మతలు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు లాంటివి సర్వసాధారణం అయ్యాయి. అందువల్లనే సిట్టింగ్ ఈజ్ కిల్లింగ్ (అల్ప చలనశీలత లేదా నిశ్చల స్థితి ప్రాణాంతకం) అనే నినాదం తరుచుగా తీవ్ర స్వరంతో వినిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 25 శాతం జనాభా రోజుకు 8 లేదా అంతకన్న ఎక్కువ గంటలు సీట్లకు అతుక్కుపోతున్నారని తెలుస్తున్నది. శారీరక వ్యాయామం కొరవడడంతో యేటా ఆరుశాతం మరణాలు సంభవిస్తున్నాయని,3.2 మిలియన్ అభాగ్యులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. నిత్య జీవనశైలిలో శారీరక కదలికలు లేదా వ్యాయామాలు తగ్గడంతో అల్పచలన వ్యాధులు లేదా హైపోకైనెటిక్ డిసీజెస్ మానవాళిని ఉప్పెనలా ముంచనున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 'హైపో' అనగా 'అల్ప' అని, 'కైనెటిక్' అనగా 'చలనం' అని అర్థం చేసుకోవాలి. మన వయస్సు, అనువంశికత, లింగం లాంటివి మన చేతుల్లో ఉండవు. వాటిని మనం ప్రభావితం చేయలేం. ఇలాంటి చలనశీల రహిత జీవన విధానంలో ప్రతి ఒక్కరు కొన్ని మార్పులు చేసుకొన్న యెడల సంపూర్ణ ఆరోగ్య భాగ్యాలతో జీవితాలు సాఫీగా సాగుతాయని గమనించాలి. ప్రతి రోజు మన దైనందిన జీవితాల్లో కనీసం 30-60 నిమిషాల పాటు శారీరక వ్యాయామానికి తప్పనిసరిగా కేటాయించాలి. మన వయసు, ఆసక్తులను బట్టి కాలినడక, రన్నింగ్, మైదాన క్రీడలు, సైక్లింగ్, యోగా, ప్రాణాయామం, ధ్యానం, జిమ్ వ్యాయామాలు లాంటివి ఎంచుకొని తప్పనిసరిగా పాటించాలి. శారీరక శ్రమకు దూరమైతే హైపోకైనెటిక్ రుగ్మతలకు దగ్గరవుతామని తెలుసుకోవాలి. మనం నిత్యం తీసుకున్న ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయని గమనించాలి. అధిక సంతృప్త కొవ్వులు (సాచురేటెడ్ ఫాట్స్), అధిక లవణ వాడకం, అపరిమిత మాంసాహారం, కూరగాయలు, ఆకుకూరలను తక్కువగా తీసుకోవడం, చక్కర వాడకాన్ని తగ్గించడం లాంటి అసాధారణ ఆహారపు అలవాట్లు మన రుగ్మతలకు కారణం అవుతాయి. నిత్యం దినచర్యలో మార్పులు, పోషకాహారం తీసుకోవడంలో అశ్రద్ధ లాంటివి రోగాలకు దగ్గర చేస్తాయి.అధిక కొలెస్ట్రరాల్, ట్రైగ్లిజరైడ్స్, అల్పసాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, రక్తంలో గ్లూకోజ్, రక్తపోటు లాంటివి అనారోగ్య హేతువులుగా గుండె జబ్బులకు, మధుమేహ సమస్యలకు దారి తీస్తాయని మరిచిపోవద్దు. పొగతాగే దురలవాటుతో ఐదు రెట్ల గుండె జబ్బుల బారిన పడాల్సివస్తున్నదని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తూ హెచ్చరికలు చేస్తున్నాయి. పొగాకు దురలవాటుతో అధిక బిపి, కేన్సర్ లాంటి పలు ఇతర తీవ్ర జబ్బులు కలుగుతాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటుకు దూరం అయితే హైపోకైనెటిక్ వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలుస్తున్నది. తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన వ్యక్తుల్లో హైపోకైనెటిక్ వ్యాధుల సమస్యలు పలు రెట్లు పెరుగుతాయి. తీవ్ర ఒత్తిడితో హృద్రోగ సమస్యలు, వెన్ను నొప్పులు దరి చేరతాయని మరువకుండా జాగరూకతతో ఉండాలి. నిత్యం శారీరక శ్రమలేదా వ్యాయామం చేయని యెడల ఆరోగ్య సంక్షోభం ఏర్పడి వైద్యఖర్చులు పెరగడం,పేదరిక ఊబిలోకి జారకపోవడం జరుగుతుందని గమనించాలి. మన జీవనశైలిలో శారీరక కదలికలకు చోటివ్వడం, అనవసర హైరానాకు తావివ్వకుండా, క్రమశిక్షణ కలిగిన ఆరోగ్యకర సమాజస్థాపనకు మనం కూడా కారణం అవుదాం.ఆరోగ్యభారతాన్ని నిర్మించుకుందాం.కాలుష్యం, గ్రీన్‌కవర్ తగ్గడం, మోటారు వాహన రవాణాకు మొగ్గుచూపడం,తీరిక సమయాల్లో డిజిటల్ తెరల విషవలయంలో దూరం, క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్ సౌకర్యాలు లోపించడం లాంటి కారణాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.●

# పదేళ్లలోనే సర్వతోముఖాభివృద్ధి సాధించిన రాష్ట్రం

జుర్రు నారాయణ యాదవ్

సుదీర్ఘపోరాటమనంతరం తెలంగాణ సాకారం అయింది. నేడు దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది. ఈ దశాబ్ది కాలంలో తెలంగాణ ఎన్నో లక్ష్యాలను సాకారం చేసుకుంది. దాశరథి గారు ఆకాంక్షించిన కోటి రత్నాల వీణను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు భగీరథ ప్రయత్నంతో సాకారం చేశారు. వలసల జిల్లా పాలమూరుకే నేడు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నాయి. కరవు కోరల కబంధహస్తాలలోని పాలమూరు ఎటు చూసినా పచ్చని పొలాలతో ' భూమికే రంగేసినట్లు' అనే పాటను తలపిస్తుంది. తెలంగాణ వస్తే చిమ్మచీకట్లు అలుముకుంటాయని, విద్యుత్ సంక్షోభం ఏర్పడి రైతులకు, పారిశ్రామికవేత్తలకు కరెంటు కష్టాలు ఏర్పడతాయని అబద్ధపు విషప్రచారాన్ని పటాపంచలు చేస్తూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది. పల్లెల్లో, పట్టణాల్లో, పరిశ్రమల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పారిశ్రామిక రంగం అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతుంది. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశ సగటును తలదన్నేలా తలెత్తుకొని నిలబడింది. సినిమాలో తెలంగాణ భాష, రౌడీల భాషగా చూపించే రోజులు పోయి హీరోల భాషగా మారింది. ఈ దశాబ్ది కాలంలోనే తెలంగాణ తన చరిత్ర, సాంస్కృతిని పునర్నిర్మాణం చేసుకోవడం ప్రారంభించి ఈ దశాబ్ది కాలం నుంచే మనకు మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక సాంస్కృతిక పండుగ బతుకమ్మను దేశానికే కాదు యావత్ ప్రపంచానికి తెలియచేస్తూ ఖలీఫా బుర్జ (దుబాయిలోని ప్రపంచంలోనే ఎత్తైనభవనం)పైప్రదర్శించగలిగింది. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అవకాశం కల్పించిన రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసి రుణం తీర్చుకుంది. దుర్గంచెరువు తీగల వంతెనతో, రింగురింగులు తిరిగిన ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో, అందమైన భవనాలతో, నగరానికి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ మెట్రోరైళ్లతో డల్లాస్‌ను తలపించేలా అభివృద్ధి చెందింది హైదరాబాద్ ఈ దశాబ్ది కాలంలోనే. కొత్త రాష్ట్రానికి తగ్గట్లు సరికొత్త సెక్రటేరియేట్ నిర్మించుకొని సమీకృత పాలనకు శ్రీకారం చుట్టింది. పాలన వికేంద్రీకరణ కోసం పరిపాలన సంస్కరణలు ప్రతిపాదిస్తూ 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచి పాలనను ప్రజల ముందుకే తెచ్చారు కెసిఆర్ గారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కెజి టు పిజి విద్యా విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 299 మాత్రమే ఉన్న గురుకులాలను సుమారు ఒకవెయ్యివరకూ నెలకొల్పి ఆంగ్ల మాధ్యమంలోబోధిస్తూ గురుకుల వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అందులో సుమారు 4.5 లక్షల వరకు విద్యార్థులు 475 కెజిబివిలలో సుమారు 1.5 లక్షల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.అధునాతనమైన వసతులు, ఆధునిక ల్యాబ్‌లు, అత్యాధునిక కంప్యూటర్ సౌకర్యాలు, మంచి



గ్రంథాలయం,మంచి ఆటస్థలం, పరిశుభ్రమైన కిచన్‌షెడ్లు, చక్కటి డైనింగ్‌హాల్స్ మొదలైన వసతులతో గురుకులవ్యవస్థ అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పులూ పరుగులు తీస్తుంది. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో సంవత్సరానికి ఒక్క విద్యార్థికి సుమారు ఒకలక్ష 20వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగు పేదవారికి కూడా అభివృద్ధిఫలాలు అందాలంటే ఆంగ్ల విద్య అవశ్యకతను గుర్తించి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించింది. దీంతో పాఠశాల రూపురేఖలు మార్చడానికి మన ఊరు- మనబడి పథకాన్ని ప్రవేశపెడుతూ 7,289 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మొదటి విడతలో 9,123 పాఠశాలలకు 3,497కోట్ల రూపాయలు,రెండవ విడతలో 9,123 పాఠశాలకు, మూడవ విడతలో 7,826 పాఠశాలకు మిగిలిన నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. తెలంగాణ పల్లెల్లో బుక్కెడు మంచినీళ్ల కోసం మహిళలు గంటల తరబడి నిరీక్షించేవారు. వారానికి ఒకసారి కూడా మంచినీళ్లు వచ్చేవి కావు. ముఖ్యమంత్రి ఆలోచన నుంచి వచ్చిన మిషన్ భగీరథ ఈ రోజు పల్లెల్లో, పట్టణాల్లో నిరంతరం సురక్షిత మంచినీటి సరఫరాతో దేశానికే ఆదర్శంగా నిలిచింది. కాకతీయులూ, కుతుబ్ షాహిలా,నిజాం షాహిలా అభివృద్ధి నమూనాను కొనసాగిస్తూ మిషన్ కాకతీయతో నేడు రాష్ట్రవ్యాప్తంగా చెరువులు కళకళలాడుతున్నాయి. ఉత్తరాన గోదావరి ఉరకలకు కళ్లెం వేస్తున్న కాళేశ్వరం, దక్షిణాన కృష్ణమ్మ పరుగులకు పగ్గలేస్తున్న పాలమూరు ప్రాజెక్టులు తెలంగాణను కోటి ఎకరాల మాఘానిగా మార్చుతున్నాయి. తెలంగాణ పల్లెలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతలో పతాకస్థాయిలో నిలుస్తూ అవార్డులు, రివార్డులతో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. ఐటి రంగంలో వృద్ధిపథంలో ప్రయాణిస్తూ ప్రపంచస్థాయి అగ్రసంస్థలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనే దుస్థితిలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు ఆధునిక హంగులను కల్పించి ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తుంది. ఏడు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి నేడు ముప్పైయినాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ వైద్యరంగం బలోపేతం అయింది. రైతు సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని, రైతు అభివృద్ధే దేశ అభివృద్ధి అని గుర్తించిన కెసిఆర్ రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతు కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నారు. 'గల్లీ చిన్నది గరిబోల్ల కథ పెద్దది' అన్న పాటలోని పేదవారి ఇంటి కష్టాలు ఎరుగని ముఖ్యమంత్రి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పేదవారి సొంత ఇంటికలను సాకారం చేస్తున్నారు.ఆడపిల్ల పెళ్లికష్టాలు తెలిసిన కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబార్క్‌తో ప్రతి ఇంటికి మేనమామ అయ్యారు.జీవితాంతం కష్టపడినా తనకోసం రూపాయి మిగిలించుకోలేని, ఆవసానదశలో అష్టకష్టాలు పడుతున్న వృద్ధులకు ఆసరా పెన్షన్‌తో ఆదుకుంటున్నారు. దివ్యాంగుల, ఒంటరి మహిళలకు, వృత్తి కళాకారులకు పెన్షన్ మంజూరు చేస్తూ సంక్షేమంలో ప్రపంచానికే పాఠాలు నేర్పుతుంది తెలంగాణ. గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ,గౌడ కులస్తులకు కల్లుగీత పెన్షన్, దళితులకు దళితబంధు, బిసికుల వృత్తులకు లక్ష రూపాయల చేయూత ఇలా సబండ వర్గాలకు చేయూతనిస్తుంది తెలంగాణ. ఏలక్ష్యం కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో ఈ దశాబ్ది కాలంలో ఆ లక్ష్యాలను సాధించి సర్వతోముఖాభివృద్ధి తో ముందుకు సాగుతుంది తెలంగాణ. ●

# మకరసంక్రాంతి రోజు అయోధ్య రామమందిరం సంప్రోక్షణ

## ఆలయ ట్రస్టు కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా

**న్యూఢిల్లీ, జూన్ 21:** అయోధ్య రామమందిరంలో వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ ప్రధాన మందిరంలో సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని మకర సంక్రాంతిరోజున జరిగే ఈకార్యక్రమంలోప్రధానిమోడీని ఆహ్వానిస్తున్నట్లు రామ్‌మందిర్ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ సంప్రోక్షణ కార్యక్రమం పది రోజులపాటు జరుగు తుంది. ఈ వేడుకను ప్రపంచ వ్యా ప్తంగా ప్రత్యక్షప్రసారానికి ఏర్పా ట్లు చేస్తున్నట్లు మిశ్రా తెలిపారు. అయోధ్య రామ మందిర నిర్మాణం నమూ నాను ఆయన విడుదల చేసారు. మందిరం దిగువ అంతస్తు మొత్తం అక్టోబరు నాటికి పూర్తి అవుతుందని, ఈ మొత్తం ప్రాంతం రామ్‌కథకోసం నాలుగు అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేంతవరకూ రిజర్వుచేస్తామన్నారు. దిగువ అంతస్తులోనే 360అడుగులు పొవడు, 235 అడుగుల వెడల్పు ఉన్న కట్టడం పూర్తవుతోందని, దిగువభాగంలో 160 స్తంభాలు,మొదటి అంతస్తులో 132 ఉంటాయన్నారు. రెండో అంతస్తులో 74 సంతభాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఐదు మండపాలు,గర్భగుడి దర్శనమార్గం ఏర్పాటుచేసామన్నారు. నాలుగు లక్షల క్యూబిక్ అడుగుల రాళ్లు, మార్బుల్ రాజస్థాన్‌నుంచి వచ్చినవాటిని వినియోగించామన్నారు. మొత్తం టవర్ 161 అడుగుల ఎత్తుగా ఉంటుందని, స్టీల్, ఇటుకలు వినియోగంలేని మందిరం నిర్మాణం అవుతున్నదన్నారు. నాగారాశైలిలో ఈ మందిరనిర్మాణంజరుగుతోందని, 46 టేకుతో చేసిన ద్వారాలు ఉంటాయన్నారు. పవిత్ర మందిరం ప్రధాన ద్వారా బంగారం పూతతో నిర్మితం అవుతుందన్నారు. కొత్త మందిరం కనీసం వెయ్యేళ్లపాటు నిలుస్తుందని మిశ్రా తెలిపారు. ప్రధాన మందిరం మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉందని మొత్తం మందిరప్రాంగణం తొమ్మిది ఎకరాల కాంప్లెక్స్ అని అన్నారు. రామాయణాన్ని వర్ణించే చిత్రాలతో గోడలు ఉంటాయని, మందిరానికి ఏర్పాటుచేసిన మూడు గేట్లు, మందిర శిఖరం బంగారుపూతతో ఉంటుందని మిశ్రా వివరించారు.

టెంపుల్ కాంప్లెక్స్‌లో యాత్రీకుల వసతి కేంద్రం, ప్రదర్శనశాల, ప్రాచీన గ్రంధాలు, పరిశోధన కేంద్రం, ఆడిటోరియం, గోశాల, క్రతువులు నిర్వహించే వేదశాల, పరిపాలనా భావనాలు, అర్చకులకు వసతి కూడా ఉంటుందన్నారు.





# రేపు పాట్నాలో ప్రతిపక్షాల భేటీ

**న్యూఢిల్లీ, జూన్21:** విపక్షాల ఐక్యతకు తొలి అడుగు ఈ నెల 23న పడనుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 15 ప్రతిపక్షాల నేతలు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఇంట్లో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు జరిగాయని సమాచారం. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొనే విషంపై ఈ భేటీలో చర్చించ నున్నారు. పాట్నాలోని నితీశ్‌కుమార్ అధికారిక నివాసం నెక్ సంవాద్ కక్షాలో జరగనున్న ఈ సమావేశానికి కాంగ్రెస్, టిఎంసి, ఆప్, ఎన్సీపి, ఎస్పీ, ఎన్సీ తదితర పదిహేను పార్టీల అధినేతలు, ముఖ్యనేతలు హాజరుకానున్నారు. ఇందుకోసం విపక్ష నేతలంతా పాట్నాకు చేరుకుంటారని సమాచారం. శుక్రవారం ఉదయం 11 గంటలకు సమా వేశం ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని జెడియూ వర్గాలు వెల్లడించాయి. తొలుత నితీశ్‌కుమార్ కీలక ప్రసంగం చేస్తారు. మోడీ పాలనలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైన, విపక్షాలు ఐక్యతపైనా ప్రధానంగా మాట్లాడనున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ఆప్ చీఫ్ కేజ్రీవాల్ మాట్లాడుతారు. ఈ సమావేశానికి హాజరయ్యే నేతలు వరు సగా నితీశ్ కుమార్ (జెడియు), మల్లికార్జున్‌ఖర్గే (కాం గ్రెస్), రాహుల్ గాంధీ (కాంగ్రెస్), మమతాబెనర్జీ (టిఎంసి), అర్వింద్ కేజ్రీవాల్ (ఆప్), శరద్‌పవార్ (ఎన్సీపి), ఉద్ధవ్ ఠాక్రే (శివసేన), అఃలేశ్ యాదవ్ (సమాజ్‌వాది), ఫరూఖ్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), మెహబూబా ముఫ్తీ( పిడిపి).

# ప్రధానిపేరు చెప్పలేదని వరుడిని వద్దన్న వధువు

## పెళ్లిమరుసటిరోజే తమ్ముడిని వివాహమాడిన యువతి

**ఘాజీపూర్(యుపి):** జూన్ 21: నేటితరం యువతీయువకుల్లో విషయ పరిజ్ఞానం లేకపోతే అటు వధువు అయినా ఇటు వరుడు అయినా ఇట్టే పెళ్లిళ్లను రద్దుచేసుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ఇదే సంఘటన జరిగింది. భారతప్రధానమంత్రి ఎవరు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడని అవమానంగా భావించిన వధువు ముందురోజు చేసుకున్న పెళ్లిని రద్దుచేసుకుంది. అంతేకాకుండా ఆతడి తమ్ముడిని మనువాడి అందరినీ విస్తుపోయేలా చేసింది. ఘాజీపూర్‌లో శివశంకర్ అనే వ్యక్తితో రంజన అనే యువతి పెళ్లి ఈనెల 11న జరిగింది. మరుసటిరోజు ఉదయం పెళ్లివేడుకల్లో భాగంగా వధువు ఇంట్లోచిన్న కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంజన చెల్లెలు ఆమె సోదరుడితో వరుడు మాటలు కలిపాడు. ఈ సందర్భంగా దేశప్రధాని ఎవరని రంజన సోదరి శివశంకర్‌ను ప్రశ్నించింది. దీనికి శివశంకర్ సమాధానం చెప్ప లేకపోవడంతో పెళ్లికి వచ్చిన బంధువులు ఆతడిని హేళనచేసారు. ఇదంతా చూసిన వధువు రంజన అవమానంగా భావించింది. శివ శంకర్‌తోపెళ్లిని రద్దుచేసుకుని అక్కడికక్కడే ఆతడి తమ్ముడు అనంత్‌ను పెళ్లిచేసుకుంది.

# పాక్ వర్సిటీల్లో హోలీ నిషేధం

**ఇస్లామాబాద్, జూన్ 21:** పాకిస్థాన్ ఉన్నత విద్యాసంస్థల్లో హోలీ వేడుకలను నిషేధించింది. ఆదేశ ఉన్నత విద్యాకమిషన్ మంగళవారం ప్రత్యేక మార్గదర్శకాలు జారీచేస్తూ దేశవ్యాప్తంగా వర్సిటీ క్యాంపస్‌లలో హోలీ వేడుకలు నిర్వహించకూడదని ఆంక్షలు ప్రవేశపెట్టింది. కమిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ షైస్టా సోహైల్ మాట్లాడుతూ సర్వసమానత్వ సామా జానికి ఎలాంటి భిన్న వేడుకలు అడ్డంకి కారాదని చెపుతూ వివిధ జాతులు, మతాలు,సంస్కృతి సాంప్ర దాయాలు సమ్మిళిత సమాజానికి దోహదం చేసేవిధంగా ఉండాలని, అన్ని జాతుల విశ్వాసాలను కూడా పాక్ గౌర విస్తుందని చెపుతూనే ఇక నిర్దిష్టమైన విధానంల నిర్వ హించాల్సి ఉంటుందని పేర్కొ న్నారు. విద్యార్థులు వారి స్వప్ర యోజనాల కోసం ఈ వేడుకలను వేదిక చేసుకోకూడదని, అందు వల్లనే అన్ని ఉన్నతవిద్యా సంస్థలు కూడా ఇలాంటి వేడుకల నిర్వ హణకు దూరంగా ఉండాలని కోరారు. దేశ ప్రతిష్ట గుర్తింపు, సామాజిక విలువలను పరిగణనలోనికి తీసుకుని వారి విద్యార్థులు, బోధనా విభాగం ముందు విద్యాభ్యిద్ధికి కృషిచేయాలని, మేధోపరమైన చర్చలు కొన సాగాలని, అంతేకాకుండా ఉద్రిక్తతలకు తావిచ్చే అదనపు కార్యక్రమాలకు వేదికలు కాకూడదని అన్నారు. అందువల్లనే వర్సిటీల్లో హోలీపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇస్లామాబాద్‌లోని క్వైద్ ఇ ఆజమ్ యూనివర్సిటీలో విద్యార్థులు నిర్వహించిన హోలీ వేడుకలు వైరల్ కావడంతో విద్యామండలి స్పందించింది.





## గొలుసులతో బంధించి కూలీలతో వెట్టిచాకిరీ

**ముంబయి, జూన్21:** మహారాష్ట్రలోని ఉస్మానాబాద్‌లో అమానవీయ ఘటన వెలుగు చూసింది. బావులు తవ్వడం కోసం మూడు నెలల క్రితం వెళ్లిన కూలీలతో సంతోశ్ జాదవ్, కృష్ణ శిండే అనే కాంట్రాక్టర్లు దారుణంగా ప్రవర్తించారు. రాత్రి సమయంలో కూలీలు ఎక్కడికీ పోకుండా వారిని గొలుసులతో బంధించారు. రోజుకు 12 గంటలు పని చేయించి ఒకసారి మాత్రమే భోజనం పెట్టేవారు. మలమూత్ర విసర్జన కూడా వారు తవ్వే బావిలోనే చేయమనేవారు. ఆ మలాన్ని మళ్లీ బకెట్లకు ఎత్తించి బయటకు పోయించేవారు. హింగోలీకి చెందిన 12 మంది కూలీల చేత ఇలా చేయించి ఒక్క రూపాయి కూలీ కూడా ఇవ్వలేదు. ఇలాగే బందీలుగా ఉంచి బావులు తవ్వించేవారు. ఈ కూలీల్లో ఒకరు తప్పించుకుని పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది కూలీలను బావుల నుంచి బయటకు తీసి వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో ఇద్దరు కాంట్రాక్టర్లు సహా నలుగురిని అరెస్ట్ చేశారు.

# స్టార్ హోటల్‌లో 603 రోజులు బస 58 లక్షల బిల్లు ఎగ్గొట్టి పరార్

**న్యూఢిల్లీ, జూన్21:** ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఒకరోజు ఉండాలన్నా సామాన్యులకు ఖరీదైన వ్యవహారం. అలాంటిది ఒక వ్యక్తి ఏకంగా ఏడాదిన్నరకు పైగా ఉన్నాడు. అదీ బిల్లు చెల్లించకుండానే. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా జరిగింది అదే. ఈ వ్యవహారంపై తాజాగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం ఐజిఐ ఎయిర్‌పోర్టుకు సమీపంలోని ఏరోసిటీలో రోజెట్ హౌస్ అనే ఫైవ్‌స్టార్ హోటల్ ఉంది. దీంట్లో అంకుశ్ దత్తా అనే వ్యక్తి 2019 మే 30న ఒకరోజు నిమిత్తం చేరాడు. కానీ దాన్ని ఆయన 2021 జనవరి 22 వరకు పొడిగించుకుంటూ వచ్చాడు. మొత్తం 603 రోజులు ఉన్నాడు. చివరకు బిల్లు చెల్లించకుండానే తప్పించుకున్నాడు. ఫలితంగా అతను రూ.58 లక్షలు హోటల్‌కు బకాయిపడ్డాడు. దీనికగాను హోటల్ సిబ్బందిలో కొంత మంది అంకుశ్ దత్తాకు సహకరించినట్లు హోటల్ ప్రతినిధి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మేరకు హోటల్ లాగిన్ సాఫ్ట్‌వేర్, అకౌంట్స్‌లో భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలిపారు. వాస్తవానికి ఒక వ్యక్తి బిల్లు చెల్లించకుండా తన స్టేను 72 గంటలకు పైగా పొడిగించుకుంటు ఆ విషయాన్ని వెంటనే సిబ్బంది హోటల్ సిఇఒ, ఫైనాన్షియల్ కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లాలి. కానీ, ఈ విషయాన్ని ఎవరూ పై స్థాయికి తీసుకెళ్లలేదని సదరు వ్యక్తి వెల్లడించారు. ఈ వ్యవహారం మొత్తంలో హోటల్ చెకిన్ సాఫ్ట్‌వేర్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించే ప్రేమ్ ప్రకాశ్ అనే ఉద్యోగి హస్తం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇతడు కావాలనే దత్తా బకాయి బిల్లులను ఇతర పెండింగ్ బిల్లులతో కలిపి రిపోర్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే నిందితుడికి అనుకూలంగా అనేక నకిలీ బిల్లులను సృష్టించినట్లు తెలిపారు. మధ్యలో అంకుశ్ మూడు సార్లు వరుసగా రూ.10 లక్షలు, రూ.7 లక్షలు, రూ.20 లక్షలు విలువచేసే చెక్కులను ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ అవి బౌన్స్ అయినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కూడా సిబ్బంది దాచిపెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో హోటల్ ప్రతినిధి పేర్కొన్నారు. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నేరం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై ఇంకా లోతైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 92 - మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 92 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,671 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,987మంది కోలుకోగా 1786 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,898 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,702కి చేరగా,80,21,010మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,878కి చేరింది. అందులో 68,33,834మంది కోలుకున్నారు. 71,938మంది మరణించారు.

# ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ సన్నిహితుల ఇళ్లలో ఇడి సోదాలు

**ముంబై, జూన్ 21:** కొవిడ్ సమయంలో ఫీల్డ్ ఆసుపత్రుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు ముంబైలోని 15 చోట్ల దాడులు నిర్వహించారు. వీటిల్లో ఐఎఎస్ అధికారి సంజయ్ జైస్వాల్ ఇల్లు, శివసేన యుబిటి వర్గం నేత ఆదిత్య ఠాక్రేకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సూరజ్ చవాన్ గృహం కూడా ఉన్నాయి. దీంతోపాటు మరోనేత సంజయ్‌రౌత్ మిత్రుడు సుజిత్ పాట్‌కర్ ఇంట్లో కూడా ఇడి తనిఖీలు చేస్తోంది. కొవిడ్ ఫీల్డ్ ఆసుపత్రి కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈ గాలింపు జరుగుతోంది. గతంలో జైస్వాల్ థానే కమిషనర్‌గా విధులు నిర్వహించారు. దీంతోపాటు కొవిడ్ సమయంలో ముంబై డిప్యూటీ కమిషనర్ పదవిలో కూడా పనిచేశారు. ఈ కేసుకు సంబందించి జనవరిలో బిఎంసి కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్ వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. ఇక సుజిత్ పాట్‌కర్‌పై గతంలోనే ఇడి మనీలాండరింగ్ అభియోగాలను నమోదు చేసింది. హెల్త్‌కేర్ రంగంలో ఎటువంటి అనుభవం లేకపోయినా, కొవిడ్ సమయంలో అతడికే ఫీల్డ్ ఆసుపత్రి కాంట్రాక్టు దక్కింది. దీనిపై గతేడాది బిజెపి నేత కీర్తి సొమయ్య ఆజాద్ మైదాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. దీని ఆధారంగా లైఫ్‌లైన్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, పాట్‌కర్, అతడి ముగ్గురు సన్నిహితులపై కేసులు నమోదు చేశారు. తప్పుడు విధానంలో వీరు ఫీల్డ్ ఆసుపత్రుల కాంట్రాక్టులు దక్కించుకొన్నారన్నవి అభియోగాలు.



# మణిపూర్‌లో దారుణ పరిస్థితులు

## ఆయుధాలు చేపట్టి బంకర్లలో నివసిస్తున్న ప్రజలు

## 45 రోజులుగా మండుతున్న రాష్ట్రం

**ఇంఫాల్, జూన్ 21:** హింసాత్మక ఘటనలతో గత 45 రోజులుగా కంటిమీద కునుకులేకుండా గడుపుతున్న మణిపూర్ ప్రజలు ఇప్పుడు ఆయుధాలు చేతబట్టి బంకర్లలో తలదాచుకుంటున్నారు. జాతుల మధ్య ఘర్షణతో మే 3 నుంచి అట్టుడుకుతున్న రాష్ట్రంలో పరిస్థితులు రోజురోజుకు మరింత దిగజారుతున్నాయి. కుటుంబాలను, ప్రాణాలను, ఊళ్లను కాపాడుకునేందుకు కుకీ, మెయిటీ తెగల ప్రజలు ఇప్పుడు ఆయుధాలతో బంకర్లలో తలదాచుకుంటున్నారు. కాలేజీ కుర్రాళ్లు, ఉద్యోగస్తులు ఇప్పుడు అన్నీ పక్కనపడేసి తమ గ్రామాల రక్షణకు ఆయుధాలు చేపబట్టారు. యువత స్వచ్ఛందంగా ఆయుధాలు చేపట్టగా, పెద్దలు గ్రామాల్లో పహారా కాస్తున్నారు. మహిళలు వారికి వండిపెడుతూ పిల్లలను రక్షించుకుంటున్నారు. జాతుల మధ్య చెలరేగిన ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకు 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా దాదాపు 2వేల ఇళ్లు, దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. 50వేల మంది ప్రాణాలు అరచేత పెట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ఆర్మీ, అస్సోం రైఫిల్స్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసులు, మణిపూర్ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించినప్పటికీ, రాష్ట్రంలో ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు తీవ్రంగా ఉన్న కంగ్‌పోక్సి జిల్లాకు చెందిన 48యేళ్ల మాజీ సైనికోద్యోగి బాబీ సింగ్ తన కుటుంబాన్ని వేరే ప్రాంతానికి పంపించేసి ఆయన మాత్రం తుపాకులు కాల్చడంలో యువతకు శిక్షణ ఇస్తున్నారు. 21యేళ్ల కాలేజీ కుర్రాడు గ్రామాన్ని రక్షించుకునే పనిలో పడ్డాడు. ఇలాంటి పరిస్థితి ఒకటి వస్తుందని తానెప్పుడూ ఊహించలేదని వాపోయాడు. ఇంచుమించు ఇలాంటి పరిస్థితులే కుకీ గ్రామాల్లోనూ ఉన్నాయి. హోవోపు గుయెటి అనే ప్రైవేట్ ఉపాధ్యాయుడు తుపాకి, పేలుడు పదార్థాలు ధరించి తిరుగుతున్నాడు. ఇప్పుడు తనకు ఏడుపు తప్ప మరేమీ మిగలలేదని కన్నీరుపెట్టుకున్నాడు. మణిపూర్‌లో ఏ గ్రామంలో చూసినా ఇప్పుడు ఇలాంటివి సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి.





# నాలుగు రోజులు కూడా నిలవని సఖ్యత

## జిన్‌పింగ్‌ను నియంతతో పోల్చిన బైడెన్

**వాషింగ్టన్, జూన్ 21:** అమెరికా-చైనా మధ్య ఆదివారం కుదిరిన సఖ్యత రోజుల్లోనే మాయమైపోయింది. ఇరు దేశాల నేతలు పరస్పరం నిందించుకొంటున్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను నియంతగా అభివర్ణించారు. అంతేకాకుండా ఈ యేడాది మొదట్లో నిఘా బెలూన్‌ను పేల్చివేసిన సమయంలో ఆయన ఇబ్బందిపడ్డాడని బైడెన్ వెల్లడించారు. చైనాతో సంబంధాలను కుదుట పర్చేందుకు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ బీజింగ్‌లో పర్యటించిన రోజుల్లోనే ఈ వ్యాఖ్యలు రావడం విశేషం. 'ఈ యేడాది రెండు కార్ల సైజులోని నిఘా పరికరాలతో ఉన్న బెలూన్‌ను పేల్చి వేయించాను. ఆ సమయంలో ఆయన ఇబ్బందిపడ్డారు. బెలూన్ వెళ్లాల్సి చోటుకు వెళ్లలేదు. దాని తప్పింది. అది అక్కడ ఉందని ఆయనకు తెలియదు. ఏం జరుగుతుందో వారు తెలుసుకోలేని స్థితిలో ఉంటే, ఇలాంటివి నియంతలకు పెద్ద ఇబ్బందికర పరిస్థితిగా మారతాయి' అని బైడెన్ కాలిఫోర్నియాలో జరిగిన నిధుల సేకరణ కార్యక్రమంలో పేర్కొన్నారు. చైనా ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న పోటీ వివాదంగా మారకుండా చూసుకోవాలని నిర్ణయించారు. ఈ పర్యటనపై బైడెన్ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు సరైన మార్గంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. బ్లింకన్ పర్యటనలో ఇరు దేశాల సంబంధాల మధ్య పురోగతి కనిపించిందన్నారు. కానీ చైనా నుంచి మాత్రం ప్రతికూల ప్రకటన వచ్చింది. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా ఉపయోగించు కోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం ఉపయోగించిన విషయం విదితమే.

# ఒడిశా రైలు ఘటన దర్యాప్తులో కీలక పరిణామం

## పరారీలో ఉన్న ఉద్యోగిని పట్టుకున్న సిబిఐ

**భువనేశ్వర్, జూన్21:** దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఒడిశా రైలు ప్రమాద ఘటన దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పరారీలో ఉన్న సిగ్నల్ జూనియర్ ఇంజనీర్ అమీర్‌ఖాన్‌ను సిబిఐ అధికారులు పట్టుకున్నారు. అనంతరం తదుపరి విచారణను జరుపుతున్నారు. కేసు విచారణలో భాగంగా గతంలో అమీర్‌ఖాన్‌ను ప్రశ్నించిన అధికారులు మరోసారి విచారణ జరిపేందుకు వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉంది. దాంతో ఆ ఇంటిని సీజ్ చేసిన సిబిఐ అధికారులు వేట కొనసాగించి ఎట్టకేలకు అమీర్‌ఖాన్ ఆచూకీ గుర్తించారు. అసలు రైలు ప్రమాదం జరగడానికి కారణాలేంటి. దానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం గతంలోనే అమీర్‌ఖాన్‌ను సిబిఐ ప్రశ్నించింది. అయితే ఆ తర్వాత అమీర్‌ఖాన్‌పై సిబిఐ బృందానికి పలు అనుమానాలు ఉండగా అతని కదలికలపై నిఘా వేసింది. దీంతో మరోసారి ప్రశ్నించేందుకు వెళ్లగా అతను కుటుంబంతో సహా పారిపోయాడని గుర్తించారు. దీంతో సోరో ప్రాంతంలో అన్నపూర్ణ రైసు మిల్లు వద్ద ఉన్న అమీర్‌ఖాన్ అద్దె ఇల్లును సీజ్ చేశారు. అమీర్‌ఖాన్ స్వస్థలం సహా మిగిలిన వ్యక్తిగత వివరాలను సిబిఐ అధికారులు బయటికి వెల్లడించలేదు. అనంతరం సోరో ప్రాంతంలోని తెంటెయ్ ఛక్‌లో ఉన్న బాహనాగా స్టేషన్ మాస్టర్ ఇంటికి సైతం సిబిఐ వెళ్లింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైల్వేస్టేషన్‌లో అమీర్‌ఖాన్ సిగ్నల్ జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. అయితే రూళ్ల రాకపోకల విషయంలో సిగ్నల్ ఇంజనీర్ల పాత్ర కీలకంగా ఉంటుంది. సిగ్నల్స్, ట్రాక్ సర్క్యూట్‌లు, పాయింట్ మెషీన్‌లు, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల రిపేరింగ్, నిర్వహణ వంటి వాటిని ఈ సిగ్నల్ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారు. దీంతో దర్యాప్తులో కీలకంగా భావిస్తున్న సిగ్నల్ ఇంజనీర్‌ను సిబిఐ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలోనే అమీర్‌ఖాన్ పారిపోవడతో ఇప్పటికే అతనిపై సిబిఐ అధికారులకు ఉన్న అనుమానాలు మరింత తీవ్రమయ్యాయి.



# ఉగ్రవాదులకు అండగా చైనా భారత్ మండిపాటు

**న్యూఢిల్లీ, జూన్ 21:** పాకిస్థాన్ కేంద్రంగా విద్రోహ చర్యలకు పాల్పడుతున్న లష్కరే తోయిబా ఉగ్రవాది సాజిద్ మిర్‌ను నిషేధిత వ్యక్తుల జాబితాలో చేర్చకుండా చైనా అడ్డుపుల్ల వేసింది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. చైనాపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అనేక సభ్యదేశాలు మద్దతు ఇచ్చినప్పటికీ, ఈ ప్రతిపాదన విజయవంతం కాకపోతే, గ్లోబల్ కౌంటర్ టెర్ర రిజం ఆర్కి టెక్చర్‌లో నిజంగా ఏదో తప్పు ఉందని నమ్మడానికి మాకు న్యాయమైన కారణా లున్నాయి. అల్పమైన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను నిషేధిత జా బి తా లో క చేర్చలేకపోతే, మనకు ఉగ్రవాదంపై పోరాడే నిజమైన సంకల్పం లేనట్టే అని చైనాపై తీవ్రంగా మండిపడింది. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా ఉగ్ర ముఠాలో సాజిద్ మీరు 2001 నుంచి కీలక సభ్యుడిగా పనిచేస్తున్నాడు. 2006 నుంచి 2011 వరకు ఈ ముఠా విదేశాల్లో జరిపిన దాడులకు మీర్ ఇంఛార్జ్‌గా వ్యవహరించాడు. 2008లో ముంబైలో చోటు చేసుకున్న 26/11 పేలుళ్లలో ఇతడే కీలక సూత్రధారి. అతడిపై అమెరికా 5 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది. కాగా గతంలో సాజిద్ మీర్ చనిపోయినట్లు పాకిస్థాన్ ప్రచారం చేసింది. కానీ పశ్చిమ దేశాలు నమ్మలేదు. అతడి మృతిపై ఆధారాలు చూపించాలంటూ డిమాండ్ చేశాయి. దీంతో వెనక్కి తగ్గిన పాక్, గత యేడాది జూన్‌లో అతడికి 15యేళ్ల జైలు శిక్ష విధించింది. మరోపక్క భారత్ సాజిద్‌ను మోస్ట్‌వాంటెడ్ జాబితాలో చేర్చింది. సాజిద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని కోరుతూ భారత్, అమెరికా సంయుక్తంగా ఓ ప్రతిపాదననూ సిద్ధం చేశాయి. దీనిని ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలికి చెందిన' ఆల్‌ఖైదాపై ఆంక్షల కమిటీ' సమావేశంలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించగా చైనా అడ్డుకుంది.






# ఇంజనీర్‌పై చేయి చేసుకున్న మహిళా ఎమ్మెల్యే

**ముంబయి, జూన్21:** మహారాష్ట్రలో ఓ మహిళా ఎమ్మెల్యే అందరి ముందు ఓ ఇంజినీరును దూషించడమే కాకుండా చెంప ఛెళ్లుమ నిపిం చారు. ఇందుకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. థానే జిల్లా మీరా భయందర్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఆక్రమణనలు అధికారులు నేలమట్టం చేశారు. వీటి కూల్చివేతతో వర్షంలో చిన్నారులు, వృద్ధులు రోడ్డున పడ్డారంటూ మీరా భయందర్ ఎమ్మెల్యే గీత భరత్ జైన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మా ణాలను ఎలా కూలుస్తారంటూ ఇద్దరు ఇంజి నీర్లపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న జూనియర్ సివిల్ ఇంజినీర్ శుభమ్ పాటిల్‌పై చేయిచేసుకున్నారు. కాషిమిరా లోని పెంకర్‌పదా ప్రాంతంలోని అక్రమ నిర్మాణా లను శుభమ్ పాటిల్ ఆధ్వర్యంలో కూల్చివేశారు. వర్షం కురుస్తున్నప్పుడే కూల్చివేతలు చేపట్టడంతో ఓ ఆరునెలల చిన్నారి, వృద్ధులు వర్షంలో తడిసి ముద్దయ్యారు. సమాచారం అందుకున్న గీతా జైన్ ఇంజనీర్లు శుభమ్ పాటిల్, సోనీతో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో శుభమ్‌పై చేయి చేసుకున్నారు.

# హోండురస్ మహిళా జైలులో మారణహోమం - 41 మంది కాల్చివేత

**టెగుసిగలప్ప, జూన్21:** హోండురస్ మహిళా జైలులో చెలరేగిన అల్లర్లు 41 మంది ప్రాణాలు తీశాయి. మరెంతోమంది గాయపడ్డారు. 26 మంది మహిళలు అగ్నికి ఆహుతికాగా, మిగతా వారిలో కొందరిని కాల్చి, కత్తితో పొడిచి చంపేశారు. హోండురస్ రాజధాని టెగుసిగలప్పకు 50 కిలోమీటర్ల దూరంలోని టమారా జైలులో ఈ దారుణం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఏడుగురు ఖైదీలకు టెగుసిగల్ప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటివరకు 41 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఫోరెన్సిక్ బృందం తెలిపింది. హింస తర్వాత జైలు నుంచి పలు తుపాకులు, పెద్ద పెద్ద కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హింసాకాండపై హోండురస్ అధ్యక్షుడు సియోమరా కాస్ట్రో విచారం వ్యక్తం చేశారు. జైలులో ఆధిపత్యం కలిగిన మరాస్ వీధి ముఠాల పనేనని అన్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. బారియో 18 ముఠా జైలులోని ఖైదీల సెల్ బ్లాకుల్లోకి చొరబడి కొందరిని కాల్చి చంపింది. మరికొందరిని తగలబెట్టింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి



## తమిళనాడులో నేటినుంచి 500 మద్యంషాపులు బంద్

**చెన్నై,జూన్ 21:** తమిళనాడు రాష్ట్రం మొత్తంగా గురువారం నుంచి 500 రిటైల్ లిక్కర్‌షాపులు మూతపడనున్నాయి. అసెంబ్లీలోచేసిన ప్రకటన మేరకు మొత్తం లిక్కర్‌షాపులను మూసివేయాలని ఉత్తర్వులు జారీచేసినట్లు తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ప్రకటించింది. ఇడి అరెస్టుచేసిన మంత్రి సెంథిల్ బాలాజీ గత ఏప్రిల్‌లోనే అసెంబ్లీలో ఈ ప్రకటన చేసారు. ప్రభుత్వరంగపరిధిలోపనిచేస్తున్న తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈఉత్తర్వులు అమలుకానున్నాయి. తమిళనాడుముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చేసిన ప్రకటన మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు గత ఏప్రిల్ నెల 20వ తేదీనే విడుదలయ్యాయి.

## 30 నుంచి జులై 10 వరకు కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలు

### రోజుకు 3 సెషన్లలో పరీక్షల కొనసాగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సంప్రదాయక డిగ్రీ,పీజీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 పరీక్షలను ఈ నెల 30 నుంచి ప్రారంభించనున్నారు. జులై 10 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ 3 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు మరో సెషన్.. సాయంత్రం 4.30 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మూడో సెషన్‌ను నిర్వహించనున్నారు. మొత్తం 56 సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం పీజీ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఉస్మానియా,కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ మహిళా, శాతవాహన, పాలమూరు, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. మే 12నుంచి జూన్ 20 దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే.



బుధవారం చేగూరు కన్హా శాంతివనంలో జరిగిన యోగాలో పాల్గొన్న కేంద్ర మంత్రులు వీరేంద్ర కుమార్, సహాయమంత్రి నారాయణ స్వామి

## ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా

### ఏకకాలంలో మూడువేల మంది దివ్యాంగులతో సామూహిక ప్రదర్శన

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్

**నందిగామ జూన్ 21,ప్రభాతవార్త :** ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా అని కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డిజిల్లా నందిగామ మండలం చేగూరు కన్హా శాంతివనంలో బుధవారం దివ్యాంగజన్ సామూహిక యోగ ప్రదర్శనలో భాగంగా కన్హాశాంతి వనంలో 16 రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 3వేల మంది దివ్యాంగులతో ప్రదర్శన చేసి చరిత్ర సృష్టించారు.ఇందులో దేశ వ్యాప్తంగా దృష్టిలోపం,వినికిడి లోపం లోకో మోటర్ల వైకల్యం మేదో మరియు అభివృద్ధి వైకల్యాలు ,ఆటిజం,సెరిబ్రల్ పాల్సీ తలసేమియా వంటి వైకల్యాలున్న వారితో సామూహిక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దివ్యాంగజన్ చేసిన ఈ సామూహిక యోగా ప్రదర్శనలో ఏకకాలంలో దేశవ్యాప్తంగా చేసినట్లు చెప్పారు.ఈ ప్రదర్శన భారతదేశానికి గర్వకారణమన్నారు.యోగా సమాజంలో శాంతి సామరస్యాన్ని బిన్నత్వంలో ఎకత్వానికి దోహదపడుతుందని కేంద్ర సహాయ మంత్రి ఎ.నారాయణ స్వామి అభిప్రాయపడ్డారు.ఒకే చోట పెద్ద ఎత్తున దివ్యాంగులు సామూహిక యోగ ప్రదర్శన చేయడంతో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు,ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు డిపార్ట్‌మెంట్‌లో మూడు రికార్డులను సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది.యోగ దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులకు పత్రాలను అందజేయడంతో పాటు దృష్టి వినికిడి లోపం ,అంగవైకల్యం కల్గిన 200 మందికి సహాయ ఉపకణాలను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడీ డైరెక్టర్ రాంకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సురేష్ రెడ్డి కారును అడ్డుకున్న ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్

### ఆడ కూతురు బాధను పట్టించుకోరా?

### సురేష్ రెడ్డి కాళ్లు పట్టుకున్న శేజల్ సన్నిహితులు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాత వార్త:** ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్ బుధవారం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి కారును అడ్డుకొని తన బాధను వ్యక్తపరిచింది. ఒక ఆడపిల్ల నెలరోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నన్ను లైంగికంగా వేధించాడని, నాకు న్యాయం చేయాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతూన్నరని తెలిపింది. అందరికి న్యాయం చేస్తున్నామనే తెలంగాణ ప్రభుత్వం నా గోడు మాత్రం వినిపించడం లేదని ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని, ఒక ఆడ కూతురుకు న్యాయం చేయలేకపోతుందని తన ఆవేదనను తెలిపింది. ఇది వరకే జాతీయ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేశానని, పోలీసుల దగ్గరికి వెళితే పట్టించుకోవడం లేదని నాకు న్యాయం ఎవరు చేస్తారని శేజల్ ఎంపీనా ప్రశ్నించింది. ఆమె సన్నిహితులు మాట్లాడుతూ ఇప్పటికే రెండు మూడుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆమెను కాపాడుకోవడం చాలా కష్టంగా ఉందని న్యాయంచేయాల్సింది పోయి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు తెలుసుకున్న ఎంపీ సురేష్ రెడ్డి అధికారులతో మాట్లాడుతానని మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## పిసిసి అధికార ప్రతినిధులు, మీడియా కో ఆర్డినేటర్లను నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** టిపిసిసి అధికార ప్రతినిధులు, టిపిసిసి మీడియా కో ఆర్డినేటర్‌లను ఆ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధికార ప్రతినిధులుగా కత్తివెంకట స్వామి, సత్యం, మహేష్ కొనగాల, హర్షవర్ధన్‌రెడ్డి, నిజాముద్దిన్, స్రవంతిరెడ్డి, భవానిరెడ్డి, బౌరి సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, దామోదర్ ఆవెలి, జ్ఞానసుందర్, రాజశేఖరరెడ్డి, బండి సుధాకర్‌గౌడ్, సామ రాంమోహన్‌రెడ్డి, కత్తి కార్తీకగౌడ్, సంధ్యరెడ్డి, బాలకృష్ణ, యోగేష్‌రెడ్డి, వెంకట రామన, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, లింగంయాద్ రవిచంద్ర, దయాకర్, కృష్ణతేజ, జహీర్, వెంకట రత్నం, ఆచారి, ఉదయ్ చంద్ర, వెంకటనాయక్‌లను నియమించారు. మీడియా కో ఆర్డినేటర్‌లుగా వచన్ కుమార్, శ్రీకాంత్‌యాదవ్‌లను నియమించారు.

## బొడ్రాయి మీద ప్రమాణం చేయి..గ్రామ దేవత మీద ఒట్టు వేయి


### మంత్రి కెటిఆర్‌కు సవాల్ విసిరిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో డబ్బు, మద్యం పంచబోమని బొడ్రాయి మీద ప్రమాణం చేయి, నీ పాలన మీద నమ్మకమే ఉంటే పోలీసుల సాయం తీసుకోనని గ్రామ దేవతల మీద ఒట్టు వేయి అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. తెలంగాణ సొమ్ముతో సొంత ఖజానా నింపుకుని దేశ రాజకీయాలనే కొనేంత కాజేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకోవడం లేదట, ఓటర్లకు డబ్బు, మద్యం పంచట్లేదట, చిన్నదొర చెప్పిన ఈ దశాబ్దపు పెద్ద జోక్ అన్నారు.ముందుగానే ప్రశ్నించే గొంతులను హౌజ్ అరెస్టులు చేయించేటోడు, అడ్డంపొడుగు మాటలు చెప్పే పిచ్చోళ్లు కాదు తెలంగాణ ప్రజలు, అన్నం పెట్టే రైతులకు బేడీలు వేసి, చంటి బిడ్డలు తల్లులు అని చూడకుండా, జైళ్లకు పంపిన హింసాత్మక పాలన మీద అన్నారు. పోలీసు వ్యవస్థను మీ బానిస వ్యవస్థగా మార్చారు.

## ఉష్ణోగ్రతలపై ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశాం

### కేంద్ర మంత్రి విడియో కాన్ఫరెన్స్‌లో హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ముందస్తు అప్రమత్తమై ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఏడు రాష్ట్రాల ఆరోగ్య శాఖమంత్రులు, వివిధ నిర్వహణ అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. రాష్ట్రంలో మార్చి మొదటి వారంలోనే సమీక్ష నిర్వహించామని.. జిల్లాకు ఇద్దరు చొప్పున వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారి ద్వారా సబ్ సెంటర్, పీహెచ్‌సీ సహా అన్ని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందికి జిల్లాస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పబ్లిక్‌హెల్త్ రెస్పాన్స్, హాస్పిటల్ రెస్పాన్స్ వ్యవస్థలను సంసిద్ధం చేసినట్టు చెప్పారు. తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగామన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, పీహెచ్‌సీ, యూహెచ్‌సీ సహా అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతోపాటు.. అన్ని చర్యలను తీసుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ సకాలంలో అప్రమత్తం చేయడం వల్ల అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత వేగవంతం అవుతుందన్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి రాష్ట్ర ప్రజలకు సూచించారు.



బుధవారం కేంద్రమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న హరీష్ రావు

## నూతనంగా 300 అమ్మఒడి వాహనాలు

### కొత్తగా మరో 204 అంబులెన్సులు

### 108, 102 పార్థివ దేహాల వాహనాలపై సమీక్షించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించేందుకు అధిక బడ్జెట్‌ను కేటాయించినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించే 108, 102, అమ్మఒడి వాహనాలు, పార్థీవ వాహనాల పని తీరు, నిర్దేశించిన సమయంలో అందించాల్సిన సేవలపై మంత్రి హరీష్ రావు సమీక్షించారు. కొత్తగా 300 అమ్మ ఒడి వాహానాలను కొనుగోలు చేసి వాటిని జులై మొదటి వారంలోగా ఉపయోగం లోనికి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 102 వాహనాల పనితీరు ప్రశంసిస్తానని మంత్రి తెలిపారు. అలాగే కాలం చెల్లిన 108 వాహానాల స్థానంలో కొత్తగా కొనుగోలు చేస్తున్న 204 అంబులెన్స్‌ల కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రస్తుత, పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లు పేషంట్లకు మెరుగైన సేవలు అందించడంతోపాటు పేషంట్‌ని త్వరగా ఆసుపత్రికి చేర్చి వైద్యం అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభు త్వ ఆసుపత్రుల్లో మరణించిన వారి పార్థీవ దేహాల తరలింపు కోసం ఉపయో గిస్తున్న పార్థీవ వాహానాలు 34 అదనంగా మంజూరు చేసుకొని వాటి సేకరణ, బ్రాండింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకొని అవి కూడా జులై చివరి నాటికి వాడకంలోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు

### జిల్లాలో 183 పాఠశాలలను మన ఊరు మన బడి ద్వారా ఆధునీకరించాం

### వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



బుధవారం చిన్నమందడిలో మన ఊరు మన బడి పథకంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి,జూన్21,ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలపాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మన ఊరు మన బడి కార్యక్రమంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను సౌకర్యాలను అందిం చేందుకు రాష్ట్రంలో 7వేలకు పైగా పాఠశాలలను మన ఊరు మన బడి పథకంలో మొదటి విడతలో ఎంపిక చేయడం జరిగిందని వనపర్తి జిల్లాలో 183 పాఠశా లలను మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దమందడి మండలం బుగ్గపల్లి తండా, అనకాయపల్లి తండా, దొడగుంటపల్లి, చిన్నమందడి, ముందరితండా, చికిరి చెట్టుతండా, వీరాయిపల్లి, స్కూల్ తండా , వెల్టూరు గ్రామాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించిన పాఠశాల భవనాలను ఆరోగ్య ఉప కేంద్రాలను , అంగ న్వాడీ, వంట గదులను , గ్రామ పంచాయతీ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మంత్రి నిరం జన్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పలు వేసి సమాధానాలు రాబట్టారు. 9 ఏళ్ల తెలంగాణలో అన్ని విజయాలే అని ఒకనాడు కరెంటు లేదు కానీ నేడు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంచీనీళ్లు, పంటలు అమ్ముకునేం దుకు రహదారులు లేక ఇబ్బందులకు గురయ్యేవారని , నేడు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య లేకుండా సమస్యలను పరిష్కరిస్తు న్నామని ఆయన అన్నారు. గతంలో వైద్యానికి నోచుకోలేని ప్రజలు నేడు జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు 600 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రూ.25 లక్షలతో నిర్మించిన చిన్నమందడి పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి,జిల్లా గొర్రెలపెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దివస్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యం అనే అంశంపై స్వామి బోధమయానంద ప్రసంగించారు. వ్యక్తి తనను తాను ఎలా నిర్బంధిం చుకుంటున్నాడో, దాని నుంచి ఎలా బయట ప డాలను దానిని తెలియచేయడమే ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యమని ఆయన తెలిపారు. ప్రపంచానికి యోగా పరిచయం చేసింది మనదేశమేనని ఆయన అన్నారు. యోగా వ ల్ల అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, మన ఆరోగ్యం చక్కగా వుంటుందని ఆయన తెలిపారు. యోగా అనేది ధ్యానం మాత్రమే కాదని, ఆత్మశుద్ధి కూడా వుండా లని అన్నారు. దీనివల్ల మానసికంగా శారీరకంగా మనం మరిం బలోపేతం అవుతామని స్వామి తెలిపారు. ప్రస్తుత సమాజంలో మతం అనే దాని అర్థాన్ని ఆందోళనక రంగా మార్చారని, ఆంగ్లంలో దీనికి అపార్థం కలిగేలా అర్థం వస్తోందని ఆయన ఆవేదన చెందారు. మతం అంటే భారతీయ భాషల్లో తత్వం, ధర్మం అనే అర్థమని స్వామి వివరించారు. అయితే ప్రతీ మతంలోనే వ్యత్యాసాలున్నాయని, వీటిలో ట్రూత్ అనేది తత్వమని ఆయన విపులీకరించారు. అధికారులు విధి నిర్వహణలో నిత్యం విధి నిర్వహణో ఎంతో ఒత్తిడితో వున్నా రోజుకు కనీసం అరగంట అయినా ఆధ్యాత్మికంతో గడపాలని ఆయన సూచించారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో దూసుకు పోతుందంటే అందుకు పక్కా ప్రణాళికలతో వ్యవహరించడమే కారణమని తెలిపారు. తెలంగాణ తొమ్మిదేళ్ల అభివృద్ధిలో పోలీసుల పాత్ర కూడా వుందని ఆయన తెలిపారు. మనదేశ సంస్కృతి మనకు గుర్తింపు తెచ్చిందని, ఈ పరంపరను కొనసాగించడంలో రామకృష్ణ మఠం లాంటి సంస్థ లు చేస్తున్న కృషిని డిజిపి ఈ సందర్భంగా కొనియాడారు.



తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ సందర్భంగా డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజ రైన రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానందకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన డిజిపి అంజనీ కుమార్

ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరెక్టర్ సందీప్ శాండిల్యా, పోలీసు సంక్షేమ విభా గం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ పురస్కరించుకుని కొత్వాల్ ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన జరగనున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం నాడు పోలీసు సహా ఇత ర విభాగాల అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగకు అన్ని సర్కారీ విభాగాల అధికారులు పక్కాగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా జంతు వధశాలలు నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఆరోగ్యం తో వున్న జంతువులనే వధించాలని, అనారోగ్యంతో వున్న వాటిని చంప రాదని ఆయన కోరారు. జంట నగరాలు, శివార్లలో 24 గంటల పాటు చెక్ పోస్టులు సవ్యం గా పనిచేయాలని, అక్రమంగా ఎక్కడా పశువులను తరలించకుండా చూడాలని, ఇదే సమయంలో ఎవరూ చట్టాలను అతిక్రమించకుడా చూడాలని ఆయన ఆదేశించారు. ఇలా చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆ యన ఆదేశించారు. ఇదే సమయంలో జంతు వధశాలల్లో శానిటైజేషన్ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన కోరా రు. బక్రీద్ వేళ మసీదుల వద్ద భద్రత పెంచాలని, ఇదే సమయంలో సోషల్ మీడియాపై నిఘా వుంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), జాయింట్ సిపిలు పరిమళ హన్నా నూతన్ (పరిపాలనా విభాగం) శ్రీనివాసులు (సాయుధ బలగం), సైబరాబాద్ జాయింట్ సిపి సత్యనారాయణ, బల్దియా అదనపు కమిషనర్ ప్రియాంకతో పాటు రవాణా, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌విఎస్ దవాఖానలో ఇడి దాడులు

### మెడికల్ కళాశాలలోనూ సోదాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 21, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానతోపాటు మెడికల్ కళాశాలలోనూ ఈడీ సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచే ఈడీ అధికారులు రైడ్ ప్రారంభించారు. ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ, డెంటల్, నర్సింగ్ కళాశాలలోనూ అధికారులు సోదాలు చేశారు. ఈమేరకు ఎంబీబీఎస్ సీట్లు, పీజీ సీట్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఈడీ అధికారులు 13 బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎస్‌వీఎస్ బ్రాంచుల్లో కూడా దాడులు చేపట్టారు. 6 జిల్లాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించగా అందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానలో సోదాలు నిర్వహించి కళాశాల నిధులు, సీట్ల వ్యవహారానికి సంబంధించి అవకతవకలు జరిగాయన్న అనే నేపథ్యంలో ఆరుగురు అధికారులు తనిఖీ చేపట్టినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ఇటీవలే హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఈడీ అధికారులు ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డికి సంబంధించిన ఇండ్లు, ఆఫీసులు, కంపెనీలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు సేకరించగా, రాష్ట్రంలో మళ్లీ బుధవారం ఈడీ సోదాలు నిర్వహించడంతో కలకలం రేగింది.




## స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధన కోసం వారు చేసిన కృషి అజరామరమైనది అని సిఎం అన్నారు. జయశంకర్ ఆకాంక్షించిన మహోజ్వల తెలంగాణను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సమాజం ఆవిష్కరించుకుంటున్నదని, ఇది గర్వించదగ్గ సందర్భంగా సిఎం పేర్కొన్నారు. ఇటువంటి చారిత్రక సందర్భంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉండి వుంటే ఎంతో సంతోషించే వారని, వారు లేకపోవడం బాధాకరమని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ సార్ ఆశాస్ఫూర్తి, తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిలో నిత్యం ప్రతిబింబిస్తూనే ఉంటుందని, తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## సిఎం కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణకు రూ.1,68,647 కోట్ల రూపాయలను మించి రూపాయి ఎక్కువ ఇచ్చినట్లుగా నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి కెటిఆర్ మూడు రోజులు నుంచి ఏం చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి ప్రశ్నించారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా బిజెపి నాయకులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు మీ ముందు ఉంచారన్నారు. మీరు చెప్పిన రూ.1,68,647 కోట్లు కాదు, టాక్స్ డివల్యూషన్ ఫండ్ 1,78 వేల కోట్లు కేవలం ఎనిమిది సంవత్సరాలకన్నారు. అదీ కాకుండా రూ.4,98,531 కోట్లు రూపాయలు అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో తెలంగాణకు ఖర్చుపెట్టిందన్నారు. ఈ విషయాలన్ని రుజువు చేశాం. మరి మంత్రి కెటిఆర్ ఎందుకు రాజీనామా చేయాలేదని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ విషయంలో మంత్రి కెటిఆర్ ఫెయిల్యూర్ అని మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చెప్పారని, మంత్రి రాజీనామా చేయాలేదన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ ఐటి మంత్రి రాజీనామా చేయాలని, మ్యాన్‌హోల్‌లలో పసి ప్రాణాలు పోయినా మున్సిపల్ శాఖ మంత్రిగా ఎందుకు రాజీనామ చేయలేదని ప్రశ్నించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గురువారం జరిగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో అమర వీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్‌లను, వివిధ విభాగాల అధికారులను ప్రభుత్వం సిబ్బందిని సిఎస్ అభినందించారు. ప్రతిగ్రామంలో ఉదయం 11గంటలకు సమావేశమై అమరులకు శ్రద్దాంజలి ఘటించి, మౌనం పాటించాలన్నారు. ఈ సందర్భంగా అమరుల సంస్మరణ తీర్మానం, అదేవిధంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తు, కార్పోరేషన్‌లు, జిల్లా పరిషత్‌లలో నిర్ణీత ఫార్మాట్‌లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను ప్రస్తుతించాలన్నారు.

## జిహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, సిసిపి దేవేందర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో ఎస్ఆర్ నగర్ నారాయణ విద్యార్థుల అపూర్వ ప్రతిభ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** దేశంలోని పేరుగాంచిన ఐటీ కాలేజీల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్ఆర్ నగర్ జోన్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో అదరగొట్టారు. వివిధ కేటగిరీల్లో ఏ సాయిశ్రీశాంత్ 54వ ర్యాంక్, పప్పుల యశ్వంత్ 278వ ర్యాంక్, న్యూ సంజయ్ నాయక్ 565వ ర్యాంక్, మహమ్మద్ అబ్దుల్ ముఖీత్ 591వ ర్యాంక్, చందలూరి సాయి సాత్విక్ 668వ ర్యాంక్, ఆర్ దేవేందర్ 695వ ర్యాంక్, రఖీబ్ అన్సారీ 1043వ ర్యాంక్, కెమంద అబీష్ 1265వ ర్యాంక్, జాదవ్ కుమార్ రాజ్‌వంశీ ఠాకూర్ 1666వ ర్యాంక్ సాధించారు. అలాగే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సాయి శశాంక్ గుటూరి 1140వ ర్యాంక్, పి సోలోమన్ రత్నేష్ 2293వ ర్యాంక్, హర్షల్ ఆనంద్ షా 2535వ ర్యాంక్, సాయి కౌశిక్ సాధు 3832, కె తక్షిల్ రెడ్డి 4147వ ర్యాంక్ సాధించారు. అలాగే అన్ని కేటగిరీల్లో 3000 లోపు 14 ర్యాంకులు, 5000 లోపు 23ర్యాంకులు, 10వేల లోపు 31 ర్యాంకులు సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంకా నారాయణ విద్యా సంస్తల డీన్లు జి శ్రీనివాసరెడ్డి,వెంకటపతిరాజు,ఏజీఎం బాలాజీకుమార్,శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు మొక్కుబడిగా నిధులు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** హిందుగాళ్లు, బొందు గాళ్లు అంటూ నానా దుర్భాషలాడిన సిఎం కెసిఆర్ యాదాద్రి ఆలయాన్ని పెట్టుబడి పేరుతో అభివృద్ధి చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. వేములవాడ, అలంపూర్ జోగుళాంబ, ధర్మపురి, కొండగట్టు, బాసర, కొమ్మురవెల్లి, భద్రాద్రి ఆలయాలకు మొక్కుబడిగా నిధులు కేటాయించారని బండి సంజయ్ అన్నారు. ట్విట్టర్ వేదిక స్పందించిన ఆయన కోట్లకు కోట్లు ఇస్తాననే మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని పక్కన పెడుతూ ఈ ధర్మాన్ని తిట్టేవారిని తలపైకెత్తుకుంటావని విమర్శించారు. ఆత్మసాక్షిగా కూడా అబద్ధాలే చెప్పే నీకు ఆధ్యాత్మికత ఎక్కడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇక గొర్రెల పంపిణీ వేగవంతం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం అమలు చేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయనుంది. ఈ నెల 9వ తేదీన ప్రారంభించిన గొర్రెల పంపిణీ రెండో విడత కార్యక్రమం ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం, ఎండ తీవ్రత, వడగాల్పులు వంటి ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఈ పంపిణీ కార్యక్రమం వెనుకబడి పోయింది. ఈ నెల 9వ తేదీన తెలంగాణలోని 99 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 2,528 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. మరో రెండు మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాకతో ఉష్ణోగ్రతలు తగ్గనున్నందున రానున్న వారం పది రోజుల్లో గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. రెండో విడతలో గుర్తించిన 3 లక్షల 38 వేల మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయా జిల్లాలలోని లబ్దిదారులకు పక్క రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేసి పంపిణీ చేయనుంది.

# గూడ అంజయ్య పాటలు ప్రజల్లో రగిలించిన స్ఫూర్తి గొప్పది: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు గూడ అంజయ్య గేయాలు,సాహిత్యం ప్రతీకలుగా నిలిచాయని, తెలంగాణ గోసను తనదైన యాసలో కైకట్టిన గూడ అంజయ్య పాటలు ప్రజల్లో రగిలించిన స్ఫూర్తి గొప్పదని సిఎం అన్నారు. గూడ అంజయ్య వర్ధంతి సందర్భంగా సిఎం కెసిఆర్ వారి సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పాటల ద్వారా వారు చేసిన సాంస్కృతిక భావజ్వాల వ్యాప్తి, ప్రజలను కార్య రంగంలోకి దూకేలా చేసిందని సిఎం అన్నారు. సామాన్యులను సైతం ఆలో చింప చేసే వారి పాటలు ప్రజలను ఆలోచింపచేసే చైతన్యపరిచి, సాంస్కృతికోద్య మానికి ఊపిరిలూదాయని సిఎం తెలిపారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ వైద్య ఆరోగ్యరంగ దుస్థితికి 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనే వారి పాటకు నేటి తొమ్మిదేళ్ల ప్రగతి,సమాధానంగా నిలిచిందన్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహోన్నతంగా తీర్చిదిద్దుతున్న విధానం, అందుకు అనుగుణంగ ఆరంగాన్ని ప్రజలు ఆదరిస్తున్న తీరు నిదర్శనమని అన్నారు. అమ రుల ఆకాంక్షలను ప్రతిఫలిస్తూ, అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధిస్తూ నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిఎం తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిప్రస్థానాన్ని మరింతముందుకు తీసుకుపోతామని సిఎం తెలిపారు.

# జులై 2న పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ తీర్థం?

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఊపందుకున్నారు. వివిధ పార్టీల నుంచి నేతలు కాంగ్రెస్‌లోకి చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నేతలు కూడా పార్టీలో చేరేవారిపై ఫోకస్ పెట్టారు. గత కొంత కాలంగా పార్టీ నుంచి వెళ్లే వారు ఉండగా, తాజాగా పార్టీలోకి వచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. అందులో భాగంగానే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీలోకి రావాలంటూ టిపిసిసి అధ్యక్షులు ఆహ్వానించారు. బుధవారం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి జూపల్లి ఇంటికి వెళ్లి అక్కడ భేటి అనంతరం పొంగులేటి నివాసానికి చేరుకున్నారు. అయితే వారు జూలై 2వ తేదిన ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో చేరనున్నట్లు తెలిపారు. ఈనెల 25వ తేదిన రాహుల్‌గాంధీతో సమావేశం కానున్నారు. మరుసటి రోజు 26లోనే ఢిల్లీ మీడి యాకు వివరాలు వెల్లడిస్తామన్నారు. అయితే ఢిల్లీలో కాదు, హైదరాబాద్‌లో కాదు ఖమ్మంలో బహిరంగ సభలో ఏర్పాటు చేసి చేరుతామన్నారు. బిఆర్ఎస్‌తో ఎదుర్కొ వాలన్న లక్ష్యంతో జూపల్లి, పొంగులేటితో బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో ప్రయత్నించారు. కానీ బిజెపిలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపలేదు. చివ రకు కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపారు.

# సబిత డిశ్చార్జ్ పిటీషన్‌పై సిబిఐ కోర్టులో వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిశ్చార్జ్ పిటీషన్‌పై సిబిఐ కోర్టులో బుధవారంనాడు విచారణ జరిగింది. జగన్ అక్రమాస్తుల కేసు నుంచి తొలగించాలన్న సబిత పిటీషన్‌పై సిబిఐ కోర్టు విచారణ చేపట్టింది. పెన్నా సిమెంట్స్ చార్జ్‌షీట్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిందితురా లిగా ఉన్నారు. కేసు నుంచి సబితా ఇంద్రారెడ్డి పేరును తొలగించవద్దని సిబిఐ వాదించింది. నిబంధనలకు విరుద్ధంగా పెన్నాకు గనుల కేటాయింపులో సబిత ప్రమేయం ఉందని సిబిఐ పేర్కొంది. గనుల శాఖ మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిబిఐ కోర్టుకు తెలిపింది. సబితా ఇంద్రారెడ్డి ప్రమేయంపై ఆధారాలు ఉన్నాయని సిబిఐ వాదనలు వినిపించింది. చార్జిషీట్ నుంచి తన పేరును తొలగించాలని సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థించారు. సబితా ఇంద్రారెడ్డి డిశ్చార్జి పిటీషన్‌పై విచారణ ఈనెల 28కి వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసులో ఐఎఎస్ శ్రీలక్ష్మి డిశ్చార్జ్ పిటీషన్‌పై కోర్టు విచారణ జరపగా,పెన్నా సిమెంట్స్ చార్జ్‌షీట్‌నుంచి తన పేరు తొలగించాలని శ్రీలక్ష్మి కోరారు. శ్రీలక్ష్మి పిటీషన్‌పై విచారణ ఈనెల 28కి వాయిదా వేసినట్లు కోర్టు తెలిపింది.

# 9 మెడికల్ కాలేజీల్లో ఇడి సోదాలు

≫ నిర్వహిస్తుంది. మేనేజ్‌మెంట్ కోటాలో మూడు విభాగాలు ఉన్నాయి. మేనేజ్‌మెంట్ కోటా 1,2,3. మేనేజ్‌మెంట్ కోటా 1 ఫీజు రూ.23 నుంచి రూ.24లక్షలు ఉండగా, ఎన్ఆర్ఐ కోసం నిర్వహించే మేనేజ్‌మెంట్ కోటా 2 ఫీజు దానికి మూడింతలు ఉంటుంది. ఈ రెండు అయిపోయిన తర్వాత మేనేజ్‌మెంట్ కోటా 3లో మిగిలిపోయిన సీట్లు లేదా క్యాన్సిల్ చేసుకున్న సీట్లను కాలేజీలు వారికి ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముకోవచ్చు. ఇదే క్రమంలో నీట్‌లో మంచి ర్యాంక్ వచ్చిన వారు మేనేజ్‌మెంట్ కోటా 1లో సీటును ఎంచుకుని అడ్మిషన్ ఒక రోజు ముందు దానిని క్యాన్సిల్ చేసుకుంటున్నారు. తద్వారా ఆ సీట్ మేనేజ్‌మెంట్ కోటా 3లోకి వెళుతుంది. ఈ సీట్లను పలు కాలేజీలు కోట్ల రూపాయలకు విక్రయిస్తున్నారని కాళోజీ యూనివర్సిటీ గుర్తించింది. సీట్లను బ్లాక్ చేసిన వారిపై లీగల్ యాక్షన్ తీసుకుంటామని విద్యార్థులకు మెయిల్ పెట్టగా, కొందరు తాము అసలు అప్లయి కూడా చేయలేదని తెలిపారు. దీంతో కొన్ని కాలేజీలు,దళారులు వారి సర్టిఫికెట్లు సైతం పెట్టుకుని సీట్లను బ్లాక్ చేసి అధిక ధరకు పీజీ మెడికల్ సీట్లు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని గతేడాది వరంగల్ మట్టెవాడ పోలీసులకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఫిర్యాదు చేశారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసి పలు ఆధారాలను సేకరించింది. రాష్ట్రంలోని 9 ప్రైవేట్ మెడికల్ కాలేజీల సీట్ల భర్తీకి సంబంధించిన వివరాలను సేకరించింది. ఇందులో భాగంగా హైదరాబాద్, నార్సింగ్ పల్లిలోని కామినేని మెడికల్ కాలేజీ, మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్,కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీ, చల్మెడ ఆనందరావు కాలేజీ, సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, మేడ్చల్‌లోని మెడిసిటీ, డెక్కన్ మెడికల్ కాలేజీ, హైదరాబాద్,ఖమ్మంలో ఉన్న మమత మెడికల్ కాలేజీలు సహా ఆయా కాలేజీలు,కార్పొరేట్ కార్యాలయాలు,ఎండీల ఇళ్లతో కలిపి మొత్తం 16 చోట్ల ఏకకాలంలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఉదయం హైదరాబాద్‌లో కార్యాలయం నుంచి సీఆర్‌పీఎఫ్ బలగాలతో కూడిన బృందాలుగా విడిపోయిన ఈడీ అధికారులు సోదాలు సాయంత్రం వరకు కొనసాగించారు. కాలేజీల రికార్డులు పరిశీలించారు. కౌన్సిలింగ్ జరిగిన తేదీలు, సీట్లు క్యాన్సిల్ చేసుకున్న తేదీలను పరిశీలించారు. కాలేజీల బ్యాంకు ఖాతాలు ఈడీ పరిశీలించింది. అనుమానాస్పద లావాదేవీలపై ఆరా తీసింది.బ్యాంక్ స్టేట్‌మెంట్లను పరిశీలించింది. సోదాల్లో అక్రమాలు జరిగాయని తేలితే... నోటీసులు ఇచ్చి బషీర్‌బాగ్ కార్యాలయంలో విచారించే అవకాశం ఉంది. సీట్లను అక్రమంగా బ్లాక్ చేసి సొమ్ము చేసుకున్నారని తేలితే వాటి ద్వారా కొనుగోలు చేసిన ఆస్తులను సైతం ఈడీ జప్తు చేస్తుంది. ఈ మేరకు ఈడీ అధికారులు ప్రకటన కూడా విడుదల చేయవచ్చునని తెలుస్తోంది.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అస్వస్థతకు గురైన భట్టి విక్రమార్క

**కేతేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:** పీపుల్స్ మార్చ్ ప్రజా సమస్యల మీద సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గంలో జరిగింది. కేతేపల్లి నుండి ఉప్పలపాడు కొప్పోలు భీమారం మీదుగా సూర్యాపేట వెళ్లనున్న వడ దెబ్బ కారణంగా విక్రమార్క అస్వస్థతకు గురైనారు. అస్వస్థతకు గురైన సంగతి తెలుసుకొని వారి ధర్మపత్ని కేతేపల్లి శిబిరానికి చేరుకొని సవర చర్యలు చేస్తూ వైద్యులు చేసే ట్రీట్మెంట్ పరివేక్షిస్తున్నారు. మంగళవారం నుండి బుధవారం సాయంత్రం వరకు కేతేపల్లి హెడ్క్వార్టర్‌లో ధర్మపత్ని పర్యవేక్షణలో వైద్యం నడుస్తున్నది సైలెంట్ బాటిల్స్ ఎక్కించడం జరిగినది వడదెబ్బ కారణంగా జ్వరం కూడా వచ్చినది కేతేపల్లి శిబిరంలో వైద్యం జరుగుచున్నది మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి, దామోదర్‌రెడ్డి, మల్లు రవి, పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేమన్ వెంకయ్య, కేతేపల్లి కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, ఎంపిపి శేఖర్, టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ ఎండి యూసుఫ్‌జానీ, రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ దైద రవీందర్ గుణగంటి రాజు, గుండా జలేందర్‌రెడ్డి, మధిర నియోజకవర్గం నుండి మండల నాయకులు జిల్లా నాయకులు ఇంకా తదితరులు పరామర్శించారు.



# వేసవిలో గట్టెక్కిన విద్యుత్

## ముందస్తు అంచనాలను చేరని డిమాండ్

## ఈ నెలలో 223.23 గిగావాట్లతో ఆల్ టైమ్ రికార్డు

## ఏప్రిల్, జూన్ మధ్య గరిష్ట అంచనా 229 గిగావాట్లు

## తుఫాను ప్రభావంతో దేశంలో తగ్గిన విద్యుత్ వాడకం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** వేసవి కాలంలో విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్‌ను అధికమించేందుకు విద్యుత్ సంస్థలు పక్కాగా అమలు చేసిన ప్రణాళికలతో రాష్ట్రాలు గట్టెక్కాయి. డిమాండ్‌కు సరిపడా విద్యుత్‌ను రాష్ట్రాలకు సరఫరా చేయడంలో కేంద్ర విద్యుత్ సంస్థలు ఆశించిన మేర సత్ ఫలితాలను ఇచ్చాయి. ఈ వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా గరిష్ట విద్యుత్ వినియోగం అంచనా కంటే తక్కువ నమోదైంది. దేశంలో ప్రస్తతం కురుస్తున్న అకాల వర్షాలు, బీపర్‌జోయ్ తుపాను అనంతర ప్రభావాల కారణంగా ఈ ఏడాది వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 229 గిగావాట్లను చేరుకునే పరిస్థితి లేదని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాల్లో కురిసిన అకాల వర్షాలు విద్యుత్ డిమాండ్‌ను ప్రభావితం చేశాయి. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనాల ప్రకారం దేశంలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న ఏప్రిల్ నుండి జూన్ నెల మధ్య వరకూ గరిష్ట విద్యుత్ డిమాండ్ 229 గిగావాట్లుగా ఉంటుందని లెక్కకట్టింది. అయితే దీని కన్నా తక్కువగా విద్యుత్ వినియోగం జరిగింది. ఈ వేసవి సీజనులో దేశంలో అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ ఈ నెల 9వ తేదీన 223.23 గిగావాట్లుగా నమోదై ఆల్ టైమ్ రికార్డు సాధించింది. ఆ తర్వాత ఈ నెల 10వ తేదీన 219.30 గిగావాట్లకు, 11వ తేదీన 206.66 గిగావాట్లకు తగ్గింది. 12వ తదీన ఒక రోజు మళ్లీ 218.67 గిగావాట్లకు పెరిగింది. కానీ 13న 215.35 గిగావాట్లకు, 14న 214.58 గిగావాట్లకు పడిపోయింది. గరిష్ట విద్యుత్ డిమాండ్ ఈ నెల 15వ తేదీన 211.96 గిగావాట్లుగా రికార్డయింది. కాగా ఈ వేసవి కాలంలో ఏప్రిల్ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 215.97 గిగావాట్లు కాగా, మే నెలలో 221.34 గిగావాట్లుగా నమోదైనట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో కేవలం 170 మెగావాట్లు, మే నెలలో 23 మెగావాట్ల మేర విద్యుత్‌కు కొరత ఏర్పడింది. సాంకేతిక కారణాల వల్ల ఈ కొరత చాలా తక్కువగా ఉందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనా వేసినట్లుగా విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరగలేని చెబుతున్నాయి. విద్యుత్ వినియోగం మార్చిలో తగ్గినా, ఏప్రిల్ నెలలో దాదాపు ఫ్లాట్‌గా ఉంది. దేశంలో అకాల వర్షాల ప్రభావం కారణంగా మే నెలలో మళ్లీ విద్యుత్ వినియోగం తగ్గింది. గత ఏడాది ఇదే నెలలో 128.47 బిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ వినియోగం ఈ ఏడాది మార్చిలో 126.82 బిలియన్ యూనిట్లకు తగ్గింది. ఇది గత ఏడాది ఏప్రిల్ నెలతో పోలిస్తే గత 132.02 బిలియన్ యూనిట్లు కాగా ఈ సారి 132.15 బిలియన్ యూనిట్ల వద్ద నిలకడగా ఉంది. మే నెలలో గత ఏడాది 135.15 బిలియన్ యూనిట్లు డిమాండ్ ఉండగా, ఈసారి 134.20 బిలియన్ యూనిట్లకు తగ్గింది. అకాల వర్షాలు, తుపాను ప్రభావంతో ఈ గరిష్ట విద్యుత్ డిమాండ్‌లో తగ్గుదల చోటు చేసుకుంది. కాగా జూలై నాటికి నైరుతి రుతుపవనాలు దేశ వ్యాప్తంగా చురుకుగా ఉండి, వర్షాలకు అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ మరింత పడిపోతుందని అంచనా వేసింది.

# సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు

## మహిళల పేరుమీదే గృహలక్ష్మీ ఆర్థిక సాయం

## పథకం మార్గదర్శకాలను జారీ చేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల ఆర్థిక సాయం అందించే గృహలక్ష్మీ పథకం మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రహదారులు,భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వందశాతం రాయితీతో ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. నియోజకవర్గానికి 3వేల చొప్పున లబ్దిదారులకు సాయం అందిస్తారు. స్టేట్ రిజర్వు కోటాలో 43వేలు, మొత్తంగా 4లక్షల మందికి గృహలక్ష్మీ పథకం కింద లబ్ది చేకూరనుంది. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో,జిహెచ్ఎంసీలో కమిషనర్ ఆధ్వర్యంలో గృహలక్ష్మీ అమలు కానుంది. వారే నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు. మహిళల పేరుమీదే గృహలక్ష్మీ ఆర్థిక సాయం అందిస్తారు. ఇందుకోసం లబ్దిదారు మహిళ పేరిట ప్రత్యేక బ్యాంకు ఖాతా ఉంటుంది. జన్‌ధన్ ఖాతాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందుకోసం వినియోగించరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు గదులతో కూడిన ఆర్‌సీసీ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సాయం ప్రభుత్వం ఇవ్వనుంది. ఇంటి బేస్‌మెంట్ లెవల్, రూఫ్ లెవల్, స్లాబు ఇలా మూడు దశల్లో సాయం అందిస్తారు. ఆహారభద్రత కార్డు ఉండి, సొంత స్థలం ఉన్నవారు అర్హులని ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే ఆర్‌సీసీ ఇళ్లు ఉన్న వారికి,59 ఉత్తర్వు కింద లబ్ది పొందిన వారికి అవకాశం లేదని స్పష్టం చేసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్సీలకు 20శాతం,ఎస్టీలకు 10శాతం,బీసీ మైనారిటీలకు 50శాతానికి తగ్గకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపింది. గృహలక్ష్మీ కోసం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం వాటిని పరిశీలించి కలెక్టర్ అర్హులను ఎంపిక చేస్తారు. ఎంపికైన లబ్దిదారుకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆధ్వర్యంలో దశలవారీగా గృహలక్ష్మీ వర్తింపజేస్తారు. ఈ పథకం కింద రూ. 3లక్షల ఆర్థిక సాయాన్ని మూడు దఫాలుగా అబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఆర్థిక సాయం అందించగా మిగిలిన వారిని వెయిటింగ్ లిస్ట్‌లో పెట్టి భవిష్యత్‌లో ఆర్థిక సాయం అందిస్తారు. అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన ఆధారంగా జిల్లా కలెక్టర్,జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమోదంతో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారు. గృహలక్ష్మీ పథకం అమలు కోసం ప్రత్యేక పోర్టల్,మొబైల్ అప్లికేషన్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. ఈ పథకానికి రూ.12వేల కోట్లు ఖర్చవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను సైతం కేటాయించింది. ఈ పథకాన్ని జూలై నుంచి ప్రారంభించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

# శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ?

## టిఆర్ఎస్ అధిష్ఠానం నుంచి అమెకు పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** తెలంగాణ మలిదశ పోరాట తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు బిఆర్ఎస్ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. హైదరాబాద్‌లో 22న నిర్వహించనున్న అమరవీరుల స్మృతివనం ఆవిష్కరణలో పాల్గొనాలని కోరినట్లు సమాచారం. అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో ఆమె హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. శంకరమ్మను హైదరాబాద్‌కు తీసుకువచ్చే బాధ్యతను సిఎం కెసిఆర్ మంత్రి జగదీష్‌రెడ్డికి అప్పగించారు. 2014 ఎన్నికల్లో శంకరమ్మ హుజూరునగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018 ఎన్నికల్లో శంకరమ్మను పక్కకు పెట్టి సైదిరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. దీంతో ఆమె అసంతృప్తిగా ఉన్నారు. తనకు న్యాయం చేయాలంటూ సిఎం కెసిఆర్,కెటిఆర్‌ను పలుమార్లు కోరారు. అయితే శంకమర్మకు బుధవారమే గన్‌మెన్,పిఎ, ప్రభుత్వ వాహనాన్ని కేటా యించడంతో ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వొవచ్చని ప్రచారం జరుగుతోంది. గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉండటంతో శంకరమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటిస్తారన్న ప్రచారం జరుగుతోంది.

# నేడు పటాన్‌చెరుకు సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురు వారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖరరావు పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు రామచంద్రాపురం మండలం కొల్లూరుకు చేరుకుని 124 ఎకరాలలో రూ.1489 కోట్ల నిధులతో నిర్మించిన 15,660 డబుల్ బెడ్ రూం అపార్ట్‌మెంట్లను ప్రారంభిస్తారు. అనం తరం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలోని మేధా రైల్వేకోచ్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు.

# గిన్నెస్ ప్రపంచరికార్డుల్లోకి సూరత్ యోగాడే!

**సూరత్,జూన్ 21:** అంతర్జాతీయ యోగ డే సందర్భంగా సూరత్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమాలు గిన్నెస్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కాయి. దాదాపు లక్షమందికిపైగా ప్రజలు సూరత్‌లో యోగాకార్యక్రమంలో పాల్గొన్నారని గుజరాత్ రాష్ట్ర హోం మంత్రి హర్ష్‌సంఘ్వి తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపేటల్‌కూడా ఈ రాష్ట్రస్థాయి అంతర్జాతీయ యోగాడే కార్యక్రమంలో పాల్గొన్నారు. సూరత్‌లోని దుమాస్ ప్రాంతంలో యోగాడే కార్యక్రమం జరిగింది. మొత్తం 72వేల వేదికలపై రాష్ట్రంలో 1.25 కోట్లమంది ప్రజలు యోగాడే ఈవెంట్‌లోపాల్గొన్నారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రత్యేకించి సూరత్‌లోనిర్వహించిన యోగాడే కొత్త గిన్నెస్ వరల్డ్ రికార్డును సాధించిందని, భారీ సంఖ్యలో ఒకే వేదికపై ప్రజలు యోగాడేలో పాల్గొనడం ఒక రికార్డని సంఘవి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాను ప్రధాని నరేంద్రమోడీ ప్రాచుర్యం తెచ్చిపెట్టారాన్నరు. యోగా, ప్రాణయామం వంటివి ప్రజలను కరోనానుంచి తప్పించాయని అన్నారు. గుజరాత్‌లోసుమారు 1.25 కోట్లమంది ప్రజలు యోగాడే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈసందర్భంగానే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 21 యోగా స్టూడియో లను ప్రారంభిస్తుందని వెల్లడించారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు కోరుతూ హైకోర్టులో మరో పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైద రాబాద్,జూన్21:** గ్రూప్ 1 రద్దు కోరుతూ హైకోర్టులో మరో పిటీషన్ దాఖలైంది. జూన్ 11న నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయాలని ముగ్గురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకుండా,హాల్ టికెట్ నెంబర్,ఫోటో లేకుండానే ఓఎంఆర్ షీట్ ఇచ్చారని ఆ ముగ్గురు పిటీషన్‌లో పేర్కొన్నారు. గ్రూప్ 1 పరీక్ష మళ్లీ నిర్వహించాలని పిటీషన్‌లో కోర్టును అభ్యర్థించారు. పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా 2,33,248 మంది హాజరయ్యారు. హాజరు శాతం 61.37గా నమోదైంది, టీఎస్‌పిఎస్సీలో లీకేజీ వ్యవహారం కారణంగా ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించింది.

# చలనచిత్ర టీవిరంగాల్లో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత తెలుగు చలనచిత్ర పరిశ్రమ, టీవిరంగం అభివృద్ధికి ఎంతో కృషిచేస్తుందన్నారు. చిత్రపరిశ్రమలోని 24 విభాగాలలో వివిధ ప్రాంతాలకు చెందిన లక్షలాదిమంది ఉపాధిని పొందుతున్నారని పేర్కొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివా సయాదవ్ వారికి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని, హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్రమేర్పడి 9ఏళ్లు పూర్తిచేసుకొని పదవ వసంతంలోకి అడుగుపెట్టి మూడువారాలపాటు అన్నిరంగాల్లో వివిధ శాఖలు సాధించిన విజయా లను, రాష్ట్రాభివృద్ధిని మననం చేసుకొని రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తూ దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్రాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రణాళికాబద్ధంగా పాలన సాగిస్తే అభివృద్ధి విజయవంతంగా సాధించవచ్చునని నిరూపించుకున్నామని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. మూడువారాల దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం అంగరంగ వైభవంగా భక్తిపారవశ్యంతో నేత్రపర్వం కావించాయి. ఇందులో భాగంగా పలు శాస్త్రీయ నృత్యాలు, ప్రముఖ నాట్యగురువు ప్రమోద్‌కుమార్‌రెడ్డి బృందంచే తెలంగాణ పుణ్యక్షేత్రాలు నృత్యరూపకం, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖచే ప్రవచనం కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ కుర్మాచలం సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఎండి కె.అశోక్‌రెడ్డి, జెమిని కిరణ్, బసిరెడ్డి, దాము, మాదాల రవి, రాజీవ్ కనకాల, అనిల్, నాగబాల సురేష్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. చివరిగా కళాకారులను ఘనంగా సత్కరించారు.

# గ్రంధాలయం ఒక దేవాలయం: కెటిఆర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో 7 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించ తలపెట్టిన ఈ డిజిటల్ లైబ్రరీకి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, గంగుల కమలాకర్, వినోద్‌కుమార్‌తో కలిసి శిలా ఫలకంని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ పుస్తకంను ఇచ్చి స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ మంత్రి, జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్, పాడి కౌశిక్‌రెఇడ్డి, ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణరావు, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తగా 2,043 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకానికి శ్రీకారం

## -అర్చకులకు ధూప, దీప నైవేద్య నియామక పత్రాలను అందజేసిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి,జగదీష్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యాదాద్రి - భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వ్రత మండపంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 2,043 దేవాలయాలకు దూప దీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. అర్చకులకు ధూప దీప నైవేద్య నియామక పత్రాలను అందజేశారు.





కేంద్ర మంత్రి పురుషోతం రూపాల ను సన్మానిస్తున్న నర్సాపూర్ బిజెపి నాయకులు తదితరులు

# కేంద్ర సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలి

## కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

నర్సాపూర్, జూన్21.ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు చేరు చేయడానికి బిజెపి నేతలు విశేషంగా కృషి చేయాలని కేంద్రమంత్రి పురుశోత్తం రూపాల పేర్కొన్నారు. బుదవారం నర్సాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని ఒక ప్రైవేటు పంక్షన్ హాల్‌లో నిర్వహించిన బిజెపి సంయుక్త మోర్చాలసమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి పురుశోత్తం రూపాల మాట్లాడుతూ తెలంగాణ లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నా ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్,ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేశ్గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్, ఓబిసి మోర్చా జిల్లా అద్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి,కౌన్సిలర్ గోడ రాజెందర్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఎమ్మెల్యే రాజయ్యపై సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై సర్పంచ్ నవ్య మరసారి సంచలన ఆరో పణలు చేశారు. తనవద్ద ఉన్న ఆడియో రికార్డులు ఇవ్వాలని ఆయన అనుచరులతో ఒత్తిడి చేయిస్తున్నారని సర్పంచ్ నవ్య ఆరోపించారు. మరోవైపు నవ్య తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే రాజయ్య ఖండించారు. కాగా, ఎమ్మెల్యే రాజయ్య వర్సెస్ ధర్మసాగర్ మండలం జానకిపురం సర్పంచ్ నవ్య ఎపిసోడ్‌లో ట్విస్ట్ చేసుకుంది. ఎమ్మెల్యే రాజయ్య తన భర్త ప్రవీణ్ తోపాటు మొత్తం ఐదుగురిపై నవ్య బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను డబ్బులు తీసుకోవాలని ఒత్తిడి చేసి బాండ్ పేపర్ రాయించుకోవాలని చూశారని నవ్య ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఐతే నవ్య ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే పోలీస్‌స్టేషన్‌కు ఆమె భర్త ప్రవీణ్‌సైతం వచ్చారు. తాను ఎమ్మెల్యే వద్దనుంచి రూ.7లక్షలు తీసుకున్నది నిజమేనని, ఆ విషయం తన భార్య నవ్యకు తెలియదని ప్రవీణ్ అంగీకరించాడు. ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతూ తన భార్యచేత బలవంతంగా అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని ఒత్తిడి చేశానని విలేకరుల ముందు అంగీకరించారు. ఇప్పటికే అనేక మలుపులు తిరిగిన రాజయ్య, నవ్య ఎపిసోడ్ తాజాగా పోలీస్‌కేసు నమోదు కావడంతో ఈ కేసు ఎటువైపు వెళ్లుతుందోననేది ఉత్కంఠ నెలకొంది.

# పన్నుల వాటా పెంచాల్సిందే

## ఆర్థిక సంఘంపై తెలంగాణ సర్కార్ ఒత్తిడి!

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** కేంద్ర పన్నుల ఆదాయంలో రాష్ట్రాల వాటాను పెంచాలని ఆర్థిక సంఘంపై వత్తిడి తేవాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. పన్నుల వాటా ప్రాతిపదికగా నిధుల కేటాయింపులు ఉండాలనే అంశంపై బలంగా తమ అభిప్రాయాన్ని తెలియచేయాలని భావిస్తున్నట్లు తెలియవచ్చింది. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటాను తగ్గించడాన్ని తీవ్రంగా ఇప్పటికే వ్యతిరేకిస్తోంది. ఇదే సమయంలో కలిసివచ్చే బిజెపీయేతర రాష్ట్రాలతో సమన్వయం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఆంక్షలు, సెస్‌ల పేరుతో మోసం, జీఎస్టీ బకాయిల వంటి వాటితో తెలంగాణను ఆర్థికంగా ఇబ్బందులు సృష్టించడాన్ని ధీటుగా ఎదుర్కొనాలని ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాబడులు, కేంద్ర ఆర్థిక పరమైన అంశాలు, నిధుల కేటాయింపులు తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

# డీఏ విడుదలపై టిఎన్జీవో హర్షం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఉద్యోగులకు 2.73 శాతం కరువు భత్యం (డీఏ)ను గత ఏడాది జనవరి నుండి అమలు చేయాలని తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. వేలాది మంది ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సంబంధించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు.

# చిన్నారుల అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక విభాగం

## చైల్డ్ హోమ్ వ్యవహారంపై హైకోర్టు విచారణ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** చిన్నారుల అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక విభాగం ఉండాలని తెలంగాణ హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. సంక్షేమ గృహాల్లో నెలకొన్న పరిస్థితులపై న్యాయసేవాధికార సంస్థ సమర్పించిన నివేదికపై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. చైల్డ్ హోమ్‌లన్నీ ఎన్జీవోలే నిర్వహిస్తున్నాయని నివేదికలో వెల్లడించింది. ప్రభుత్వం నిర్వహిస్తునన బాలల సంక్షేమ గృహాలు లేవని పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని చైల్డ్ హోమ్‌లలో దయనీయ పరిస్థితులు ఉన్నాయని నివేదికలో స్పష్టం చేసింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ మానవ అక్రమ రవాణా పలు దేశాలలో అతి పెద్ద నేరంగా పరిగణిస్తున్నారని వ్యాఖ్యానించింది. మానవ అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక విభాగం ఉండాలని న్యాయస్థానం సూచించింది. నియంత్రణ, బాధితులను రక్షించడం, పునరావాసం, సమాజంలో అందరితో కలిసేలా చేయడం ఎంతో కీలకమని తెలిపింది.దీనిపై దార్యాప్తు, న్యాయఅధికారుల్లోనూ అవగాహన పెంచాలని సూచించింది.చిన్నారుల అక్రమ రవాణాపై దాఖలైన పిటీషన్లపై విచారణ జరిపి ఉత్తర్వులు ఇస్తామని పేర్కొన్న న్యాయస్థానం విచారణను జూలై 20కు వాయిదా వేసింది.

# ఎల్ఐసిలో యోగా దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఎల్ఐసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. హైదరాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో బుధవారం హర్ ఘర్ అంగన్ యోగా కార్యక్రమం జరిగింది. యోగా గురువు శ్రీకర్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ యోగా ద్వారా ప్రతీ కుటుంబానికి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. రోజువారీ జీవితంలో యోగాను చేర్చాలని సూచించారు. అన్ని వయసుల ఉద్యోగులు, పిల్లలు రోజు వారీ జీవితంలో యోగా విధిగా చేయాలన్నారు. అలాగే ఇందిరా పార్కు వద్ద జరిగిన మరో కార్యక్రమంలో యోగా శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ అధికారులు సతీష్‌బాబు, రవికుమార్, రజీబ్‌బిశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానము కొండగట్టు**
(రాష్ట్ర దేవాదాయ - ధర్మాదాయ శాఖ తెలంగాణ ప్రభుత్వము)
గ్రామము ముత్యంపేట, మండలము మల్యాల, జిల్లా జగిత్యాల : 505 452

ఆర్.సి.నెం. ఎ/88/2023 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 18.06.2023

శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానము కొండగట్టు - ముత్యంపేట నందు ప్రసాదములు ప్యాకింగ్ చేయుటకుగాను బయో కంపోస్టబుల్ బ్యాగ్స్ తేది: 01.07.2023 నుండి 31.03.2024 వరకు సప్లయి చేయుటకు ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. వివరముల కొరకు http://www.eprocurement.gov.in (Or) http://tender.eprocurement.gov.in కి లాగిన్ అవ్వండి. పూర్తి వివరముల కొరకు సంప్రదించవలసిన సెల్ నెం. 9490010887, 9440570032, 9848778154.

సం/-. టి.వెంకటేశ్, కార్యనిర్వహణాధికారి & ఉప కమిషనర్.

DIPR.No.3459-PP/CL/Advt/1/2023-24 తేది: 21.06.2023



తెలంగాణ ప్రభుత్వం
**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, PR డివిజన్ : ఆర్మూర్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన నిట్ నెం: 65 నుండి 68/2023-24, తేది: 20.06.2023

పనుల సంఖ్య (4), పనుల పేరు: నిజామాబాద్ జిల్లా బొల్కొండ మండలం మరియు మక్లూర్, ఆర్మూర్‌లో వివిధ ఆర్చ్‌లు మరియు గేట్, RCC బార్బ్డ్ వైర్ ఫెన్సింగ్ ఏర్పాటుచే మొక్కల సంరక్షణ. మొత్తం ECV: 26.43 లక్షలు. దిగువ సంతకందారునిచే టెండర్లు కోరబడుతున్నవి. టెండర్‌దారుడు, టెండర్ షెడ్యూల్స్ 26.06.2023 మ.03.00 గం. ఆపైన డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: ఆన్‌లైన్‌లో ఒక్కొక్క నిట్ ప్రచురింపబడిన తేదీ నుండి (7) పని దినాలు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద ఆన్‌లైన్‌పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ PR డివిజన్, ఆర్మూర్

DIPR.No.772-DP/CL/Advt/1/2023-24, తేది: 21.06.2023













ఈవెంట్ పిక్స్: ఇంటర్నేషనల్ యోగాడే లో సెలబ్రిటీలు








# 'సలార్' ముచ్చట్లు




పాన్ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రాల్లో ఇక తదుపరి రిలీజ్‌కు సిద్ధమైన చిత్రం సలార్.. ఈ సెన్సేషనల్ ఫ్రాంచైజ్‌ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తు న్నారు. ఈసినిమాపై తాజాగా మరికొన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు బయటకు వచ్చా యి.. ఈచిత్రం యాక్షన్ ఎలి మెంట్స్‌తో ఫిల్ అయి ఉందని తెలిసింది. హాలీవుడ్ సెన్సేషనల్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్ టైప్ ఫీస్ట్‌ను ఈ చిత్రం అందించనుందని టాక్.. ఈ చిత్రం కచ్చితంగా ప్రతి ఒకకరి అంచ నాలు, ఊహలకు అందని విధంగా ఉండబోతోతుందని మేకర్స్ తెలి పారు.. ఈసినిమాను డార్క్ సెంట్రిక్ థీమ్‌లో తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఐమ్యాక్స్ వెర్షన్‌లో మూవీ లవర్స్‌కి నెక్ట్స్‌లెవల్ ట్రీట్‌ను అందిస్తుందని సమాచారం.. పవర్‌ప్యాక్డ్ ఎలిమెంట్స్‌తో సలార్ ఇపుడు రాబోతోందని అంటున్నారు. సెప్టెంబర్‌లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నాని 30వ మూవీ 75శాతం చిత్రీకరణ

ఇటీవల 'దసరా' మూవీతో పెద్ద హిట్ అందుకున్న నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం యువ దర్శకుడు శౌర్యువ్‌తో కలిసి తన కెరీర్ 30వ చిత్రాన్ని చేస్తున్న సంగతి విదితమే.. సీతారామం ఫేం మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెర్స్ బ్యానర్‌పై మోహన్




చెరుకూరి, విజేందర్‌రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. యువ సంగీత దర్శకుడు హేషం అబ్దుల వాహాద్ స్వరాలు సమకూరుస్తు న్నారు.. ఈమూవీ ఇప్పటికే దాదాపుగా 70శాతం వరకు పూర్తి చేసుకుంది.. తదుపరి షెడ్యూల్‌ను కూనూరులో నిర్వహించనున్నారు. ఆగస్టు నాటికి ఈ మూవీ షూట్‌ను పూర్తిచేయనున్నారు. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీని అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి క్రిస్మస్‌కానుకగా డిసెంబర్ 25న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# 'యానిమల్' టీంతో రష్మికమందన్న

బాలీవుడ్ హీరో రణబీర్‌కపూర్ హీరోగా నేషనల్‌క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'.. టిసిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్, సినీ1 స్టూడియోస్ ఈ మూవీని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. పాన్ఇండి యా మూవీగా భారీస్థాయిలో తెర కెక్కుతోంది.. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది..



అనిల్ కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రి, అమృత పూరి, శక్తికపూర్,సురేష్ ఒబె రాయ్, సౌరభ్ సచ్‌దేవా, బిపిన్ కర్కి తదితరులు నటిస్తున్నారు. తాజాగా యానిమల్ మూవీలో తన పార్ట్ షూటింగ్ పూర్తిచేసుకున్న రష్మిక యూనిట్ సభ్యులతో కలిసి సెట్స్‌లో దిగిన ఫటోలు తన సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా పోస్ట్ చేసింది.. యానిమల్ టీంతో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేనిదని పేర్కొంటూ హార్ట్ ఎమోజీ పోస్ట్ చేసింది.. ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.

# సిద్ధు జొన్నలగడ్డ వాయిస్ ఓవర్‌తో బాగ్ సాలే..

శ్రీ సింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం బాగ్‌సాలే.. నేహా సోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రణీత్‌బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈచిత్రంతెరకెక్కింది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ గంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై7న భాగ్‌సాలే విడుదల కానుంది.. ఈసినిమా నుంచి తాజా అప్‌డేట్‌ను యూనిట్ ప్రకటించింది.. 'వరల్డ్ ఆఫ్ భాగ్ సాలే'ను ప్రేక్షకులకు స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పరిచయం చేయబోతున్నారు. ఆయన వాయిస్ ఓవర్‌తో భాగ్‌సాలే చిత్ర నేపథ్యాన్ని వివరించబోతున్నారు. కథలో హీరో ఎందకు ఛేజింగ్ చేస్తున్నాడు.. దానివెనుకున్న కారణాలు సిద్ధు వాయిస్‌లో ఆసక్తికరంగా చెప్పబోతున్నారు.. భాగ్‌సాలే ప్రపంచం ఎలా ఉండ నుంది అనేది జూలై7న థియే టర్లలో చూడాలని యూనిట్ కోరింది.



# సుడిగాలి సుధీర్ 'గ్రేటెస్ట్ ఆల్ ఆఫ్ టైమ్స్'



ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న చిత్రం జి.ఒ.ఎ.టి. 'గోట్'.. దివ్య భారతి నాయకిగా నటిస్తోంది. ఈచిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతా కంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు.. ఇటీవల హైదరాబాద్‌లో ఈచిత్రం తొలిషెడ్యూల్‌ను పూర్తిచేసు కుంది.. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇటీవల విడుదల చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. రీసెంట్‌గా హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్‌ను పూర్తిచశామన్నారు. ఈషెడ్యూల్‌లో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించామన్నారు. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. టెకి ్నకల్‌గా కూడ ఈచిత్రం చాలా ఉన్నతస్థితిలో ఉంటుందన్నారు. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈచిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుందని అన్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీయరెడ్డి ఆసక్తికర కామెంట్స్




పవర్‌స్టార్ పవన్‌కల్యాణ హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'ఓజి'.. ఈ సినిమా నుంచి ఒక్కో అనౌన్స్‌మెంట్ నెక్ట్స్ లెవల్‌కు తీసుకొస్తోంది. స్పెషల్ ఎడిషన్ అయిన నటి శ్రీయరెడ్డి తాజాగా ఒక విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి. ' మొదట ఈసినిమా కత విందా అనేటపుడు రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ ఏమో విని నో చెప్పేద్దాం అనుకున్నా..' కానీ సుజీత చెప్పిన 5 నిముషాల్లో ఒకే చెప్పానని పేర్కొంది.. మొదట ఈ కథ నా రోల్ బాగా ఎగ్జయిట్ చేయ గా, తర్వాత ఈ సినిమా కల్యాణ్‌గారి కోసం ఒకే చేసేశానని ఆమె పేర్కొంది.. ప్రస్తుతం సలార్ మినహా మరో సినిమా ఏదీ కమిట్ అవ్వకూడదనుకున్నానని, కాగా ఓజి కంటెంట్ ఈచిత్రాన్ని ఒప్పుకునేలా చేసిందని తెలిపింది.. అమ్మడు కామెంట్లు ఇపుడు వైరలై కూర్చున్నాయి.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'ఉక్కుసత్యాగ్రహం'



ప్రముఖ నటుడు సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నత్న చిత్రం 'ఉక్కుసత్యాగ్రహం'.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్‌చేసింది.. ఈచిత్రంలో గద్దర్ కీలకపాత్రలో నటిస్తున్నారు.. ఈచిత్రం ద్వారా గాజువాక పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరచియం అవుతోంది.. వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మేఘన, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ నేతలు అయోధ్య రామ్, ఆదినారా యణ, వెంకట్రావు, ప్రసన్నకుమార్, కెఎస్ఎన్‌రావు, పల్నాడు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, హనుమయ్య , అప్పికొండ అప్పారావు , దాదాన్న, సింగ్ తదితరులు నటించారు. హీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ, నాడు స్టీల్ ప్లాంట్ సాధన కోసం పోరా టం, నేడు పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల ఇతివృత్తాంతంతో రూపొందించామన్నారు.. రియాలిటీకి దగ్గరగా యువతరాన్ని ఆలోచింపజేసేవిధంగా ఈచిత్రం ఉంటుందన్నారు. గద్దర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, సత్యారెడ్డి, మజ్జి దేవిశ్రీ అద్భుతమైన పాటలు రాశారు.. శ్రీకోటి సంగీతం హైలెట్‌గా ఉంటుంది. త్వరలో ఆర్కేబీచ్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామన్నారు.

# 'భీమదేవరపల్లి బ్రాంచ్' ఒక మేలుకొలుపు



ప్రజలకు మంచి చేస్తున్నట్టుగా కన్పించే ప్రభుత్వాలు, అవి సంకల్పించిన పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజల జీవితాలను బాగుచేయటానికి బదులు వారి జీవితాలతో చెలగాటమాడుతాయి అనుకున్నదొకటి జరిగింది వేరకొటి అన్నట్టుగా కేంద్రం ప్రారంభించిన ఓ పథకం ఓ గ్రామంలో ఓ పేదవాడి జీవితాన్ని , ఆ కుటుంబాన్ని ఏవిధంగా విపత్తుల పాలు చేసింది.. వారి ప్రశాంతమైన జీవితాలను ఏవిధంగా అల్లకల్లోం చేసిందీ అనే ఇతివృత్తాంతంతో రూపొందించిన చిత్రం భీమ దేవరపల్లి బ్రాంచ్ అని మేకర్స్ తెలిపారు. యువ దర్శకుడు రమేష్ చెప్పాల దర్శకత ్వంలో కీర్తిలత బత్తిన, రాజా నరేంద్ర నిర్మించిన ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పంపూఇణీ చేస్తున్న భీమదేవరపల్లి బ్రాంచి చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతూ, ఉత్కంఠ భరితంగా మలుపులతో ఉంటుందన్నారు. నిర్మాత కీర్తిలత మాట్లాడుతూ, జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని నిర్మించామని తెలిపారు. మా చిత్రం ద్వారా ప్రజలు కాస్తయినా జాగ్రతపడతారని, పథకాల పేరిట ఎదుర్కొంటున్న కొన్ని సమ స్యల సుడిగుండాల్లోచిక్కుకుని జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుకోండా పథకాల పట్ల పరిజ్ఞానం పెంచుకుంటారనే సదుద్ధేశ్యంతోనే ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ప్రముఖ వర్ధమాన నటీ నటులు, నూతన నటులు ఈచిత్రంలో నటించారని, అన్నివర్గాలప్రేక్షకులను ఆలరించే ఉంటుందని అన్నారు.


# 'సామజవరగమన' హోలా రే హోలా.. గీతం

హీరో శ్రీవిష్ణు, సామజవరగమన మూవీతో హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించటానికి సిద్ధంగా ఉన్నారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఎకె ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు.. ఈచిత్రం టీజర్, ప్రమోషనల్ కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది.. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ నటిస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి హోలా రే.. హోలా.. అనే పాటను విడుదల చేశారు.. గోపీసుందర్ ఈ పాటన క్యాచీ బీట్స్‌తో ఆకట్టుకునేలా మెలోడిగా కంపోజ్ చేశారు. శ్రీమణి సాహిత్యం అందించారు.. పాటలో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. ఈచిత్రానికి భాను భోగవరపు కథను అందిం చారు.. నందు సవిరిగాన సంభాషణలు అందిం చారు. దర్శకుడు రామ్ అబ్బరాజు ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది..



# హిట్ దర్శకుడితో మరోసారి వర్క్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ధమాకా.. బెజవాడ ప్రసన్న కుమార్ కథ అందించారు.. ఈ మూవీ బాక్సాఫీసు వద్ద పెద్ద విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం టైగర్ నాగేశ్వరరావు, ఈగిల్‌సినిమాల్లో రవితేజ నటిస్తున్నారు. కాగా మరోవైపు తనతో గతంలో డాన్‌శీను, బలుపు, క్రాక్ సినిమాలు తీసిన గోపీచంద్ మలినేనితో రవితేజ మరో మూవీకి రెడీ అవుతున్నారు. తాజాగా ధమాకా దర్శకుడు త్రినాధరావు నక్కినతో కూడ మరో మూవీ చేయటానికి సిద్ధమైనట్టు తెలిసింది. దిల్ రాజు భారీఎత్తు ఈచిత్రాన్నినిర్మించనున్నారని, ఈ మూవీకి త్రినాధరావు స్వయంగా కథను అందిస్తున్నారని సమాచారం. ఈక్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు త్వరలో అధికారికంగా వెలువడనున్నాయి.



# పాన్ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్'

స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధానపాత్రలో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్' ప్రముఖ నటి మంజువారియర్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. అనఘ హీరోయిన్‌గా నటిస్తోంది. .ఈసినిమా పూజా కార్యక్రమాలు బుధవారం జరి



గాయి. ఈసినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ కొన్ని వారాల క్రితం విడుదలైన అద్భుతమైన స్పందనను అందుకుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికిమను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్‌కుమార్ ఈభారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మిస్టర్ ఎక్స్ యాక్షన్ సన్నివేశాలను భారతదేశం, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తారని తెలిపారు. ఈచిత్రం తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# అనాథ తల్లులకు ఆమె అమ్మ..



**తనకు అమ్మలేని లోటుని పూడ్చుకోవడం కోసం ఎంతోమంది అనాథ తల్లులని చేరదీశారామె! వాళ్లకోసం నగలు కుదువపెట్టారు. అవి చాలక ఆస్తుల్నీ అమ్మేశారు. బంధానికి మించిన అందం లేదని నమ్మి కౌన్సెలింగ్ ద్వారా భార్యాభర్తల మధ్య దూరాలనీ తగ్గిస్తున్నారు. ఆవిడే కొమరగిరి సామ్రాజ్యం..**

తల్లిదండ్రులిచ్చే ఆస్తులు కావాలి కానీ.. వాళ్లకి ఒక ముద్ద అన్నం పెట్టడం భారం అని భావించే వాళ్లెంతో మంది. వయసు మీదపడిన వారిని..సొంత వాళ్లే చీదరించుకోవడం చూస్తున్నాం. అలాంటిది ఏ ఆధారం లేని పెద్దవాళ్లని అక్కున చేర్చుకుని, సొంత పిల్లలకంటే ఎక్కువగా ప్రేమను పంచేవాళ్లని చూస్తే మెచ్చుకోకుండా ఎలా ఉంటాం! తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా మంగపేటకి చెందిన సామ్రాజ్యం ఐదేళ్ల వయసులో తల్లిని కోల్పోయారు. అక్కాచెల్లెళ్లు ఎంతగా ప్రేమని పంచినా తల్లిలేని లోటుని మాత్రం పూడ్చలేకపోయారు. ఏడో తరగతితోనే నా చదువు ఆగిపోయింది. 13 ఏళ్లకే కొమరగిరి కేశవరావుతో పెళ్లయ్యింది. మాకు ఐదుగురు పిల్లలు. మావారికి ఊళ్లోనే దుస్తుల వ్యాపారం. పిల్లలను పెంచుకుంటూనే దూరవిద్యలో పదోతరగతి చదువుకున్నా. ఆయన ప్రోత్సాహంతో పేదలకు తోచిన సాయం చేస్తూ వచ్చా. పిల్లలు పెద్దయ్యాక ఒక ఎన్జీవో ప్రారంభించి పేదలకు సేవ చేస్తానంటే మా వారు వెన్నుతట్టా'రంటారు సామ్రాజ్యం.


**పదెకరాల అమ్మి...** సాయం చేయడానికి పిల్లలు.. పెద్దలు ఏంటి అని భావించిన సామ్రాజ్యం ముందుగా 'మారి' సంస్థతో కలిసి స్థానిక గొత్తికోయ పిల్లలకు చదువు చెప్పారు. ఇందుకు బోరు నర్సాపురంలోని తన ఇంటినే పాఠశాలగా మార్చారు. మంగపేట, ఏటూరు నాగారం మండలాల్లో ఐదు పాఠశాలలు నిర్వహించి దాదాపు 250 మంది చిన్నారులకు ఐదేళ్ల పాటు చదువు చెప్పించారు. ఇప్పుడా పిల్లల్లో ఎంతోమంది ఉద్యోగాలు సాధించారు. 'మా ఇంట్లోనే పాఠశాలతో పాటు వృద్ధాశ్రమాన్నీ ఏర్పాటు చేశా. మొదట్లో ఐదుగురు చేరారు. ఆ తర్వాత మంగపేటలోని మా ఇంటి అవరణలోకి ఈ వృద్ధాశ్రమాన్ని తరలించా. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఇతర ప్రాంతాల వృద్ధులను చేరదీసి సేవలు చేస్తున్నా. ప్రస్తుతం 34 మంది ఉన్నారు. వారికి మూడుపూటలా నేనే స్వయంగా వంట చేసి పెడతాను. కొంత మంది వాళ్ల పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకలు మా ఆశ్రమంలో చేసుకుని.. భోజనాలు పెడతారు. అప్పుడు తప్ప మిగతా రోజుల్లో నేనే వండుతాను. వీళ్లలో కొందరు మధుమేహం, పక్షవాతం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వారికి చికిత్సలు చేయిస్తున్నా. వయోభారం కారణంగా కొంతమంది ఇక్కడే ప్రాణాలు విడిచారు. బంధువులు రాని వాళ్లకు నేనే అంత్యక్రియలు చేస్తా. ఈ నిర్వహణకు నెలకు రూ.లక్ష ఖర్చవుతుంది. ఆ డబ్బుని మావారు, పిల్లలే సర్దుతున్నారు. అయినా కొన్ని సందర్భాల్లో నా నగలు, మాకున్న 10 ఎకరాల పొలం కూడా అమ్మాల్సి వచ్చిందని చెబుతారు సామ్రాజ్యం.



**వాళ్లు విడిపోకూడదని...** ఆశ్రమంతోపాటే మహిళామండలినీ ప్రారంభించారు. సామ్రాజ్యం. భార్యభర్తల మధ్య సఖ్యత లేనప్పుడు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి రాజీ కుదురుస్తారు. ఇంతవరకూ వెయ్యికి పైగా కౌన్సెలింగ్‌లు ఇచ్చారు. పేద జంటలకు పెళ్ళిళ్లు చేస్తారు. 'మాది ఏజెన్సీ ఏరియా కావడంతో చుట్టుపక్కల ఏ ఆపద వచ్చినా మా మహిళా మండలికే వస్తారు. అధికారులు, నాయకులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తా. ఒంట్లో సత్తువ ఉన్నంత వరకు సేవ చేస్తూనే ఉంటాను. ప్రభుత్వ సాయమూ తోడైతే బాగుంటుంది. మరింత మందికి సేవ చేసేలా అన్ని వసతులతో ఆశ్రమాన్ని విస్తరించా లన్నది నా కల అంటున్నారు సామ్రాజ్యం. ❑

# హెయిర్ డై మచ్చలు పోవాలంటే..

సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకుని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించు కోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు



- వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది.
- నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. స
- దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగిస్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బు పోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షియల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.



- అయితే ప్రస్తుతం చర్మానికి అంటినా వెంటనే తొలగిపోయే హెయిర్ డైలు కూడా వస్తున్నాయి. సాధ్యమైనంతవరకు ఇలాంటి వాటిని ఎంచుకోవడం మంచిది. ❑

# పాదాలు మెచ్చే వెండి మేజోళ్లు..









అందెల పెట్టిన మగువ పాదాలు ఎంతందంగా ఉంటాయో కదా! అదే పాదమంతా నింపితే ఇంకెంత అందమో అని ఆలోచించినట్టున్నారీ తరం అమ్మాయిలు. వయ్యారి నడకలకు వెండి జోళ్లు ధరించి అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. అందానికి హుందాతనాన్ని జోడించిన ఈ మేజోళ్ల ఫ్యాషన్‌మీకూ నచ్చిందా? మరెందుకు ఆలస్యం ప్రయత్నించండి మరి.













# ఉమ్మనీరు పెరిగేందుకు ..

గర్భిణుల్లో ఉమ్మనీరు తగ్గితే చాలా ప్రమాదం. శిశువు కదిలేందుకు ఇబ్బంది అవుతుంది. కాబట్టి కొన్ని ఆహార మార్పులతో ఉమ్మనీరుని పెంచొచ్చంటున్నారు వైద్యులు..

- ఉమ్మనీరు స్థాయిలను పెంచాలంటే తగినన్ని నీళ్లు తాగాలి. పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. వీటితో వేగంగా ఉమ్మనీరు అభివృద్ధి చెందుతుంది.
- నీరు అధికంగా ఉండే దోసకాయలు, పాలకూర, బ్రకోలీ, టొమాటో, క్యాలీఫ్లర్, క్యారెట్ వంటివి తినాలి. వీటితో శరీరానికి సరిపడా నీరు సమృద్ధిగా అందుతుంది. పుచ్చకాయ, ద్రాక్ష, దానిమ్మ, స్ట్రాబెర్రీ లాంటి పండ్లల్లో నీరు అధికంగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే సరి.
- కొబ్బరి నీళ్ల రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వికారాన్ని తగ్గించి అజీర్తి సమస్యలను దూరం చేస్తాయి.



ఉమ్మనీరుని వృద్ధి చేయటమే కాకుండా శిశువు ఎదుగుదలకు కూడా ఉపయోగపడుతాయి. అన్నింటికంటే ముందు డాక్టర్లను సంప్రదిస్తే అవసరాన్ని బట్టి తగిన మందులు సూచిస్తారు. ❑

## చెలి చిట్కా

గులాబ్ జామూన్ పాకం మిగిలిఏ అందులో కాసిన బ్రెడ్డు ముక్కలు వేయండి. పాకం వృథా కాదు.. కొత్త వంటకం రెడీ!



# మెంతి పరోటా



**కావలసినవి** :

మెంతికూర– మూడు కట్టలు, సెనగపిండి – అరకప్పు, గోధుమపిండి – ఒక కప్పు, ఇంగువ – చిటికెడు, కారం – అర టీస్పూన్, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు, పచ్చిమిర్చి – రెండు, కొత్తిమీర – ఒక కట్ట, ఉప్పు తగినంత.

**తయారీ** : మెంతికూరను శుభ్రంగా కడిగి కట్ చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపిండి, గోధుమపిండి తీసుకోవాలి. అందులో మెంతి కూర, ఇంగువ, కారం, తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పరోటాలుగా చేసుకుంటూ పెనంపై నెయ్యి వేస్తూ కాల్చాలి. రెండు వైపులా బాగా కాల్చిన తరువాత వేడివేడిగా సర్వ్ చేసుకోవాలి.

# మరణ భయం తగ్గించవచ్చు

**ప్రశ్న:** ఎప్పుడూ, సరదాగా, చలాకీగా ఉండే మా అమ్మ ఆరు నెలల నుంచి మౌనంగా ఉంటోంది. నిరంతరం నలుగురి మధ్య ఉండే ఆమె ఇప్పుడు ఒంటరిగా ఉంటోంది. రోజంతా పడక గదిలోనే గడుపుతున్నది. ఆకలి తగ్గిపోవడం వల్ల అన్నం తినడం తగ్గించి వేసింది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉంటున్నది. కారణం అడిగితే చెప్పదు ఏమీ లేదంటూ దాటవేస్తుంది. నడుము నొప్పివల్ల పడుకునే ఉంటున్నాను అంటుంది. అప్పుడప్పుడు గుండెల్లో దడ, వల్లంతా చమటపట్టడం జరుగుతున్నది. వారంలో రెండుమూడుసార్లు కళ్ళు తిరుగుతున్నాయి. ఆమెకు పదేళ్ళ నుంచి మధుమేహం, రక్తపోటు ఉంది అయితే క్రమబద్ధంగా మందులు వాడుతున్నందున నియంత్రణలో ఉన్నాయి. ఇటీవల డాక్టరు అన్ని పరీక్షలు చేసి శారీరక ఆరోగ్య సమస్యలు ఏవీ లేవని చెప్పారు. ఆమె ఏదోమానసిక సమస్యతో బాధపడుతున్నదని, సైకాలజిస్టుకు చూపమని సలహా ఇచ్చారు. నేను ఆమెను అపురూపంగా చూసుకుంటున్నాను. నా భర్త నాలుగేళ్ళ క్రితం చనిపోయారు. ఉన్న ఒక కూతురు పెళ్ళి చేసుకుని అత్తారింటికివెళ్ళిపోయింది. కాబట్టి ఒంటరిగా ఉన్న నాకు మా అమ్మే తోడుగా ఉంటోంది. మా నాన్న ఏడాది క్రితం మరణించారు. మా తమ్ముడు అమెరికాలో స్థిరపడ్డాడు. కాబట్టి మా అమ్మకు నేను తప్ప ఎవరూ లేరనే చెప్పాలి. నేను మా అమ్మను తల్లిలా కాకుండా దేవతలా చూసుకుంటున్నాను. ఉదయం నిద్రలేచినప్పటినుంచి రాత్రి నిద్రపోయే వరకు ఆమె సేవలో తరిస్తున్నాను. అయినా ఆమెకు మానసిక సమస్య ఏమిటో ఎందుకు వచ్చిందో అర్థం కావడంలేదు. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. మావారు కూడ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించారు. ఇద్దరికీ ఇల్లు ఉన్నాయి. కాబట్టి పెన్షన్, అద్దెలు కలిపి రెండు లక్షలు వస్తాయి. ఇంట్లో పని చేయడానికి పని మనిషి ఉంది. కారు, డ్రైవరు ఉన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రేమగా చూసుకునే నేను ఉన్నాను. అయితే ఆమెలో గూడుకట్టుకున్న సమస్య ఏదో అర్థం కావడం లేదు. నా వయస్సు 52 సంవత్సరాలు మా అమ్మ వయసు 70 ఏళ్లు. ఈ వివరాలను బట్టి ఆమె మానసిక సమస్య ఏమై ఉంటుంది. పరిష్కార మార్గాలు ఏవి అన్న దానిపై అవగాహన కల్పించగలరు.

**- ఒక సోదరి, నెల్లూరు**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు




**జవాబు :** అమ్మా, ఈ బాధ అర్థమయ్యింది. మీరు అందించిన వివరాలను బట్టి ఖచ్చితంగా ఇదీ సమస్య అని చెప్పలేము. వ్యక్తిగతంగా మాట్లాడి, పరిశీలించి, ప్రశ్నలు వేసి, పరీక్షలు చేస్తే తప్ప స్పష్టంగా సమస్య అర్థంకాదు. అయితే వివరాలను పరిశీలించి విశ్లేషిస్తే మీ అమ్మ డిప్రెషన్‌తో బాధపడుతున్నదని, ఏదో ఆందోళనకు గురౌతున్నదని భావించాలి. ఒంటరిగా ఉండటం పరధ్యానం ఆకలిమందగించడం, ఎక్కువగా మాట్లాడక పోవడం లాంటివి డిప్రెషన్ లక్షణాలు. కాగా గుండె దడ, శరీరమంతా చెమట పట్టడం, కళ్ల తిరగడం లాంటివి ఆందోళన (మాంగ్జయిటీ) లక్షణాలు ఒక్కోసారి ఇవి ఎక్కువ కావడాన్ని ప్యానిక్ డిజార్ధర్ అని కూడ అంటాము. ఆమెకు ఎలాంటి ఆర్థిక, కుటుంబ సమస్యలు లేవు. అపురూపంగా చూసుకునే మీరు ఉన్నారు. మధుమేహం, రక్తపోటు నియంత్రణలో ఉన్నాయి. కాబట్టి ఆందోళన చెందడానికి, దిగులు పడటానికి అవకాశం లేదు. మానసిక ఒత్తిడి, డిప్రెషన్ దరి చేరకూడదు. సహజంగా అందరం ఇలాగే ఆలోచిస్తాము. అన్ని సౌకర్యాలు ఉండి, ఆదరించే మనుషులు ఉన్నప్పుడు దిగులు, బాధ ఎందుకని భావిస్తాము. అయితే మనుషులను బాధపెట్టే అంశాలు అనేకం ఉంటాయి. వయస్సును బట్టి, పరిస్థితులనుబట్టి, పరిసరాలను బట్టి, శారీరక లక్షణాలను బట్టి ఆలోచిస్తే సమస్య స్ఫురిస్తుంది. దానికి అనుబంధ అంశాలను అడిగి తెలుసుకుంటే నిర్ధారణ చేయవచ్చు. మీ అమ్మను మరణ భయం వెంటాడు తుండవచ్చు. దీనిని తనటోఫోబియా అంటారు. సహజంగా వృద్ధాప్యంలో అందరి లోను ఏదో ఒక దశలో మరణ భయం ఉంటుంది. యువతలు, మధ్య వయస్సు వారిలోను ఎప్పుడో ఒకప్పుడు ఈ భయం కలిగే ఆస్కారం ఉంటుంది. అయితే వృద్ధాప్యంలో ఎక్కువ మందిలో ఈ సమస్య కనిపిస్తుంటుంది. ఒంటరిగా జీవితం గడుపు తున్నవారిలో, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. సంపద, సౌకర్యాలు ఎన్ని ఉన్నప్పటికి ఒంటరి తనం మానిషికి శాపంలా మారుతుంది. మీ అమ్మకు మీరు తోడు ఉన్నప్పటికి భర్తలేని లోటు బాధిస్తుంటుంది. అలాగే కన్నకొడుకు దూరంగా ఉన్నాడు. వయస్సు మీరడం వల్ల సామాజిక సంబంధాలు కూడ తగ్గిపోతాయి. క్రమంగా గౌరవ మర్యాదలు క్షీణిస్తాయి. అలాగే తన వయస్సు వారు చనిపోవడం లాంటి వార్తాలు మనసునుకలచి వేస్తుంటాయి. ఇవన్నీ వెరసి ఒత్తిడిని పెంచుతాయి. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల భయం ఆందోళన, ఫోబియా, డిప్రెషన్ లాంటివి ఆవహిస్తాయి. కాబట్టి మీ అమ్మ మరణ భయం వల్ల ఆందోళన, డిప్రెషన్‌కు గురైనట్టు భావించవలసి ఉంది. ఆమెను సైకాలజిస్టుకు చూపడం మంచిది. అతను వివరాలు తెలుసుకుని, అవసరాన్ని బట్టి కాన్సెలింగ్ చేస్తారు. సహజంగా ఇలాంటి సమస్యలకు కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి (సిబిటి) చేస్తారు. అలాగే ఉపశమన పద్ధతుల ద్వారా ఒత్తిడిని తగ్గిస్తారు. జీవనశైలిలో తగిన మార్పులు సూచిస్తారు. మరీ ఎక్కువగా ఉంటే సైకియాట్రిస్టును కలిసి మందులు వాడవలసి వస్తుంది. మరణాన్ని తప్పించలేక పోయినా మరణ బయాన్ని తగ్గించవచ్చని గుర్తించండి. ❑

వృద్ధ

# అంతే ప్రాప్తి

ఆధ్యాత్మికం

**ఆ రోజు మార్చి** 10, 1811వ సంవత్సరం ఇంకా భిక్షకు బయలుదేరని సాయి ఉన్నట్టుండి కోపోద్రిక్తులై తన కఫ్నీని పెకెత్తి చూపుతూ ఏం చూడాలి, నేను ఒక ఫకీరును. నా వద్ద ముందర.. వెనుక.. ఉన్నాయి' అన్నారు. అలా ఎందుకన్నారో ఎవరూ గ్రహించలేకపోయారు. సాయి నిద్రించే చావడికి కర్టిస్ సాహెబ్ ( ఆరోజులలో మధ్య భారత కమిషనర్), వారి భార్య శ్రీమతి కర్టిస్, మెక్లీన్ (నెటివ్ అసిస్టెంట్) మొదలైన వారు వచ్చారు. వారు వస్తున్నట్లు ముందుగా సమాచారం లేదు. షిరిడీలో ఏమైనా రాజకీయాలు జరుగుతున్నాయా అని తెలుసుకోవటానికి వచ్చినట్లున్నది వారు అంటారు నీలకంఠరావు. జోగ్లేకర్ ఆ ఆంగ్లేయుల వెంట వచ్చాడు. నీలకంఠరావు కూడా వారితోఉన్నాడు. వారు వచ్చిన సమయానికి బాబా ముఖం కడుగుకుంటున్నారు. ఆ తరువాత మామూలుగా భిక్షకు బయలుదేరాడు. బాబా చావడి ముందుకు రాగానే శ్రీమతి కర్టిస్ చావడి నుండి దిగి వచ్చి బాబాకు గౌరవపూర్వకంగా వారి సాంప్రదాయం ప్రకారం చేతులు జోడించి మీతో మాట్లాడాలి అని అన్నది. అంటే ఆమె సాయి వద్ద తన హోదాను చూపుకోలేదు.



సాయి అర్థ గంట అగు అన్నారు. ఆమె అలానే నిరీక్షించింది. బాబా భిక్షపూర్తిచేసుకుని తిరిగి వెళ్లబోతున్న సమయంలో మరల వచ్చి అడిగింది. ఒక్క గంట ఆగు అని సాయి మరల చెప్పారు. అది సాయి బాబి అల్పాహారం తీసుకునే సమయం. గమనించ వలసిన విషయం ఏమిటే . పై రెండు సందర్భాలలోనూ తనతో మాట్లాడటానికి అధికారులు వచ్చినారని పొంగిపోలేదు. రోజు వారి దిన చర్యను తరువాత పూర్తి చేయవచ్చని వాయిదా వేయలేదు సాయి. కానీ ఆ వచ్చిన వారికి సమయం ఎక్కువ లేదు. అందు వలన వారు సాయిని కలవకుండానే వెళ్లిపోయారు. జోగ్లేకర్ రూ.2/-, మెక్లెన్ రూ.5/-, కర్టిస్ దక్షణగా సాయికి సమర్పింపుమని నీలకంఠరావుకు ఇచ్చారు. సాయి ఆ దక్షిణను మొదట నిరాకరించినా తరువాత తీసుకుని అక్కడున్న ఒక పేద వానికి ఇచ్చారు. షిరిడీలో ఏం లభిస్తుంది. ఎలా లభ్యం చేసుకోవాలో నీలకంఠరావు ఆ కర్టిస్ దంపతుకలు లేఖ ద్వారా (సాయిబాబా అనుమతితో) తెలియచేశారు. నీలకంఠరావును సాయి ఆశీర్వదించాడు. ఏది ఏమైనా షిరిడీ ప్రవేశము, సాయినాథుని దర్శనము శుభప్రదములే!

**- యం.పి.సాయినాథ్**



## ఎమర్జింగ్ ఆసియాకప్ భారత్ మహిళలదే!

**హాంకాంగ్, జూన్ 21:** ఆసియా స్థాయిలో మొట్టమొదటిసారిగాజరిగిన ఎమర్జింగ్ ఉమెన్ ఆసియాకప్‌ను భారత్ ఏ టీమ్ సొంతంచేసుకుంది. హాంకాంగ్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి మరీ భారత్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. పొట్టిఫార్మాట్‌లోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 20 ఓవర్లలో 127/7 స్కోరుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాను 96 పరుగులకే ఆలౌట్‌చేసింది. 19.2ఓవర్లలోనే బంగ్లాను ఔట్‌చేసింది. శ్రేయాంక పాటిల్ 13 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసింది. మన్నత్ కశ్యప్ 20 పరుగులతో మూడు వికెట్లు, కనికా అహూజా 23 పరుగులతో రెండు వికెట్లు తీసి బంగ్లాదేశ్‌పతనాన్ని శాసించారు.

## భారీగా తగ్గించిన టీమిండియా స్పాన్సర్‌షిప్ ధర

### బిసిసిఐ షాకింగ్ నిర్ణయం



**న్యూఢిల్లీ:** టీమిండియా లీడ్‌స్పాన్సర్ హక్కులకోసం బిసిసిఐ టెండర్లు పిలిచింది. ఈనెల 26వ తేదీవరకూ కొనుగోలుచేసే ఛాన్స్ ఇచ్చింది. ఈక్రమంలోనే లీడ్‌స్పాన్సర్ హక్కులకు కనీస ధరను 350 కోట్లకు నిర్ణయించింది. టీమిండియా ఆడిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో స్పాన్సర్‌లేకుండానే భారత జట్టు ఆడింది. గత స్పాన్సర్‌గా ఉన్న బైజూస్ చెల్లించిన దానికంటే ఇది తక్కువ అని తెలుస్తోంది. భారత జట్టు స్వదేశంలో ఆడే ఒక్కోమ్యాచ్‌కూ రూ.5.07 కోట్లు బైజూస్ చెల్లించేది. అదే కనుక ఐసిసి ఎసిసికి సంబంధించిన టోర్నీల్లో అయితే మ్యా చ్‌కు 1.56 కోట్లు చెల్లించేది. కానీ ఈ సారి మాత్రం స్పాన్సర్‌షిప్ హక్కుల కనీసధరను బిసిసిఐ బాగా తగ్గించింది. బిసిసిఐ నిర్ణయాన్ని యాడ్‌మార్కెట్‌నిపుణులు స్వాగతిస్తున్నారు. మార్కెట్‌పరిస్థితులకు అనుగుణంగానే బిసిసిఐ నిర్ణయాలు తీసుకుందని హర్షం ప్రకటించారు. ఇటీవలే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్‌తో బిసిసిఐ ఒప్పందంచేసుకుంది. ఐదేళ్లపాటు ఈఒప్పందం అమలులో ఉంటుంది. ఈ క్రమంలోనే లీడ్‌స్పాన్సర్‌గా కూడా ఎక్కువ కాలం ఉండే సంస్థతోనే ఒప్పందంచేసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. అందుకే ఈ లీజుమొత్తం కనీసధరను భారీగా తగ్గించిందని చెపుతున్నారు.

### యాషెస్ సిరీస్‌లో రెండు జట్లపైనా


# ఐసిసి వేటు!



**ఎడ్జ్‌బాస్టన్:** యాషెస్ తొలిటెస్టులో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా రెండు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌లో

## చెరో రెండుపాయింట్లు కోత, మ్యాచ్‌ఫీజులో 20% జరిమానా

ఓడిన ఇంగ్లండ్‌తోపాటు గెలిచిన ఆసీస్‌కు కూడ ఆఐసిసి షాక్ ఇచ్చింది. స్లోఓవర్‌రేట్‌కారణంగా ఇరుజట్లకు ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఖాతానుంచి రెండుపాయింట్లు కోత విధించింది. ఇరుజట్ల ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 40శాతం కోతవిదించి జరిమానాగా ప్రకటించింది. రెండు జట్లు తమకు కేటాయించిన టైమ్‌లో రెండు ఓవర్ల చొప్పున తక్కువవేసారు. స్లో ఓవర్‌రేట్‌కు వీరికి ఐసిసి షాక్ ఇచ్చింది. ఐసిసి ఎలైట్ ప్యానల్ రిఫరీ ఆండిపైక్రాఫ్ట్ నిర్ణయాన్ని ప్రకటించారు. ఐసిసి ఆంక్షలకు ఇరుజట్ల కెప్టెన్లు అంగీకరించడంతో ఇక వాదనలు ఉండవు. ఐసిసి నియమావళి 2.22 ప్రకారం నిర్ణీత గడువులోగా ఒక ఓవర్ తక్కువగా వస్తే ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 20శాతం కోత విధిస్తారు. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ నిబంధనల్లోని నియమావళి 16.11.2 ప్రకారం నిర్ణీత సమయంలో ఒక ఓవర్ తక్కువేస్తేఒక పాయింట్‌కోతవిదిస్తారు. యాషెస్ తొలిటెస్టులో ఇరుజట్లు చెరో రెండు ఓవర్లు తక్కువ వేయడంతో వాటిఖాతాల్లోనుంచి రెండేసి పాయింట్లు కోతవిధించింది. ఇపుడు ఆస్ట్రేలియా ఖాతాలో పదిపాయింట్లు, టెస్టు హోదా ఉన్న జట్లలోని తొమ్మిదిజట్లలో ఇంగ్లీష్ జట్టు చివరిస్థానంలోనిలిచింది. ప్రస్తుతంమైనస్ రెండుపాయింట్లతో ఇంగ్లీష్‌జట్టు ఉంది.



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ముంబయిలో యోగా సాధన చేస్తున్న సచిన్ టెండూల్కర్

## కొవిడ్ వ్యాక్సిన్‌కే షేన్‌వార్న్ మరణం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్ చనిపోవడానికి ఆయన తీసుకున్న కరోనా వ్యాక్సిన్ కారణమని భారత మూలాలున్న యుకె కార్డియాలజిస్టు డాక్టర్ అసీమ్ మల్హోత్రా ఆస్ట్రేలియా వైద్యుడు డాక్టర్‌క్రిస్‌నీల్ పేర్కొన్నారు. వార్న్ చనిపోవడానికి తొమ్మిదినెలల ముందు కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్ తీసుకున్నాడు. థాయిలాండ్‌లో హటాన్మరణం చెందిన షేన్‌వార్న్ గుండె రక్తనాళాలు సంకోచించడంతో మరణించాడని అప్పట్లో వైద్యులు పేర్కొన్నారు. పోస్టు మార్టంలో 52 ఏళ్ల వార్న్‌కు గుండెజబ్బు ఉందని అసీమ్ మల్హోత్రాతోపాటు డాక్టర్ క్రిస్‌నీల్ వెల్లడించారు. జబ్బులు వేగంగాపెరగడానికి కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్ కారణం అవుతోందని, అప్పటికే గుర్తించని స్వల్పగుండెజబ్బులున్నవారిలో ఇది ఎక్కువగా ఉందని వారన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు 52ఏళ్ల వయసులోనే చనిపోవడం అసాధారణ అంశమని డాక్టర్ మల్‌హోత్రా పేర్కొన్నారు. ఫైజర్‌కు సంబంధించిన కొవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న కొద్దినెలల్లోనే మానాన్న కూడా గుండె సంబంధిత సమస్యలు ఎక్కువయ ఇచనిపోయారని మల్హోత్రా చెప్పారు.

### గర్ల్‌ఫ్రెండ్‌తో రొనాల్డో

# లివిన్ రిలేషన్ కాంట్రాక్ట్

**లిస్బన్:** అంతర్జాతీయ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో అర్జెంటీనా మోడల్ జార్జినా రోడ్రిగెజ్‌తో రిలేషన్‌లో ఉన్న సంగతి వైరల్ అయిన సంగతి తెలిసిందే. 2016 నుంచి వీరి బంధం కొనసాగుతోంది. అయితే వారిద్దరు వివాహ బంధంలోకి మాత్రం రాలేదు. కానీ వారికి ఐదుగురు పిల్లలు. ఈమధ్యకాలంలో వారు విడిపోతారంటూ వార్తలు గుప్పుమన్నాయి. తన సంపదను కాపాడుకోడానికి ఫుట్‌బాలర్ చట్టపరంగా ఏర్పాట్లుచేసుకున్నారు. ఆ ఒప్పందం కింద వారు విడిపోతే నెలనెలా జార్జినాకు భరణం చెల్లించాలి. ఆ భరణం కింద ఆమె మిగతా జీవితకాలం మొత్తం నెలకు 1.09 లక్షల డార్లుచొప్పున చెల్లించాలి. విడిపోయే సమయంలో ఈ మొత్తం మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా విలాసవంతమైన ఇంటిని ఇచ్చేలా ఆ ఒప్పందంలో రాసుకున్నారని సమాచారం. ఐయామ్ జార్జినా పేరిట నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో కూడా ఆమె నటించింది. అందులోకనిపించిన ఇల్లే ఆమెకు రొనాల్డో ఆమెకు ఇస్తాడని ప్రచారం జరుగుతోంది. అలాగేతన పిల్లలతో ఆమె బంధం కొనసాగించేందుకు వీలుంటుంది. ఫుట్‌బాల్ చరిత్రలో రొనాల్డో అరుదైన రికార్డుసాధించాడు. 200 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మొదటి ఆటగాడిగా రికార్డుసొంతంచేసుకున్నాడు. ఇదిలా ఉంటే గత ఏడాది



అల్‌నజర్‌క్లబ్ రొనాల్డోతో ఏకంగా ఏడాదికి 200 మిలియన్ యూరోలతో ఒప్పందంచేసుకుంది. దీనితో ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా చరిత్రసృష్టించాడు.


## ఐసిసి ర్యాంకర్లలో జోరూట్ నంబర్‌వన్!



**దుబాయి:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులోఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. కానీ ఇంగ్లండ్ బ్యాటర్‌జోరూట్ మాత్రం ఇద్దరు ఆసీస్ బ్యాటర్లను వెనక్కి నెట్టేశాడు. మొదటి టెస్టులో సెంచరీ సాధించిన జోరూట్ తాజాగా ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకి వెళ్లాడు. ప్రస్తుతం 887 పాయింట్లతో జోరూట్ తొలిర్యాంకుఉలో ఉంటే ఇప్పటివరకూ నంబర్‌వన్‌గా ఉన్న మార్నస్ లబుషేన్ 877 పాయింట్లతో రెండుస్థానాలు దిగజారి మూడోర్యాంక్‌కు పడిపోయాడు. ట్రావిస్‌హెడ్ 873 పాయింట్లతో ఒకస్థానం కిందకు దిగి నాలుగో ర్యాంకులోకి చేరాడు. ఐపిఎల్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న కేన్ విలియమ్సన్ 883 పాయింట్లతో అనూహ్యంగా రెండుస్థానాలు మెరుగుపడి రెండోర్యాంక్‌లోకి వచ్చాడు. ఇక భారత్‌నుంచి పదో ర్యాంక్‌తో రిషబ్‌పంత్ 758 పాయింట్లు, టాప్‌టెన్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌పై ఆసీస్ తొలి టెస్టు విజయం సాధించడంతో స్మాన్ ఖవాజా 836 పాయింట్లతోకీలకంగా పనిచేసాడు. రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఏడోస్థానంలోకి వచ్చాడు. ఇక బౌలర్ల జాబితాలో స్వల్పమార్పులువచ్చాయి. టీమిండియా బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్ ఓలీ రాబినస్న్ 802 పాఇయంట్లు, ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయన్ 799 పాయింట్లతో వరుసగా ఐదారుస్థానాల్లోకి వచ్చారు. భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్లజాబితాలో తొమ్మిదోస్థానం, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

# టాప్ ఎయిర్‌లైన్స్‌లో విస్తారా, ఇండిగో

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రపంచవ్యాప్తంగా టాప్ 100 ఎయిర్‌లైన్స్ జాబితాలో రెండు భారతీయ విమానయాన సంస్థలు చోటు దక్కించుకున్నాయి. విమానయాన సంస్థలు విస్తారా, ఇండిగో మాత్రమే ఈ లిస్ట్‌లో ఉండడం విశేషం. టాప్ 100లో 49వ ర్యాంకు సాధించిన ఇండిగో మూడవ ఉత్తమ తక్కువ ధర విమాన యాన సంస్థగా ఎంపికైంది. టాటా గ్రూపు నేతృత్వంలోని ఎయిరిండియా 10 అత్యంత మెరుగైన విమానయాన సంస్థల జాబితాలో 9వ స్థానంలో ఉంది. స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డుల ప్రకారం 2022లోని 20వ ప్లేస్ నుంచి నాలుగు స్థానాలు పెరిగి మరీ విస్తారా 16వ స్థానానికి చేరింది. అటు ఇండిగో గతసంవత్సరం 45వ స్థానం నుంచి రెండు స్థానాలు పెరిగి 43వ స్థానానికి చేరింది. టాప్100 ఎయిర్ లైన్స్‌కు స్కైట్రాక్స్ ఈ అవార్డులను ఇచ్చింది. అలాగే 20 'ప్రపంచపు అత్యుత్తమ ఎయిర్ లైన్ క్యాబిన్ క్రూ 2023' జాబితాలో కూడా విస్తారా 19వ ప్లేస్ కొట్టేసింది. అంతేకాకుండా ఆసియాలోని టాప్ 10 ఎయిర్‌లైన్స్ జాబితాలో విస్తారా 8వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ఎయిర్‌లైన్ స్కైట్రాక్స్ టాప్ 20 ఎయిర్‌లైన్స్ జాబితాలో వరుసగా రెండవసారి స్థానం పొందింది విస్తారా. అలాగే వరుసగా మూడో యేడాది



కూడా 'బెస్ట్ ఎయిర్‌లైన్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా' అవార్డును, ఇండియా దక్షిణాసియాలో 'ఉత్తమ క్యాబిన్ క్రూ'గా మూడవ సారి గెలుచుకుంది. దీంతోపాటు 'వరల్డ్స్ బెస్ట్ ఇన్‌ఫ్లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ 2023' విభాగంలో 20వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల నుంచి వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డ్స్‌లో ఓటు వేయగా, మొత్తం 20.23 మిలియన్ల ప్రయాణికుల నుంచి ఓట్లువచ్చాయి. విస్తారా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ఈ అవార్డులు తమ సేవలు, కస్టమర్ల నమ్మకంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగు పరిచే లక్ష్యంతో తమని మరింత ఉత్తేజితం చేస్తామన్నారు. తమ ఉద్యోగులు, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ టీమ్‌లు, ఎనిమిదేళ్ల ప్రస్తానంలో విశేష కృషికి గుర్తింపుగా నిలిచామని పేర్కొన్నారు.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 250 పాయింట్లకుపైగా పెరిగి 63,588 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి సెన్సెక్స్ 195.45 పాయింట్లు పెరిగి 63,523.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.15 పాయింట్లు పెరిగి 18,856.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.03 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, టిసిఎస్, విప్రో, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు క్షీణించాయి. లూపిన్ తయారు చేసిన ఓ కీలక ఔషధానికి అమెరికా ఎఫ్‌డిఎ ఆమోదం తెలిపింది. దీంతో కంపెనీషేరు విలువ ఇంట్రాడేలో 7శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.41 శాతం పెరిగి రూ.874.80 పాయింట్ల వద్ద నిలిచింది.

## బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నో

**శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 21:** ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌పై ఆ సంస్థ ఉద్యోగులు కోర్టు కెళ్లారు. 2022 సంవత్సరానికి బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించినందుకు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. వాస్తవానికి పూర్తి బోనస్‌లో 50శాతం చెల్లింపులు చేస్తామని ట్విట్టర్ తొలుత హామీ ఇచ్చింది. ఆ మొత్తాన్ని కూడా చెల్లించేందుకు ట్విట్టర్ నిరాకరించడంతో ఉద్యోగులు కోర్టు కెళ్లారు. ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ చేజిక్కించుకోక ముందే ఈ చెల్లింపులు చేయాల్సి ఉంది. మస్క్ చేతికి వచ్చాక ట్విట్టర్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. దాదాపు 75శాతం మంది ఉద్యోగులు సంస్థను వీడారు. ఇందులో మెజారిటీ ఉద్యోగులను సంస్థ తొలగించగా, మరికొందరు రాజీనామా చేశారు. అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయం కూడా భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ఉద్యోగులు బోనస్ గురించి ప్రస్తావించగా, అందుకు ట్విట్టర్ నిరాకరించింది. దీంతో ప్రస్తుతం ట్విట్టర్లో పనిచేస్తున్న, 2023 తొలి త్రైమాసికంలో పనిచేసిన ఉద్యోగులంతా కోర్టుకెళ్లాలని నిర్ణయించారు. ట్విట్టర్ మాజీ డైరెక్టర్ మార్క్ షోబింగర్ నేతృత్వంలో ఈ దావా వేశారు. పరిహారం చెల్లింపులు, ప్రయోజనాల వంటి వ్యవహారాలు ఆయన చూసేవారు. బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించడంతో షాబింగర్ తన ఉద్యోగం నుంచి వైదొలగారు.

## భారత్‌లో మస్క్ పెట్టుబడులు!

**వాషింగ్టన్, జూన్ 21:** ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న ప్రధాని మోడీ టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌ను కలిశారు. ఎలక్ట్రిక్ కార్లతయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న టెస్లా ఇండియాలో ఇన్వెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. పైగా తాను భారత ప్రధాని మోడీకి అభిమానినని మస్క్ అన్నారు. టెస్లా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఉందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, టెస్లా భారతదేశంలో ఉంటుందని, వీలైనంత త్వరగా దీనిని పూర్తి చేస్తామని విశ్వసిస్తున్నట్లు ఎలాన్‌మస్క్ బదులిచ్చారు. అలాగే వచ్చే యేడాది ఇండియాను సందర్శించాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో ప్రధాని మోడీ సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ సమీప భవిష్యత్తులో ఏదైనా ప్రకటన చేయవచ్చని ఆశిస్తున్నట్లు చెప్పారు. సౌర శక్తి, స్థిర బ్యాటరీ ప్యాక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా



స్థిరమైన ఇంధన భవిష్యత్తు కోసం భారతదేశానికి బలమైన సామర్థ్యం ఉందని మస్క్ తెలిపారు. అలాగే ప్రధాని మోడీ భారత అభివృద్ధిపై నిజంగా శ్రద్ధ వహిస్తున్నట్లు కొనియాడారు. స్పేస్‌ఎక్స్ యజమాని మస్క్ తన స్టార్ లింక్ సేవలను భారతదేశానికి విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని చేరువ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల స్పేస్ ఎక్స్ ప్రతినిధులు భారత టెలికం మంత్రిత్వ శాఖతో చర్చలు జరిగినట్లు టెక్ క్రంచ్ పేర్కొంది. దీనికి ముందు 2021లో స్టార్ లింక్ సంస్థ తన వ్యాపారాన్ని భారతదేశంలో రిజిస్టర్ చేసుకుంది. అయితే కమర్షియల్ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతులు మంజూరు కాలేదు.

### మాకు మరో చాయిస్ ఉండదు..

భారత్ ప్రధాని మోడీతో భేటీ అనంతరం ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదేశంలో అయినా స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం తప్ప మరో మార్గం ఉండదన్నారు. భారత్‌లో రైతులు ఆందోళన చేస్తున్న సమయంలో ట్విట్టర్ కంటెంట్ విషయంలో తమకు ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చిందని తాము చెప్పినట్లుగా నడుచుకోకుంటే భారత్‌లో ట్విట్టర్‌ను బ్యాన్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం వార్నింగ్ ఇచ్చిందంటూ ట్విట్టర్ మాజీ సిఇఒ జాక్ డోర్సే చేసిన ఆరోపణలపై తాజాగా ఎలాన్ మస్క్ స్పందించారు. 'ట్విట్టర్‌కు ఎలాంటి చాయిస్ ఉండదు. స్థానిక ప్రభుత్వాల ఆదేశాలను పాటించాల్సిందే. అంతకు మించి మనం ఏమీ చేయలేం. వాటిని అమలు చేయకుంటే మూసివేసుకోవడం ఖాయం' అని వ్యాఖ్యానించారు. మోడీతో మీటింగ్ సందర్భంగా టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉందని చెప్పారు. వచ్చే యేడాది తాను భారత్‌లో ప్రకటించ బోతున్నట్లు తెలిపారు.

## ఒఎల్ఎక్స్‌లో ఉద్యోగాల కోత..

**నెదర్లాండ్, జూన్ 21:** నెదర్లాండ్‌కు చెందిన ప్రోసస్ కంపెనీ క్లాసిఫైడ్స్ వ్యాపార విభాగమైన ఒఎల్ఎక్స్ గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా 800 ఉద్యోగాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. తమ గ్రూప్‌నకు చెందిన ఒఎల్ఎక్స్ ఆటోస్ కార్యకలాపాలను కొన్ని దేశాల్లో మూసివేస్తున్న నేపథ్యంలో లేఆఫ్స్‌ను ప్రకటించినట్లుగా తెలుస్తోంది. ఆమ్‌స్టర్‌డామ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా కంపెనీ ఇటీవలే ఉద్యోగాల కోత గురించి బాధిత ఉద్యోగులకు తెలియచేయడం ప్రారంభించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఒఎల్ఎక్స్ ఆటోస్ వ్యాపారం నుంచి నిష్క్రమించడానికి వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నాం. అప్పటి నుంచే సంభావ్య కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల కోసం అన్వేషిస్తున్నాం' అని కంపెనీ టెక్‌క్రంచ్ సంస్థకు ఇ-మెయిల్ ద్వారా పంపిన ప్రకటనలో తెలిపింది. అర్జెంటీనా,



మెక్సికో, కొలంబియాలో కంపెనీ తన కార్యకలాపాలను మూసివేసింది. ఒఎల్ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 30కిపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో ప్రోసస్ సంస్థ తన క్లాసిఫైడ్స్ వ్యాపారం ఒఎల్ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 11,375 మంది ఉద్యోగులను కలిగిఉన్నట్లు పేర్కొంది.

## నంబర్ వన్ కంపెనీగా టాటా పవర్

**ముంబై, జూన్ 21:** దేశంలో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా టాటా గ్రూప్‌నకు చెందిన టాటా పవర్ నిలిచింది. ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఈ విషయంలో రెండో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలవగా, టాటాగ్రూప్‌నకే చెందిన టాటాస్టీల్ మూడోస్థానంలో నిలిచింది. ఈ మేరకు హెచ్‌ఆర్ సర్వీస్ ప్రొవైడర్ ర్యాండ్‌స్టాడ్ ఇండియా 'ర్యాండ్ స్టాడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసెర్చ్ 2023' పేరిట వార్షిక నివేదికను వెలువరించింది. ఆర్థిక పరిపుష్టి, మంచి పేరు, ఉద్యోగంలో ఎదిగేందుకున్న అవకాశాలు వంటివి టాటా పవర్‌కు అగ్రస్థానంలో నిలబెట్టేందుకు దోహదం చేశాయని నివేదిక పేర్కొంది. 2022లో ఈ కంపెనీ 9వ ర్యాంకు సాధించింది. అమెజాన్,టాటాస్టీల్ ఈ విషయంలో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్, శాంసంగ్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఐబిఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలు టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. స్టార్టప్ కంపెనీల్లో బిగ్ బాస్కెట్ అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలిచింది.



ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1.63 లక్షల మంది పై ర్యాండ్‌స్టాడ్ ఈ సర్వే నిర్వహించింది. 32 మార్కెట్లు, 75శాతం గ్లోబల్ ఎకానమీని కవర్ చేస్తూ సర్వే చేసింది. భారత్ విషయానికి వస్తే, ఉద్యోగి కంపెనీని ఎంచుకునే ముందు వర్క్-లైఫ్ బ్యాలెన్స్, కంపెనీకున్న పేరు, ఆకర్షణీయ వేతనం, ఇతర ప్రయోజనాల వంటి అంశాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నారని నివేదిక తెలిపింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. మరో పని చేసుకోవడానికి, అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి అనుమతిస్తే ఆ కంపెనీకే జై కొడతామని 91శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రిలయన్స్‌కు ఆర్‌బిఐ ప్రత్యేక అనుమతి

**ముంబై, జూన్ 21:** దేశంలోని ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిధుల విషయంలో ప్రత్యేక ఆమోదాన్ని పొందింది. రిజర్వ్ బ్యాంకు నుంచి పొందిన అనుమతి ప్రకారం గత సంవత్సరం వ్యాపార విస్తరణ కోసం సేకరించిన 3 బిలియన్ డాలర్ల కంటే అదనంగా 2 బిలియన్ డాలర్ల నిధులను రిలయన్స్ గ్రూప్ కలిగి ఉండేందుకు అనుమతి లభించింది. నిర్దేశించిన పరిమితుల కంటే ఎక్కువ మొత్తాన్ని నిలుపుకునేందుకు రిలయన్స్ గ్రూప్ భారతీయ రిజర్వ్ బ్యాంకును ఆశ్రయించడంతో తాజా




పరిణామం చోటు చేసుకుంది. ఈ డబ్బును రిలయన్స్ ఇండస్ట్రీస్ వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, న్యూ ఎనర్జీ టెలికం వ్యాపారాలకు విస్తరించడానికి ఉపయోగించాలని చూస్తోంది. కంపెనీకి బలమైన క్రెడిట్ రేటింగ్‌తో పాటు నగదు ప్రవాహాలు ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు మార్చిలో తిరిగి రుణ ప్రక్రియలో పాల్గొనాలని కోరుకున్నాయి. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకింగ్ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడైంది. కాబట్టి కంపెనీ అవసరమైన దానికంటే ఎక్కువ మొత్తంలో నిధులను నిలుపుకోవాలని నిర్ణయించుకుంది. అయితే ఇలాంటి పెంపునకు రిజర్వ్ బ్యాంకు అనుమతులు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదని తెలుస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఈ నెల ప్రారంభంలో అనుమతులు వచ్చాయి. చట్ట ప్రకారం ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్‌లపై ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక వ్యక్తి లేదా కంపెనీ ఆర్థిక సంవత్సరానికి 750 మిలియన్ డాలర్ల వరకు నిధులను పొందవచ్చు. ఈ పరిమితికి మించి విదేశాల్లో డబ్బును సేకరించేందుకు కంపెనీలు సెంట్రల్ బ్యాంకు నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.